8817

భారతి

సాహిత్య మాసపత్రిక




సంపాదకుడు

శివలెంక శంభుప్రసాద్

డిసెంబరు 1958

సంపుటము 35 : : సంచిక 12

విడిప్రతి వెల ఒక రూపాయి



KC 58-3A TEL EVEREST

విషయానుక్రమణిక

డిసెంబరు 1958

అమృతపాత్రము

శ్రీ దాశరథి

మరల మాయింటి మల్లియ మాటునుండి
చందమామ కన్పించె, మిళింద బృంద
మావహించిన చెంగల్వ అంబుజాక
రాంబువులనుండి తలయెత్తినట్లు — నేడు

అతడు తొంగిచూచినపుడెల్ల అమృతపా
త్రమ్ము జరుగు, యౌవనమ్ము పెరుగు
కలతలెల్ల తరుగు, కవితా సరస్వతీ
మృదు పదాలు నాల్కమీద తిరుగు

అతడు నా చిన్ననాడు దయాపయోధి,
నేడు శశినివోలె కన్పించినాడు,
నాడు నావెంట ఆడుకొన్నాడు వాడు,
నేడు మిన్నెక్కి కూర్చుండినాడు — రాడు.

భీతిలేనివాడు, ఖ్యాతికోరనివాడు
ఆకసమ్మునుండి దూకె మున్ను
తనువుతనువదెల్ల వ్రణములైపోయెను,
మానలేదు నేటికైనగాని

బాధలోనకూడ, పలుకడు, ఉలుకడు
మరల దూకుమాట మరచిపోడు,
వాని తెగువజాడ భయమౌను, ప్రియమౌను
ప్రాణభీతిలేని ప్రాణివాడు

వాడు నన్ను విడచి పరువెత్తు ననుమాట
కలలలోన గూడ తలపలేదు
దూర తీరమందు తారా సతీమణి
పిలచినంత పరుగుపెట్టినాడు

నన్ను విడచిపోయె మన్ను విడచిపోయె
మన్నులోని అసలు తన్ను విడచె
తారచూపువలని తనువెల్ల శాంతింప
మన్నులోన లేని మహిమనందె

ఒడలినిండ వ్రణము లుండియు తారకా
బాహు బంధనమ్మువలన వాడు
కాంతిమంతు డయ్యె కాంచన కేతకీ
భ్రాంతి గొలుపుమేని పసిమితోడ.

వాని వలని రాత్రి వయసు వచ్చినదయ్యె,
ఇరుల ముసుగులను హరించె నతడు,
వాని బుజముజారి ప్రాకె వెన్నెల వల్వ
నగ్నమైన నభము నడుము చుట్టు

ఒక్కనాడు కూడ నొరుల బాధింపని
కరుణగలుగు నేస్తకాడు వాడు
నేను పెచ్చుపెరిగి పదులోకమ్ముల
కౌముదీ మహాగ్ని గాల్చినాడు

వాడు నన్నుగూడ వదలడు, పసినాటి
బాంధవమ్ము దూర పరచినాడు,
గుండె పగిలిపోయి కూర్చున్న నామీద
రేయి మొండ క్రుమ్మరించినాడు

నేను వానిమీద బాణమేయగబోవ
తార కౌగిలోన తాను దాగు,
ఆమె కౌగి కేమి యాపద గలుగునో
యనుచు దించినాడ నంబకమ్ము

తారక

ఆమె కావ్యలోన అతడు చేమంతినై
అందగించుటే ప్రియమ్మునాకు
ఆత డామెగలసి యసితాంబుదమ్ముల
నవలద్రోయుటే జయమ్మునాకు

తనువుగాల్చునట్టి ఇనునకు విరతము,
మనసుగాల్చు చందమామప్రియము,
మనసు కాలినపుడె జనియించు నవకళా
దివ్యలోకమందు దీప్తిరేఖ

గాయపడిన గుండె కనిపించు చంద్రుడై
దేహ మనెడు గగన దేశమందు,
గుండెలోన నుండి కురియు జ్యోత్స్నవృష్టి
నవ్యకావ్య దివ్య నదమునందు

ఇట్లు తలపోయుచున్న నన్నట్లు చూచె
నేమొ చంద్రుడు— భువికి లంఘింపకొచ్చె
గాయ పడునేమొ యనుభీతి కందువాను
రెండు చేతులవిచ్చి నిల్చుండి నాను

భిక్షుకుని కరాల ప్రియురాలు విసరిన
హృదయ కబళమునకు ఉదహరింప
చందమామ తాను చనుదెంచి నాకొరె
వ్రాలినాడు — పట్టి జాలివాడు.

ఒడలెల్ల వెన్నెలలతో
తడియగ ననుకౌగిలించి, తాతెచ్చిన పూ
తోడవు లిడి నాకు, ప్రేముడి
కడలి వరలెన్ పొంగ, గుండె కదలగ పలికెన్

" చిరకాల మిట్లు నిను విడి,
ధరణిని విడనాడి గగన తలమున నిలువన్
దురితము వాటిల్లె మహా
ద్వర! మన్నించెదవో లేక దండించెదవో

నీతోనే నివసించెద
నీతో నీ మృత్తికా పునీతస్థలిలో

చేతః ప్రీతిగ నాడెద,
గీతములను వ్రాయుటందు కేలుగలిపెదన్

మనుజుడు పంపెడి కృత్రిమ
వనజారులతోడ గగన భాగము నిండెన్,
నను గాంచు వారలెవ్వరు
కనరారిక — నాకు దివిని కాపురమేలా!

నాపైదాడి యొనర్చజూచెదరు
బాణవ్రాతముల్ చిమ్మి -- జ్యో
త్స్న పల్యంక శయానుపై అనలమున్
సారింతురే? చంద్రికా
దీపజ్వాలిక నార్పజూచెదరు
గాదే వీరు — తారాపతి
శ్రీ పాణిగ్రహణమ్ముచేయుటకు
చేరన్ కృత్రిమేందుచ్ఛటల్

నాపని మైపోయిన దిక
ఆపై సూర్యునికి గూడ ఆపద వచ్చున్,
రేపో మాపో దివిపై
కాపురముండెదరు మనుజగణములు మిత్రా!

భువినుండి పైకి వెడలితి
భువికే అరుదెంచినాడ -- పోనిక తారా
నవిధమున - కనెను చంద్రుడు
చివుక్కుమనె నామనస్సు, చింతించితి నే--

చంద్రునికోసమై వెతలుసైచె,
తపోనిధి యైన వృద్ధ మహా
సేంద్రుని వీడ, నిందల నవెన్నో
భరించె, నభో వినీల కై
లేంద్రమునన్ గృహమ్ము రచియించి
క్షయజ్వర బాధితాబ్జు ని
స్తంద్రత గొల్చుచుండునది
తారక! ఆయమ కర్మమేమగున్

అమృతపాతము

ఆయన ఏడి వచ్చిన మహా
  దురితాత్ముని చంద్రుఁ గొట్టగా
పోయితిగాని కాంతిగొని,
  పొంగడి గుహముతోడ మల్లికా
చ్ఛాయల కూరుచుండి సరసమ్ముగ
  —వానిని తార చెంతకుం
పోయెడి నట్లుచేయుటకు
  బూనితి — నిట్లని విన్నవించితిన్

"ఒకడు వచ్చి వ్రాలె, ఒక్కడు మరికూలె
ఒకడు లేచి లేచుచుండి వ్రేలె,
ఒకడు తిరుగుచుండె నిక రేపొ యెల్లుండొ
కూలనుండె — బ్రతుక జాలకుండె

కాంతిలేని లోహ కంజారులను జూచి
చింతచెంది భూమి జేరదగునె,
వానినెల్ల తార వలచునే యెందైన—
గుండెలేనివాని గోరునట్లు ?

హృదయ మెల్ల అమృతనదిగా స్రవించెడి
నిన్నుబోలగలవె ఇన్ని శశులు
తారకా భుజాగ్ర తపనీయ చేలమ్ము
నందుకొనునె కృత్రిమేందు గణము

ఈయజాండాకృతికి సూర్యుడిందు డనెడి
రెండు కన్నులు వెల్గొందుచుండు నెపుడు,
ఒకటి భువినెల్ల నిప్పుల నుప్పళింప,
నొకటికప్పురమున దేల్చు నుప్పరంబు

నీవు వ్రాలెదేని దేవుని కొక కన్ను
కానబడును—దానకలదు మంట
దయను గూర్చునట్టి ప్రియనేత్రమే లేక
అతడు ప్రాణికోటి నార్తపరచు.

చల్లనయ్యవు నీవుంట నెల్లజనులు
మండువేసంగి భరియించుచుండి నారు

పగటిమెండను రేమెండ వలనిగెలిచి
ప్రేయసీప్రియు లెట్లొ జీవించువారు

హృదయమ వీవు మాకు, మధురించెడి
  కోర్కెలకొండమీద నీ
వుదయము కాగనే బ్రదుకు లూయెల
  లూగును—శాంతి చంద్రికా
స్పదమగునీ నవాననము
  ప్రాణులకుఁ బ్రణయప్రకోపన
ప్రదము, నభోవిటంకమును
  ప్రాకి మముఁ సుఖయింపజేయవే ?

ఒక్కపక్షము మాపక్షముండినీవు
మా వెతలుజూచి కృశియించి పోవగలవు,
ఒక్కపక్ష మెమ్మగుల పక్షముండి వారి
పోడిమిని గాంచి ఉప్పొంగి పోవగలవు.

నలుపే అందముగా వరించిన
  అనంతవ్యోమకాంతామణి
విలసద్దివ్య ముఖమ్మునందు సొగసుల్
  బింబించు గోరోచనా
తిలకంబీవు—తమః ప్రపంచమునకుఁ
  దీపంబ వీ వస్మదా
దులకుఁ దగ్గరివాడ వెందుల కిటుల్
  దుఃఖించుటల్ చంద్రమా !

ఉచ్చపదవినొంది యున్న నిఁ దరిసించి
క్రిందినుండి మెచ్చుకొందు నేను,
అద్దమందు వెలుగు ముద్దుల ముఖబింబ
మనలు ముఖముజూచి యలరినట్లు"

అతడు నాదు వినతి నంగీకరించెను,
ప్రాణికోటి సౌఖ్యవార్ధి దేలె.
కృత్రిమేందువులకు రీధాకరమ్మయి
తరుణ చంద్రమూర్తి తారజేరె!

శబ్ద విన్యాస వైచిత్రి

శ్రీ చిరుమామిళ్ల శివరామ కృష్ణప్రసాద్

వ్యాకరణ శిక్షితమైన మాట, శబ్దము, అని పెద్దలు నిర్వచించియున్నారు. విన్యాస మనగా రచన. కాబట్టి, మేను మిగిలిన కవులు తమ కావ్యనిర్మాణంలో శబ్దసంపదను విరివిగా వినియోగించి, 'తేటతేనియ యాట తెనుగుమాట' అనే ప్రతిష్ఠను ఆ భాషకు తీసుకొనివచ్చినారో, ప్రాతిపదికగా వ్యాయంగా సూత్రమే మన మిప్పుడు పరామర్శింపబూనియున్నది.

శబ్దము కావ్యానికి ప్రాణాధారమైనందున మెఱుగు పెట్టి చెప్పినప్పటికీ, కమనీయ భావార్థ నిర్ణయంలో ఎంతో పటిమను చూపించినను, ఛందోరీతి సరిగా లేకున్న, ఎంతటి రమ్యభావార్థమైనను కాలపురుషుని దండాభిఘాతములకు నిలువబడ గలదు? కథలో ఎంతటి అందచందము లున్నప్పటికీ శబ్దసంపద కొఱవడియున్నచో, ఆ రచన రాణింపదు. విశ్వకృతి వారాశిలో, ఆ గ్రంథము, తీరగా నే చేరలేదు కాగను? కావున శబ్దవిన్యాసము కవిత్వమునకు జీవము. ఒక కవియొక్క ప్రతిభావ్యుత్పత్తులను తెలిసికొనుటకు కావ్యమును సంపూర్ణముగ పఠింపనవసరము లేదు. కొన్ని పద్యములను ముఖ్యముగ, కథాశిల్పము లేని వర్ణనల సన్నివేశములయందు పరిశీలించినచో కవియొక్క ప్రతిభ మనకు సులభముగ తెలియ నవకాశము లభించును. ఒక్కొక్క పద్యమునందు, ఒక్కొక్క సమయమున చక్కగ నిగారించు శబ్దప్రయోగము, మనకు ఆశ్చర్యకత్వమును గల్పించును. ఒక శబ్దమునందు లేదా శబ్దద్వయమునందు, కవిభావమును వ్యక్తీకరించి ఎన్నిమారు పంక్తులలో వ్రాయవలసియుండు సమయమున కొలది శబ్దములతో పూర్తిచేయునటువంటి గుణము ... ఒక భావమును సాధించుటకే, ఒక శబ్దమున ఎంతో ప్రత్యేకతలందు సమకూర్చును. ఆ శబ్దము వ్యక్తిగతముగ, సన్నివేశమునకు వాడిన 'పదికట్టు' గా యుక్త ... కల్పించును, కాని కొంచెం ... కతో ... చో, ఒక విషయమును సాధించు ... ఒక ... సుద్దీపింపజేయుటకు, పద్యగమన మునందు దాగి కలుగుచుండవలయు నా పోషించుటకు, ఆ శబ్దము ఆ స్థలమునందు, కవి సమకూర్చెనని మనకు తెలిసికొని యాశ్చర్యమును పొందగలము. పద్యములందలి శబ్దప్రయోగములను బట్టియే మనము కవియొక్క 'సత్తా'ను గ్రహింపగలుగుచున్నాము. ఒక విషయమును, పద్యముతో వచనరాశి లోకమునకు తెలియజెప్పినంత మాత్రమున వారిని కవి కాలేరు. విషయమే, తెలియజేయవలెనన్న, వచనము లేదా పద్యములు కావలయును? ఆ భావమందలి సౌందర్యమును వికసింపజేయుచు, భావమున కనుగుణ విధమున శబ్దములను కళాకాంతులతో చికిలి చేయుచు, అటకాకము పద్యరచనమునందున్నప్పుడు, వచన రచనమున లేదు. అందులకే పద్యరచనమునందు శబ్దవిన్యాసమునకంతటి ప్రాముఖ్యము కలిగినది. "ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపలనుండు లీనమై" అను పద్యము తెలియని యాంధ్రుడు లేకుండు. కాని ఆ పద్యమునందలి భావమునే వచనమున పోతన రచియించియుండెనో, ఆ వచనరచన కింతటి ప్రాశస్త్యము తెలుగు నేలయందు కలిగియుండెడిది కాదు!

ఒక కావ్యమునందు కవి ప్రతిభయుండుటను సూచించునది, శబ్దసందోహము, అనగా పద్యరచనా విధానమును ఘటించి, ఒక కావ్యము ఫలితకళను చెందినదా? లేక, లలితకళను చెందినదా? అని నిర్ణయింపవచ్చును. ఒకరిని అలరించుటకు, ఒక విషయమును, లేదా, ఒక బహుమానమును సాధించుటకు వ్రాయబడు కావ్యము ఫలితకళకు చెందినది. కవి, ఒక ఫలము నపేక్షించి కలము నడపుచున్నాడు, అందుచే వారిదా కావ్యమున ప్రతిభయుండదు, కథ యుండవచ్చును. అలంకారము లుండవచ్చును, కాని కవియొక్క హృదయ 'స్పందనము' మన కా కావ్యమున వినిపించదు. తన హృదయమున కావేశమును గల్గించి, తనయందు దాగి యున్న భావములను వెలువరించుట కుత్సాహమును గూర్చుకొను సందర్భమున లేదా, నిర్మలీకృతమై...

శబ్దవిన్యాస వైచిత్రి

విషయ సందోహము వలన కలిగిన భావోద్వేగమును తన్నుదా నలరించుకొనుటకు, తనతోపాటు కలిసి వచ్చు లోకము నలరించుటకు వ్రాయబడిన కావ్యము ఎల్లకాలము గొప్పదియైయుండును ఇందు కవి ప్రతిభ యుండును. కవియొక్క వ్యక్తిత్వము, సునిశితంగ యథార్థముగ ప్రస్ఫుటమగును శబ్దవిన్యాసమును ఇట్టి కావ్యములయందు పరిశీలించి, ఆ కావ్య మేకవిచే వ్రాయబడినది యను పేరు చూపకయే చెప్ప వచ్చును పద్యమును చదివి, ఆపద్య మే కవిచే రచియింప బడినది, చెప్పుటయందు గొప్పదనము మనమాపా దించుకొనవలసిన పనిలేదు! ఆ ప్రతిష్ఠ కవికి చెంద వలయును ఎందుకనగా తన ప్రతిభచే, ఒక విశిష్టమైన శబ్దవిన్యాసము వాతను తన వశమొనరించుకొని, తన కవిత్వమున తన వ్యక్తిత్వముద్రను, ఆపాదింపజేసికొన గల్గుటచేత సమకాలికులగు, శ్రీనాథుని, పోతనల కవిత్వములయందు వ్యక్తిత్వముద్ర ఎంత విస్పష్టముగ గానవచ్చుచున్నదో వివరింపవలసిన పనిలేదు ఈ విశిష్ట కవిత్వమును, నలపరచుకొనుటకు కవి, సంపూర్తిగా శబ్ద సంపదను, సన్నివేశము ననుసరించి శబ్ద ప్రయోగమును చేయుటలో ప్రతిభను, కలిగియుండ వలయును పద్యరచనను ప్రారంభించి నంతనే, భావమున కన్న, మిన్నగ శబ్దసందోహము కవియొక్క యూహాప్రపంచమున ప్రదర్శితము కావలయును తన యాలోచనమునకు వచ్చిన భావమును, అక్షర రూపమున నలువరించుటకు వలయు శబ్దములను, కవి తన యందున్న కల్పనాప్రతిభల సహాయమున నిర్ణయించు కొని, పద్యమును రచియించినప్పుడే, అంతకు ముందు ప్రతిక్రియయందే పరువము చెందిన భావమును పాఠకున కందించి ప్రశంసల నందగలడు;

శబ్ద సంపదను వశ మొనరించుకొనుట యనగా ఎప్పుడును గండ్లు గుండ్లుగల బాటను బండువడచి నట్లుండు శబ్దములనే, ప్రయోగించుట లేదా, పేలవములు, కఠినము లౌకమునకై ప్రయోగించిన వ్యర్థపదములతో పద్యములను పూరించుట మొదలగు నలవాటు లేకుండు సమయమున కమనీయముగ భావబంధురము, భాషాసౌందర్యనిలయము నైన శబ్దవిన్యాసమే ఆదరపాత్రమై యుండును అతి స్పష్టముగ నిప్పుడు ప్రాచీనాంధ్రకవులయందు ఆధునికాంధ్రకవులయందు ఈ శబ్దవిన్యాస రచనాశిల్పమున కెంతవరకు ప్రాయ మొనరించిరో పరిశీలింతము ప్రాచీనకవులయందు వలె నేటి కవులయందును, వ్యక్తిత్వము తమ రచనావిధానమునందు ప్రదర్శించి ఒక ప్రత్యేకతను పద్యరచనమునందు గొనివచ్చినవారు లేక పోలేదు

ఒక విషయమును వర్ణించునపుడు ఆవిషయమునం దున్న మృదుత్వమును సౌందర్యమును, ఇతర బాహ్యరూపమును, శబ్దజాలమును మాత్రమే కాక ప్రయోగింపబడు శబ్దములను, అనగా నిర్ణయింపబడు ఒకదాని వెంట నొకటి కూర్పబడిన మాటల గమనమునను స్ఫురింపజేయుట ఒక రచనా వైదగ్ధ్యమునకు చిహ్నము

"లలితకలాపి కోమల కలాప
కలాప కలాపలాప పే
శల మృగశాబ మంజరులు,
సన్నుతగోష్ఠి జక్కవాపి చెం
గలువలు వాలు గలుగు
గన్నెరి పువ్వులసేనకొప్ప దా
పలి కొలంకులెట్టె నొక భామిని
సైమథభూమి ధరిత్రున్"

పెండ్లికొమరుని గనించి అలంకరించు సందర్భమున నలువి మృగశాబమంజరులను కవి పార్శ్వభాగము నుపమానపూర్వకముగ వర్ణించుటకు నిర్ణయించిన తీరి పాదమునందలి శబ్దసందోహము శిరోజములకుండెడి మృదుత్వమును వహించి, వరుసయందు నొక్కులు నొక్కులుగనుండి ఒక వింతభావవాచిత్రము పాఠకునియందు స్ఫురింపజేయుచున్నవి ఇక శబ్దకార్యము పైన పాపమిన స్ఫురణను బలపరచుచు భావమునకు జీవమును గూర్చుచున్నది ఇచట శబ్దములు ఒక యరము చేకొరదు పాఠకుని కొక యనుభూతిని కూడ సంతరించి పెట్టుచున్నవి శబ్దములయొక్క యనుగౌరవమును, కలకుందనమును గుర్తించిన కవియే ఇట్టి రచన చేయగలడు

ఒక కథను వర్ణించునపుడు కొన్ని శబ్దములను, కవి, కొన్ని స్థలములయందు సమకూర్చి ఒక యప్రస్తుత విషయమును ప్రస్తావనమునకు గొనివచ్చినటుల గన్పట్టును పరిశీలనా పాటవము లేని పాఠకుడు, ఆ శబ్దములకు వలయు విలువ నొసంగక, కథాగమనముపైనే దృష్టిని నిలిపి, తొలగిపోవును. సమర్థుడగు కవి, యప్రస్తుత విషయ ప్రసక్తి నెన్నటికిని చేయడు కొన్ని శబ్దము

లను రాసున్న విషయములయొక్క ఛాయలను స్ఫురింప చేయుటకు సంకల్పించి ప్రయోగించును

" మందారవనాంతరామృత సరః ప్రాంతేందుకాంతోపలోత్పల పర్యంకరమావినోదియగు నాపన్న ప్రసన్నుండు " అని, వైకుంఠ పురములో, నగరిలో, పూలపాన్పుపై, రమాదేవితో వినోదము లాడుచుండిన శ్రీ మహావిష్ణువును "ఆపన్న ప్రసన్నుండు" అని ఆ సమయమున వర్ణించుట, అప్రస్తుతమని తోచుట సహజమే యున్నది. కాని వెంటనే, " విహ్వల నాగేంద్రము పాహిపాహి యన కుయ్యాలించి, సంరంభియై" అను శబ్దసందోహము, లోచనగోచరము కాగానే, 'సంరంభియై' అను శబ్దము నను, అతిశీఘ్రగతి వచ్చు "సిరికిం జెప్పడు శంఖచక్రయుగమున్ చేదోయి సంధింపడు " అను పద్యమునకును, "ఆపన్న ప్రసన్నుండు" అను శబ్దద్వయమెంతి అర్థపుష్టిని, ఔచిత్యమును, గొనివచ్చినదో గుర్తింప వలసియున్నది

కథయందు దుష్టులవలె కానవలసియున్న రసము ననుసరించి నిర్ణయించుకొను శబ్దములే, కవియొక్క ప్రతిభకు నిదర్శనములు. ఒకింత, చులకనతనమును, ప్రచ్ఛన్నమగు పరిహసనమును, ప్రదర్శింపవలసిన సంభాషణమును, నరకాసురునకు, దూర్వాసుని, ముక్కు చివ్వుమీద పడిన దాచని పోతన్న ప్రతిభ కొలది యెంచరానిది ఇట్టి సన్నివేశములందే కవియొక్క శబ్దసంపద బహుళ్యమునది ఇచ్చట శ్లేష ధ్వని ప్రధానములైన శబ్దములతో, సాధారణ సంభాషణమువలెనే ఉపాయమంతయు దూర్వాసుని, మూర్ఖుని, మహోన్మత్తుడగు నరకుని, చిత్రింపవలసి యున్నది ఈ సంభాషణము విపులముగ వర్ణించుట కిది యాదవగాదు అందుచే, ఇందు పోతన్న చూపిన శబ్ద విన్యాసమును క్లుప్తముగ వర్ణించు చున్నాడను. "ప్రాలు దొలంగి రేయిటికి బొత్తుల దానవు నీవు తోయ్యవి!" అని నరుడు దూర్వాసుని ప్రశ్నించి వాడు; ఆహా, "చదురవచోవిలాసగుణరాగం!" అని నరకుని ప్రశంసించి, తనయొక్క వ్యాసమును ప్రారంభించుచున్నది ఇందలి యౌచిత్యమును రసజ్ఞులు గ్రహించు టకుగురుదగు ఈ పట్టునందు, పోతన్న ప్రయోగించిన, 'నాదికాని తినము', 'మిండతీకంబు చేత,' 'గొలుపు మానిని', 'సంతి చెన్నడో బస్సని గుమ్మ కోవ్న గడుకాని,' 'భావజ సౌభాగ్యభాగ్య పరిచాకా', మొదలగు శబ్దములు ఆయా సన్నివేశముల యందు, లలితములు, వ్యంగ్య సిద్ధములు, పాత్రల మన స్తత్వ తోరణికములు, అగు భావములను వెలార్చి, ప్రతిభా సమున్వితుడగు కవిసామ్రాటు, శబ్దము లెల్ల లొంగి రావునో తెలిపికొనుట కవకాశమును సంతరించి పెట్టుచున్నవి సాధారణ భావములను వెలువరించుట యందును, ఎకవింతి యౌదార్యమును ప్రజ్ఞావంతుడగు కవి ప్రదర్శించును. శ్రీ గద్దెనముననంగా, కాశో దరిగా ఒక యెందగ తెనుగూర్పి ప్రాయుటాచారము, అదే భావమున కొక ఫలితముండవను చూపించుటకే, 'అస్తి నాస్తి విచికిత్సాహంకు కాసోదరిన్' అని, శ్రీనాథుడొక యౌదార్యమును భావమున దిమిడ్చి తనశబ్ద విన్యాస చాతుర్యమును ప్రకటించియున్నాడు. సాధారణ భావములే, సాధారణ శబ్దములే, కాని వాని కూడికను, సన్నివేశమున కనుగుణముగ, రసోదంచిత మొనరించుటయందే యున్నది, కవియొక్క ప్రతిభా విశేషము!

పద్యార్థవమునంగు శబ్దములతో గారడి చేయు కవు లున్నారు అది వారి శబ్దవిన్యాస దక్షతకు తార్కాణము కావచ్చును అట్లు, శబ్దముల విరుపులవలన నొక క్రొత్త యర్థము సాధింపబడవచ్చునుగాని, ఆ యర్థము గాని, ఆ శబ్దముగాని భావసౌందర్యమునకు దోహదము చేయజాలదు కవియొక్క శబ్దసంయోగ శక్తి మాత్రమది తార్కాణము కాగలదు అర్థ సౌష్ఠవము లేని శబ్ద సంయోగ మెందుకు? సౌరభము లేని పూలు, అర్థసౌష్ఠవము లేని శబ్ద సందోహము, వినియోగములు అవిము లేని శబ్దముండునా? ఉండ నేరదు, కాని, ఆయా సన్నివేశమునుబట్టి ఆ సమయమున, ఆ స్థలమునందు శబ్ద మర్థరహితమై, నిస్సారమై, వ్యర్థమై గన్పట్టు నవకాశము లనల్పముగ నున్నవి!

"అరచంచ మాను కేలిన
దొంగా చెన్నగుడు చెన్నుడుడు వి త్తరికన్,
బరువంపు మొల్లమొగ్గల
దొరగా బల్కుదురు బల్కుదురు జర్వరికన్

అను, కందమునందు, చెన్నుదురు, చెన్నుదురు, అను స్థలమునందును, పల్కుదురు బల్కుదురు, అను స్థలమునందును, కొంచెము విరుపుతో, కొలది యౌదార్యమును శబ్దవిన్యాసమునందు చూపినాను,

శబ్దవిన్యాస వైచిత్రి

చేయజాలదు కంటికన్నా; కాని యుచితమైన శబ్దము వంటిదియు నదుపరోయు!

"సరసాగారాళి పదమ్ముజాన్ గ
నయసహ్య హాళి నాటిల్లెడున్
సరసాగారాళి పదమ్ముజాడగ
నయసహ్య హాళి యాకేకడా!"

అను పద్యమునందు, చివరపాదమునకు వలయు వర్ణపుష్టిని కూర్పజేరక పోయినాడు. అద్భుత కొన్ని శబ్దము లర్థశూన్యములు కావలసివచ్చినవి. ఇందు, శబ్ద మాత్రము సాధించినది, వినులకు విందుకూర్పు శబ్ద సంయోగము మాత్రమే, అర్థగౌరవమునకు ప్రాముఖ్యము నొసంగియుండలేదు

పద్యపాదము నందలి యర్థముతో పాటు, ఆ పద్యమునందు సహజోద్భవమగుశబ్దములందును, ఒకవిధమైనశక్తి, గన్పట్టవలయును. ఆ శబ్దముల యుచ్చారణమున పదయోజనాలముగ సుస్వరసాహిత్య, యుద్రేకమో పాఠకుని హృదయమున పొంగిపొరలవలయును. అర్థసంపదను మరువక, కావ్యానుభవమున నిర్మించుకొను శబ్దములు, తన కవనాలకు వాతావరణమును శ్రోతల హృదయమునందు గుర్తింపు చేయు పద్యములైనవానిగా, పరుషపదములే, భూమికొనగా రాయలు స్వర్ణమైన తరువాత, సమయము దొరికినను సంతోషమున, అల కల్లోలముగా నున్న దేశము పైబడి కొల్లగొట్టదలచి, సకల సైన్యసమేతుడై వచ్చిన హర్షవర్ధనుని, గజపతిని ధిక్కరించి, భంగపరచి వెనుకకిగిపోవునట్లు చేసిన దొక్క సీస పద్యము! చరిత్రకారు లేదియుగ అనుకొనినను, మన మిప్పుడు పరీక్షింపవలసినది, ఆ పద్యమునందలి శబ్ద విన్యాసము. ముట్టడులలో పలుకులందు కొనరావు, ఆ వాద్యములను శబ్దములందు తాళములు జాతియొక్క వింజుగర్వమును వెలువరించు శబ్దములకూర్పు సగ వాని హృదయమునందు మార్మ్రోగినట్లు నమటలో ఆశ్చర్యము లేదు

"రాయరాహుత్తుగండ రాదయేమునువచ్చి
అరట్లకోట గొరాడునాడు,
పచ్చుట నిరవాలపార్వభౌముని కందుకేలుపుల
కరాల ధీకొలుపునాడు"

అను పద్యము, కేవలము శబ్దసంయోగశక్తి గలవ దేశచరిత్రయొక్క గమనమునే మార్చినదనుటలో వింత లేదు. శబ్దమునకుగల పత్తువ యట్టిది! దానిని, ఏ సమయమునం దేరీతి ప్రదర్శింపవలయునో పద్యరూపము కవికే దెలియును

ఒక భావమును స్మరించుకొని, ఆ భావమును, వెంకన్న కొని శబ్దములజాలముల పాఠకుల హృదయముల కెక్కింప కవి తన శబ్దసంపదను వివిధగ నుపయోగించుచు ప్రయత్నముచుండియో, తన హృదయమున విశిష్టమైనరీతిగ కొనియున్న భావము భావించుటకు శబ్దములను సంతరించుకొనును. కాను ప్రాణసంచిన పద్య సందర్భమునకు శీర్షికను నిర్ణయించుటయందే ఒక భావవిన్యాసము మనకుండు కొనును. ఔచిత్య మెఱిగిన పాఠకుడు శీర్షికను బట్టియే, రచన భావపరంపరను గ్రహించును రావణుడు రాక్షసరాజు తా నాచరించిన కార్యముల వలన, ఈనాటివరకు భారతీయుల భావమునందు, నున్నవల నంద శేరని దౌష్ట్యములముఖ్యుడై యున్నాడు కాని దుష్టునియందును కొన్ని సద్గుణముల యందు శృంగారసంపత్తి కొనవచ్చును అందులకే, రావణుని, రాముని ప్రతినిగా, రామున్న విధముల నెదిరించి ప్రవర్తించిన వానిగ, కారణజన్మునిగా, ఒక వర్ణాంధకని చిత్రించి, కృతి కృత్య విషయ ప్రశంసార్హము ఇక, ప్రథమమునుండియే, శబ్ద విన్యాసమునందు అవితరతుల్యమగు ప్రతిభను ప్రకటించియున్నాడు శీర్షికను నిర్ణయించుటలోనే, కవి హృదయము కరతలామలకమువలె గన్పట్టుచున్నది రావణుడు, పులస్త్య బ్రహ్మ కుమారుడు అంగులకే అప శ్వర సిద్ధిమునిరంబ కొలస్త్యుడైనాడు "రావణుని హృదయము" అని శీర్షిక నిర్ణయించినచో, తెనుగు వారికి రుచింపదు, ఎందుచేత? రావణశబ్దము వినినంత నే, హృదయమున నుత్పన్నమగు వికృతభావ జాలమువలన!, అందులకే "పౌలస్త్య హృదయము" అను శీర్షిక నిర్ణయింపబడినది ఈ శీర్షికయాలమున వికృతభావము లరికట్టబడుటయేగాక రావణుని వంటి మర్యాదలు విదితమై హృదయమునందు కొంత, యనుకంపనమును పొందుట కవకాశము కలుగుచున్నది ఉపశమనము కలిగిన హృదయముతో పాఠకుడిక, కావ్యమునై పు కన్ను త్రిప్పుచున్నాడు, చూడుడు, ప్రతిభావంతుడగు కవి, ఒక్క శీర్షికయాల మునే తన కావ్యవస్తువున కెంతటి మాధుర్యమును పాఠ కునికిమును చూపుచున్నాడో! ఇది శబ్దవిన్యాసము నందలి ఒక ప్రక్రియ. కవి శిల్పుడు సాధింపగల కార్యము!

"శివకోదండము ద్రుంచి, సీత వరియించెన్
రామభద్రుండై, మా
ధవుశౌర్యం బనుకొంటి " అని, రావ
ణుఁడు, రాముని తత్త్వము నెఱింగియే, "కాకా
త్కాంతక గోపికల్, భయమునన్ గంసుండు, వీర శ్రీగా
పాముగ్రిన్ శిశుపాలదంతవక్రుల్ " శ్రీహరిని
సేవటకు చెప్పబడిన విరోధులు విరోధులయందు, శిశు
పాలాది నృపతులు నడచిన బాటవెంట తానును నడచి,
తుదిని నిర్వాణపథమును పొందగోరిన టెందు చిత్రింప
బడుటా, సత్యముగను, భవ్యముగను ఉన్నది

"రావణుడన్న గాశ్శబరుఁ
డాయియా, అప్పరుఁ గాఁడు, జాలిమె
గాను వాడిశోషియును
గాకయు గద్దియు గాదు, లోకవి
ద్రావణు డుగ్రవీరచరిత
ప్రథితుం డతఁడాని యా దశ
గ్రీవుఁడు, పోరిలో పొడిచి

గెల్చును జచ్చును గాక, వేఁడు నేర్గి అ...,
రోషావేశము వల్ల రావణుని మాటలయందు అహం
కారకోప విజృంభణమునుండి, జటాయువు కథనమున గల
శ్రీరామచరిత్ర ప్రస్తరింపబడుటయే గాక, నిర్మియించి,
నిరుపమానమగు మాధుర్యపు చేర్పుతో సమకూర్పబడిన పద
జాలముయొక్క సౌందర్య సౌలభ్యమును గుర్తింపవల
యునని మనవి "పోరిలో పొడిచి గెల్చును జచ్చును
గాక" అని శపథము పూనిన ఉగ్రవీరచరితుండగు రావ
ణుడు!

"చూడుము శాస్త్రి! విభుని
జాచితి వేకద! చెప్పుమిప్పుడు
న్నాడో, రఘురామ్వయంబు, లలనా
విరహాగ్నినగ్గి చిక్కియు
న్నాడో? దశాస్యక వంచిత
ప్రవదాగ్రహ వృత్తి వెల్గుదు
న్నాడో? అధిజ్యధన్వుడగుచు
దుర్గతిం జతి పేర్చి కొండై"

అని ప్రశ్నించుచున్నాడు మొదటి పద్యము వల
నను, తరువాతి ఈ పద్యములవలనను, రావణునకు స్వవ
చనవ్యాఘాతదోష మాపాదింపబడవచ్చును. కాని
సమర్థుడగు కవి రచనమునందు, మనము పరిశీలింపవలసి
నది, శబ్దవిన్యాసమును

"పుట్టినట్టి యూరట మాకెరుగుంటిమా
యేమి? లోకభీతి యేలనాడు?
దక్కువిద్య మంచితనమెల్ల విభునకే,
అతని పక్కనుండు ఒదిగి యుండాలి"

అను పద్యమును జాగ్రత్తగా పరిశీలించినచో
రావణుని హృదయము తేటతెల్లమగును. ఈ కావ్యము
నందలి, శబ్దసౌందర్యమును విపులముగా వివరించుటకు క్షే
త్రము చాలదని మనవి

కథాగమనమునందు, కొన్ని స్థలముల యందు
స్తబ్దత ఏర్పడు అవకాశము లున్నవి. కథాగమనమును
బట్టియు పాత్ర నిర్మాణమును బట్టియు, ఒకప్పు
డొకింత యలసత కథయందు కలుగుట సహజము. అట్టి
సమయములందు వింత శబ్దముల పొందికతో పాఠకుని
హృదయమునందు ఉత్కంఠను రేపి, కథాగమనమునకు,
జవమును జీవమును, గలిగించు కవి ప్రశంస్యము

"రెండు వందల గజముల కొండగొండ
విపుల సామ్రాజ్య చక్రము విరిగిపడును"

అని కవి యొక యుపమానంబొక సన్నివేశ
మును వర్ణించుచున్నాడు కొండగొండను, విపుల
సామ్రాజ్యచక్రమునకు, ఇచ్చట సంబంధము సమ
కూర్పబడినది ఆ కొండగొండయొక్క ప్రాముఖ్య
మును పాఠకుడు తెలిసికొన సతమతమగుచున్నాడు!

'ఒకటి రెండుమారులు రవి వేలు క్రాల
కోపలా జపాను కరకుకత్తి,
సురటి విసరుచేత గురిచి నిద్దురకోరా,
భంగు మనుచు సొంటిగం గొట్టె"

ఈ పద్యమునందు, సాధారణ సన్నివేశము నొక
దానిని వర్ణించుచున్నాడు అసలు ముసలంపలి విశ్వా
సగతిని వర్ణించుటకు, గరలి వేలు క్రాలినక్త, గురిచి
నిద్దురకోయుచేటి, 'భంగు'న క్రోగిన గంటగంట సవ్వ
డిని, ఇనుమడింపచేయుటకు, తోడ్పడుచున్నది
మనస్సునం దొక భావచిత్రమును నిర్మింపచేయుట
కొరకు పదసామగ్రిని సంతరించిన కవి ప్రశంసార్హుడు
కాడా?

వేదాంతసంబంధములగు విషయములను,
ప్రకృతిసంబంధములగు వర్ణనలను, గ్రంథసమగ్రింప
దొరకొనినప్పుడు, పాఠకుని హృదయమునకు విసుగు
జనింపకుండ, కేవలము శబ్దసంపద సహాయమున, క్రొత్త

శబ్ద విన్యాస వైచిత్రి

తప్పులూరించు కాలములతో కృతకృత్యులైన కవు లున్నారు. మూర్తీభవించిన తన్వివయము, సులభములగు శబ్ద ములతో ఆలోచించినట్లుండి, కొంగ్రొత్త భావముల నుత్పన్నము చేయగల శబ్దజాలముతో ఒక అధునిక కవి గావించిన తీరు తిలకింపుడు

'కుంకుమపంక మంట కలయు
కొన్నవి కూచపుగొండ కౌరియుల్
పంకజకాంతిపుంజ దెగడు పాదములన్
నిగిడించె మింట నే
ఝాంకృతు చిన్నెలోయు, దర మూవల
పాపటి చుక్క లెక్కపై
జంకెయు దాను గడ్డిగర చెన్,
పెనుచీకటు లార్చె కాకరై"

ఈ పద్యమునందలి కొన్ని శబ్దములు వెలార్చు చున్న విచిత్రార్థమును, శబ్దజాలముయొక్క నిర్మాణమునందు కవి చూపించిన ప్రజ్ఞను గూర్చి విమర్శించిన కాలవిలంబన మగునని వదలివేయు చున్నాను. పెనుచీకటు లార్చె కాకరై అను చివర పాదమునందలి, చివరభాగమును రసజ్ఞులు పరామర్శించి శబ్ద విన్యాసమునందలి సౌందర్యమును గుర్తింతురని యాశించుచున్నాను

పరమేశ్వరుని యనుగ్రహమును బడయుటకు, సంఖ్య ననుసరించి, కాలమాన పరిస్థితుల ననుసరించి, చేయబడు జపతపములెన్న అన్ని వేళలయందు భగవంతుని ధ్యానించుచు నందుకొని సత్కారము నవలంబించుచు పరమేశ్వరానుగ్రహసంపాదిత హృదయా నందమున, పటాటోపరహితమైన జీవితము గడపు వారే సమ్యక్జ్ఞులు, భక్తులు, కాగలరను నీలమంటి నీతిని సాధారణలోకవృత్తిని సాధారణముగాగొని అనువైన పదవిన్యాసముతో ఎట్లు ఒక కవి నిరూపించు చున్నాడో పరిశీలింపుడు

గంగయొడ్డున ప్రతిదినము భగవంతుని నామ పారాయణమునందు నిమగ్నుడైయున్న ఒక సన్యాసి కొన్ని దినములకు తాను స్మరించిన భగవన్నామముల సంఖ్యను లెక్కవేచి, సంఖ్యాగణనాతిశయమున గ్రాలుచున్నాడట. ఇంక కొలది దినములలో కొన్ని కోట్ల నామములు, సంఖ్యయందు సంప్రాప్తమై తనకు ముక్తి చేకూరునని యాతిశయించుచుండెను ఇంతలో ఒకనాడు "గంగాగతమైన నీరమును గ్రోలి, గంగకు నాము చూచుగా నాగమ్మెత్తుక్కవిర్చి దమవారి నరోత్త ఆలు దాపుర సన్యాసి చూచినాడు. అందొక యువతి నిట్లనెను:

"చెలియా! నీవిన్ని మాసముల కలిసితివే యింత వరకు కొంచని తోడనే? కలయావు చెప్పు"మని అడిగినది అందులో నొకయువతి

"భావా పాతి బెంగంచు నిట్టి ఇది
లెక్కల్ వ్రాయుటే పోరమా!
నేనో నాథుని నేణు నా మనసులో
చేర్చుయుండెను నే,
నా కట్టి నిను, నన్ను చేసె మదనున్
నా కళ్ళు సిద్ధించు నా
భావ వ్రాయక వంచు నా యునిద
సంఖ్యాంకాతిశయము ఎక్కనన్"

ఈ పలుకులన్నియు విన్నా డా సన్యాసి. వెంటనే "జపమాలన్ విడిచి సన్యాసి, తా నంగనాక్రమమునందు నిలుచుచును, ఇంకన్ నేను సన్యాసినా! శృంగారాంగుల నాకు ఒప్పలనుచున్ శేషీ ద్వన్ద్వాలోకన్" నిరమతి వేదాంత సంబంధమునకు చెందినదైనను, దానిని నిరూపించు విధ్యాయంచుకొనిన కధ, సులభశబ్ద సందోహము కవియొక్క నిరంకుశచాతుర్యమునకు, నిదర్శనములై యొప్పుచున్నవి

కథను నిర్ణయించుకొనుట ఒకయెత్తు, నిర్ణయించుకొనిన కథను, చెప్పుటకు పదునుపెట్టుట నొక యెత్తు, కథయందలి ఔచిత్యగుణము, రసము, పాత్ర నిర్వహణము, శబ్దసంపదచే రాణింపునకు తీసుకొని రాగలిగిన శక్తిని కవి పొందుచున్నది పుస్తకములకు శబ్ద సంపదగల కవి కవి కావ్యములు కాజాలవు ఒక వాక్యము, రమ్యముగా నున్నదనిన, దాని, నిర్మాణమున నుపయోగింపబడిన ప్రతి చిన్నశబ్దవంతుము, రమ్యత స్ఫురింపగలదియుండును. సుదమాయముగా మనోహర చక్కదనము, అందు కూర్పబడిన ప్రతి పుష్పముయొక్క పరిమళము, చక్కదనముపై నాధారపడియుండును ఇట్లే, ఒక కావ్యము, జనరంజక మగుటకందలి కథావస్తువుపైనేగాక, ప్రయోగింపబడిన ప్రతిశబ్దముపైన కావ్యమునందలి కళాకాంతు లాధారపడియుండును. ఈ చిన్న వ్యాసము శబ్దవిన్యాసమునందలి చక్కదనమును అతి స్వల్పముగ మాత్రమే వివరింపనున్నదై యున్నదని మనవి చేయుచున్నాను.

రాత్రించరులు

'భాను'

1

నీలాకాశబంధుర నిశీథకుంతలాలధారా రోదసీకుహ రాంతరంలో వ్యాపించి ప్రాకృతజగము ప్రకృతిని ప్రమత్త కలిచేరగా మారిపోయింది

నల్లని ఆకాశంలో నల్లదరి మబ్బులు పిచ్చివాడి ఆలోచనలా అలిబిల్లిగా క్రమ్ముకొన్నాయి. మబ్బుల సందులలో ముసుకుపడిన నక్షత్రాలకాంతి మొక్కలకాంతిలా ఉంది. ఆకులను చలింపజేయలేని పిల్లవాయువులు వీస్తున్నాయి. ప్రకృతి స్తంభించింది.

కాటుకలాంటి చీకటి; పాపంలాంటి చీకటి, కటికచీకటి మానవజీవితపు చరమరంగస్థలంలో భయానకంగా నర్తిస్తున్నది హృదయంలో భయాన్ని పెంచే ప్రళయతాండవం

కర్కశంగా వినబడ్డ గుడ్లగూబ అరుపులు కొరాలతో భయంకరించే కొండగుహలు. నిశ్శబ్దంగా ఊళలు వేస్తున్న నక్కల సరాగాలు, కన్నుల్లో నిప్పు రగులుతున్న తోడేళ్ళ గుంపులు భూమి మీద చుక్కలాగా పరిభ్రమిస్తున్న మిణుగురుపురుగుల మందలు—ఇవన్నీ ఒకవైపున ఉన్నాయి

మూర్ఛాగర్భంలో శిశువులాగా కదిలే ప్రక్క ఏటిలోని నీటి బిబ్బం ప్రవాహోద్రేకం వంగి అను వర్తించిన గట్టుపైన బూరుగచెట్టు కొమ్మ చేస్తున్న మంటల పైన గలగల శబ్దం. ఆ వీరజాతుల కంఠశబ్దంతో గొంతు కలిపింది ప్రతిధ్వని, లయానుగుణంగా తాళం వేస్తున్న కీచురాళ్ళ కలకలఫలావశిష్టాలపై స్వైర విహారం చేస్తున్న మిడతలరెక్కల చప్పుడు నిద్ర పోతున్న నిద్రగన్నేరుచెట్ల పైన నిద్రపోతున్న పక్షుల కలకలరవాలు—ఇవన్నీ ఇంకోవైపున ఉన్నాయి.

ఉద్ధృతంగా జ్వలిస్తున్న కాష్టాలలో చితులు. టక్కున పగిలిపోయే కపాలాల శబ్దములు మనోవేదనను కలిగించే మాంసపు కమురుకంపు వెంట్రుకలు కమురుకుపోయిన వాసన. చుట్టూ కాలుతున్న శవాల ఎముకలకట్టం నటి కాళ్ళ కదిలే కంటక మంటున్న పగిలిన కుండపెంకులు. ఎండుటాకుల మర్మరధ్వనులు పుట్టలోంచి పొంచిచూస్తూ తొంగిచూస్తున్న పడగలెత్తిన నల్లత్రాచులు తొక్కుతున్న అడుగుతో రావిచెట్టు. దానిలో నుండి దిగ్భ్రమ్మల్లో భీభత్సదృశ్యాలు ధ్వానాలు—ఇవన్నీ మరోవైపు

స్త్రీ ... నిత్యలాగా నర్తిస్తున్న కంకాలరూపాలు, మెడలో వేలాడుతున్న మాంసపు ముద్దలు, తెగిన పేగుల కొట్లాటలు. చిమ్మచీకటిలో ఘూర్ణింపజేస్తున్న రాత్రించరుల సంగీతం భగభగమని మండుతూ భయపెడుతోంది.

మరోప్రక్కగా—

... లాగుకొంటూ, భక్ష్యాలు తింటూ, కొట్లాడుకుంటున్న నగ్న స్త్రీలు. తమాషాగా చలిస్తున్న ఆడమగవాళ్ళ పాదాలు. వ్యాకులం వికారంగా అరుస్తున్న అరిగిన స్త్రీల రోదనాలు. గుంపులు గుంపులుగా కేకలు వేస్తున్న పురుషుల రాగాలు పాటలు పాడుతున్న పిశాచాలు ప్రేతగీతాలు ఆలాపిస్తున్న గొంతులు వస్త్రహీనులు తోకల పీకలు, ఎముకలు ఏరుకుంటూ చారికల వైభవాలు—విహరిస్తున్న అదృశ్యరూపాలు

మర్రిచెట్టు ఊడలకు వేలాడుతున్న కట్టెకొయ్య బండిలాంటి యువతి దిక్కులు చూస్తూ కూనిరాగం తీస్తున్నది. కొండగుహలో కుమ్మరిచెట్టు వంకలో ఓ యువకుడు కూర్చొని జోలపాట పాడు కొంటున్నాడు.

శల్లములే గజలతో కొందరు నృత్యం చేస్తున్నారు. అక్కడక్కడ మండిపోతున్న చితుల మంటలు వెలుగుతున్నాయి. ఉండుండి ఆరిపోతున్న అగ్నిజ్వాలలు అక్కడక్కడ కనబడు తున్నాయి.

కాని, ఎవరిముఖాలూ స్పష్టంగా కన్పించటం లేదు

భీకరమైన కోలాహలం పాటతో అంతా నిరామయం

రోదనలు, కేరింతలు, కకావికలు, కిలకిలలు, బూతులు, బండబూతులు.

మంచి ముహూర్తంలో పాడు ఆలోచనలా ఉంది ఆ ప్రాంతం.

విశ్వాన్మైన నరకంలో నడిచేటట్లు ఉంది ఆ ప్రదేశం.

రాత్రించరులు

అదో ప్రత్యేక ప్రపంచం. ఒక ప్రత్యేక వాతావరణం

అంతలో ఎక్కడో అలజడి వచ్చింది. గాలి దుమారం. పిచ్చిపిచ్చి మాటలు వినిపించాయి. అకాల కాలంలో వచ్చిన భీకరమైన తుపానువల్లె

ఆ ప్రదేశం కోలాహలం నిండిపోయింది. పక్కల గుబుర్లలో దాక్కున్నాయి తోడేళ్ళు. గట్టుమీద ఒకేసారి చూస్తున్నాయి. గుడ్లగూబలు భయంకరంగా అరిచాయి. అగాధులకు, ఏమున్నాయో కొండలు విరుచుకుపోయాయి. ఆకారాలు అదృశ్యమైనాయి

కొన్ని గడియలు. కొంచెం సేపు గడిచాయి. ఆకులు రాలుతున్న దృశ్యం రెండూ చూడు గబ్బిలాల రెక్కల విసురు మళ్ళీ కొట్టు పైపైగా వెళ్లింది.

దారిద్ర్యంలాంటి చీకటి, కాటుకలాంటి చీకటి; మరణంలాంటి చీకటి కటిక చీకటిగా అల్లుకుపోయింది.

ఏదో ఆకారం అస్పష్టంగా, వికారంగా, గోరక్రమైన కదులులాగా పదును పొదలకు, పురుగులకు కంపలకు పరుగు కదిలింది.

ఎక్కడో బల్లి అరిచింది. నల్లపు కొట్లో కప్ప బాధతో మూలిగింది.

ఆ ఆకారం మెల్లగా, అడుగు వేసున్నది

పంపాల్కురూపమైన గిల దుబ్బు గాగా ఉండి గడం రాగా పింగం మాటాన్ని మాత్రమే సంరక్షించే తీర దుమ్ము తగ్గ వర్తాయి. అనహజమైన గుండ్రంగా తదేకదృష్టితో చూస్తున్న మనుష్యులాంటి కళ్ళు వాలు మాటిమాటికి దుయ్యబడుతున్న కిటం ముఖ్యంలో ఏదో కుతుకున్న గోలుకలు

మళ్ళీ చెట్టు దగ్గరగా వచ్చాడు చేతులు ఆడిస్తూ కదులుతున్నాడు, ఏదో దగ్గరగా కేకలు. ఒక ఎత్తైనగట్టు లాంటి ప్రదేశంమీద కూర్చొని ఆంబో త్రిప్పుతున్న కుంటుకొక్క అతని అంగలోనుండి పగిగడింది

అతడు వచ్చాడు. మనుష్యుల్లా నడ్వలేడు అదో రకంగా వచ్చాడు పిచ్చిగా వచ్చాడు అతని వచ్చి నవి పక్కల కోశాలెత్తి అరిచాయి అతడు చిత్రమైన మాటలంటూ, ఒక చేతి ఎముకలనుకుంటూ కొని అటు, ఇటు పరుగెత్తాడు. కాని ఏమీ కనబడలేదు.

ఆకులు దూరంలో రాలిపోతున్నాయి. వాగుకు అటుల మీద జాజరమున్న కూడి వచ్చిన దిమ్మలు. ఏడవ కొతున్న ఆకారం గొద్దిగా చలిగాలి

తెలుగుల్లు చాటున జ్వలిస్తున్న మంటలు అతడు ఆ మంటల వైపుగా వెళ్ళాడు అక్కడి మంటలు లేవు. అంకారంతో దూరంలో మండుతున్నాయి. వత్తిగాలవల్ల కూడా మండటం లేదు. పరుగెత్తాడు అటువైపు దూరమైనాయి. అతని దృష్టి మంటలు పరిశీలించాయి. మానవాకారాలుగా మారుతున్నాయి. అవి కొన్ని విప్పుకుంటూ భుజాలాగ ఆగ్నేయాలు రాలుతున్నాయి. వాటి ముఖాలు మసిలేని వికృతంగా గానికి కలిగిస్తూ ఉన్నాయి. అవి పైకి వస్తున్నాయి. ఆ పిచ్చివాడు చలించలేదు.

"ఓసీ ఓసీ!" అంటూ ప్రక్కనున్న మండు తున్న కొమ్మన్ని పట్టుకొనగానే చిటచిటమంటూ పరుగెత్తాయి

"హీ హీ హీ కొంటె దెయ్యాలు. నవ్వింది చేస్తాయి." మోసం విస్మయంగా నవ్వుకొని తృప్తిపడ్డాడు

మెల్లిగా నడిచి వచ్చి చెట్టు మొదలు దగ్గరున్న రాతి అరుగు మీద కూర్చొని అటు ఇటు చూస్తున్నాడు. అతని కళ్ళకు చీకటి తెరలు మూసుకు పోతున్నాయి. అతని మనస్సు నిశ్శబ్దంలో కలిసిపోయింది అతన్ని గూర్చి అతనికి ప్రస్తుతంలో ఏమీ తెలియదు. మానవ సహజమైన ఆలోచనా జ్ఞానం లోపించింది.

నిశ్చల నిర్వికార దృక్కులతో నిరామయంగా చూస్తున్నాడు

అంతా చీకటి అతని తలలో చీకటి బయట చీకటి.

మరలా గట్టుమీద ఆకారాలు మానవాలుగా లేచి యథాప్రకారం కార్యక్రమాన్ని సాగిస్తున్నాయి. అతనికి ఎదురుగా జ్వలిస్తున్న కొరివి మండుతున్న మంటలు. అతడు ఎదటి ప్రదేశాన్ని మాత్రమే చూస్తున్నాడు.

2

అతని ఎదురుగా ఓక ఆకారం కదిలింది. తెల్ల ఎత్తి చూడాలని ప్రయత్నం చేసేలోగా—క్షణంలో ఆకారంపువాళ్ళు అతనిపై పడింది తిరిగి బయటకి పోయింది వర్షంగాలు మొదలైపోతూ ఉంది. విద్యు త్కాంతి అలా తీస్తున్నాయి మెరుపులాంటి అక్షరం, మెరుపు లాంటి వెలుగు ఆవరించింది. హృదయంపై కఠోరంగా తెలిసి భారం పెట్టేటట్టు విపించింది విలవిలమంటూ దబ్బున పడ్డాను అక్కడ నేను అని తెలిసినా అటు కదలగా పుండా

ఒక్క నిముషం గడిచింది.

చలిగాలిలో వణుకుతూ అరిచాడు. కాళ్ళు చేతులు కొట్టుకొన్నాడు కొంత పైన దృష్టి సారించాడు చిగురుకొమ్మమీద తెలవారని మనిషి; చింది కొమ్మరాంటి ఆకారం కనబడింది. అతనికి పరిచయమైన ముఖం లాగా కనబడింది. ప్రక్కన దెయ్యాలు

లాగుతున్న నల్ల దూదిపింజల ఆకారాలు. సుందరంగా, సుకుమారంగా, మెల్లిగా ప్రాణాలు పోసుకున్నట్టుగా చలిస్తున్నాయి వారి ఉన్నత శిఖరాలు. అతను చేతులు చాచుకొన్నాడు. గాలిలోని ప్రమిద చలించి వల్ల హృదయంలో ఒక భాగం ధ్వనిస్తోంది. అదృశ్యం మొత్తానికి దగ్గరగా వెళ్లాడు మరింత దగ్గరగా వెళ్లాడు పట్టుకోబోయాడు ఊగుతున్న ఊహలు రాలుతున్న ఆకుల్లా అంతే! ఇంకేమీ కనిపించలేదు మొత్తం అంతా అలిసిపోయింది. శరీరం స్పృహ కోల్పోయింది కన్నులు మూస్తున్నాయి ఏదృశ్యం గాని వస్తువు గాని కొట్టు చేయగాని కన్పించడంలేదు. చెలది ముక్కలైంది అతని ముందు ఆకారాల ఛాయలు, వాటి కొన్ని ఆకారాల నీడలు అతను వెంటపడ్డాడు వెలయాకారంగా తిరుగుతున్నాడు. చిత్రమైన మాట ధ్వనిస్తుంది నాలుగింటి అతను గబ్బు గట్టు ఉదాటి వెంటపడ్డాడు పరుగెత్తి, పరుగెత్తి ఒక్క చోట చప్పున ఆగిపోయాడు

శరీరం తేలికయ్యింది కళ్ళు మూసుకున్నాయి ఎదురుగా తుమ్మచెట్టు తుమ్మపూలవాసన అతనబంధ మొత్తం తొట్టతు కళ్ళల్లో మెరుపులా కలుక్కుమంది వంగి తీసుకోబోయాడు వాటి రక్కుతున్న కద కద వ్యథలు. వెనుతిరిగాడు ఆ ఊపిరి పులో మరిగిపోయిన నిర్మల ప్రకృతి ఇంకేం కనిపించలేదు.

ముందు తుమ్మచెట్టుపంగలో కూలపాట. అతను ముందుకు తిరిగాడు తుమ్మచెట్టుపంగలో పావురాకారం ప్రకృతా స్థాయి హెచ్చవుతున్న కూలపాట. నిశ్చలమైన ప్రకృతికి కోలపాట పాడుతున్న కమ్మని కంఠాలు కూలపాటలో ప్రతిధ్వనిస్తాయి. తీయపూట సంగీతనాదం లయగా సాగుతోంది. ఏదో పక్షుల రెక్కల చప్పుడు గాలికి కంపం చేస్తున్నంటలు.

చెప్పడానికి వీలులేని ప్రకృతి, వ్రాయడానికి వీలులేని ప్రకృతి, నిరాకారం లాంటి ప్రకృతి, అజ్ఞానం లాంటి ప్రకృతి

అతను కూలపాట వింటున్నాడు. మనస్సు విన్నట్టనిపించింది హాయిగా వింటున్నాడు. హృదయంలో మెరుపు మెరిసింది. పిచ్చిగా నవ్వాడు. కసిగా నవ్వాడు. అదోరకంగా నవ్వాడు.

“వాడికే యీపాట ! హా హాః వాడికి అప్పుడు . అది తాడికెందుకు కొమ్మకొమ్మ. ఏమోలే హాహాః.. అప్పుడే అట్టుకింటోను ఎక్కడ కాకాలు మరి! ఇప్పుడిక్కడ కొంగ కొల్లాపు పాడక పాడుకాలు.. వాడికేం అధికారముంది?. ఇదంతా ఉంది” హీ హీ హీ అంటు నవ్వాడు.

కూలపాట అగలేదు పై పెద్ద హోరు హోరు లోకి వచ్చింది రకరకాల ప్రాణుల కంఠస్వరాలు సమ్మిశ్రితమైనాయి కూలపాట సాగుతూనే వుంది అతనిలో కోపం పెల్లుబికింది కోపాన్ని అణుచుకోలేకపోయాడు.

“ఎక్కడా నువ్వు ? అది ఎవరి పాట” ఆవేశంగా అన్నాడు.

“నన్నడుగుతావా నీకేం అధికారముంది?” స్పష్టమైన ప్రతి ధ్వని వచ్చింది.

“ ఠేయ్! నాకే ఎదురు చెప్తావట్రా దంచేస్తా! తెలుసా !హా హా హా” అంటు నవ్వాడు.

“ఏ ఠీవికి రెండుపాళ్ళు మరణంలేదు తెలుసా?” మర్మమైన నవ్వు నిష్కళంకమైన నవ్వు, హాయి అయిన నవ్వు వినిపించింది

అతను చేతిలోని కాషాయాన్ని గాలంగా ఆకారం వైపు విసిరాడు. అది ఆకారం దగరకు వెళ్ళి తిరిగింది ‘ఏన్’ మరి కొంత అనుభవంలో ఆకారం అక్కడలేదు అతను ఆశ్చర్యపడి, దగ్గరకు వెళ్ళాడు వాటి మళ్ళీ అదే యీలపాట అదేపాట. అతను వెనక్కు తిరిగాడు వాటివెంట ప్రక్క కొమ్మపాదుకొల్పుకున్నదా ఆకారం. అతను వెంటనే అక్కడకు దూకాడు. అదే జాలి. మాకోర్కెచిప్పలు కొట్టుకుపోయాయి మళ్ళీ వెనుక పూర్వస్థలంలో అదేపాట, అదేఆకారం చేతిలో మాట బలంగా విసిరాడు ఆఆకారం కదలేదు కొమ్మ దిగా దగ్గరకు వెళ్ళాడు. ఆకారం రెండు మూడు అడుగులదూరంలో వుంది. తూర్పున మెరుపు మెరిసింది. ఆ ఆకారం ముఖం స్పష్టంగా కనపడింది అతను నిర్ఘాంతపోయాడు. చిన్నపిల్లవాడిలా భయపడ్డాడు.

‘ఆ . ను దర్శనం ’ తలగోక్కుంటు పిచ్చిగా జ్ఞాపకం తెచ్చుకొన్నట్లు అన్నాడు.

‘జ్ఞాపకానికి వచ్చానా! మరి ’ దీనంగా ధ్వనించాయి మాటలు.

మరి మాట్లాడలేదు. పిచ్చిగా నవ్వుతున్నాడు. కొప్పలు మాటిమాటికి అరిలాన్నాడు. దగరపడ్డ యీట తీసుకుంటున్నాడు. పాడిపడిన వనములాంటి మనసులో మటి శిలలాంటి విషయం చొచ్చి కొద్దిగా వ్యధ్యతను కనుపరిచేసింది మరి ఘటనలు వినుతిగి వడి ప్రారంభించాడు. ఎదురుగా సుపర్ణికం ఆకారం.

‘ఛీ అద్దంలో ఛీత్కారంగా అన్నాడు

‘ఇంకెక్కడికి వెళ్ళగలవు!’ నవ్వుతూ సుపర్ణకం ఆకారం అంది.

‘ఏంటి...’ పెదవులు కొరుక్కుంటూ అన్నాడు.

'అలా .. ఏమీ ... లేదు. ఇక్కడకు వచ్చి కోట్ల అక్కడకు వెళ్లలేక; అందుకని' చిలిపి సమాధానం

'నీలాంటి బొచ్చారుగ్గను .. మిత్రద్రోహి .. సరిగా చెప్పావని చేసుకోనుతే' అన్నాడు సూరి. అతని మనసులో గతస్మృతులు మెదిలాయి.

'అప్పుడు; ఇద్దరం అంతే నీ దృష్టిలో నేను, లోకందృష్టిలో మన్మి' కలకలమని నవ్వుతూ అన్నాడు.

సూరి పగలబడి నవ్వాడు. ఆ నవ్వుడు నిశ్శబ్దం ప్రతిధ్వనించింది. ఆకాశం ఉరిమింది.

'అవును, ఇద్దరం అంతే వాళ్ళు యిట్లాగే అన్నారు. ఇట్లాగే అన్నారు' అని మౌనంగా వూరుకొన్నాడు

'సూరీ! మాట.' ప్రాధేయపూర్వకమైన కంఠం

'ఏరా! యీ ప్రపంచకంలో మనం ఎక్కడికి పోయినా నమ్మలా నిన్ను నమ్మకం పోల్చాను. ఇక ఎవరిమాట వినం' పగిలిన మోసాల ముక్క చెయ్యి కేసుకొన్నాడు సూరి. పిచ్చిదిగా నవ్వు వదాలని ప్రయత్నిస్తున్నాడు. సుదర్శనం ఆకారం ప్రక్కగా నడుస్తున్నది.

'సూరీ! నిన్నెవరో అపార్థం చేసుకొన్నారు. నా జీవితాన్ని ధ్వంసం చేశావు అమానుషంగా చేశావు. నాతో . ఒక్కమాట ఒక్కమాట అనకుండా నన్ను యీ గతికి దుర్భరమైన యీ స్థితికి . ఈ నిర్భాగ్య బందిఖానాలోకి ఈ చీకటికొట్టు వాలిపోయింది ప్రవేశపెట్టావు ఎందుకు? ఎందుకు చేశావా కృతఘ్నత్వం? ఎందుకు చేశావా దారుణకృత్యం' సుదర్శనం ఆకారం వాపోయింది.

శిథిలమై, శవమై, విస్మృతమైన సూరి పిచ్చి మేధ మనసుకొదాని ప్రయత్నిస్తున్నట్లుగా వుంది. హృదయంలో మంటలు దావానలం రేలింది. మెదడు లోపల ఏదో బాధ ఉవ్వెత్తుతున్నట్లుంది. ఏదో పరిశ్రాంత భావాలు.

'నీ కమ్మతో ఏదో అనుమాన మొంది చేశావు గదు సూరీ! ఇలాగతాగ్గను అటు పూర్ణత్వం కొలుకొని —ఇటు జంతువును కొలుకొని నిశ్చయమైన, దుష్కరమైన .. యీ జీవితంలో గడుపుతున్నాను. ప్రకాశించే దీపాన్ని ఆర్పినట్లు, వికసించని పుష్పాన్ని తుంచినట్లు, పాడుతున్న కంఠాన్ని నులిమినట్లు, కన్నబిడ్డను చంపినట్లు నా జీవితాన్ని నమ్మించేశావు. ఈ స్థితి ఎటువంటిదో తెలుసా? ఏడవ దానికి కన్నీరు రాదు. అనుభూతికి అతీతంలు రాత్రి. అనంతం లేని అందాల మధురమైన స్వప్నాలు రాత్రి. మాట్లాడానికి నోరు రాదు. హృదయాంతరాళంలో మాటలాడి చివరి సమయాన్ని సంఘటనలే ఈ స్థితిలో జ్ఞాపకం వుంటాయి' సుదర్శనం ఆకారం ప్రతిధ్వనింపచేస్తూ మాట్లాడింది

గాఢనిద్రలో మేల్కొని నిద్రించే స్థితిగా, ఆ పసి తెల్లవారింటున్న పవిత్ర మనసులాగా, ప్రకృతి సౌందర్యాల దృష్టిని పొంది అపూర్వమైన సౌందర్యాన్ని వీక్షిస్తున్నటువంటి స్థితిగా సూరి మనస్సు భ్రమిస్తున్నది.

బాల్యదశ తిరుగుతున్న కటువాంటి ప్రదేశంలో, నక్కలు పరుగెడుతున్న చప్పుడు. మిడతలు చేస్తున్న విసుగ్గా కీచురాళ్ళ యీలలు సముద్రస్థాయిలో వున్నాయి తెరలు తెరలుగా శబ్దం వినవస్తూవుంది

'సూరీ! మనం చిన్నపిల్లలం స్నేహితులం కంటికి రెప్పలాగా జీవించాం. కల్లోకూడ మనకు అభిప్రాయభేదాలు రాలేదు. మంచి చెడు కలిసే గోలాం జీవితాన్ని గురించి చర్చించుకొన్నాం. మనం జీవితంలో పరస్పరం విడిపోకూడదని తీర్మానించుకొన్నాం. కాని అంతా తలక్రిందులైంది ఎందుకు అమానుషంగా ఘోరంగా అలా చేశావ్? ఎందుకు చేశావ్ సూరీ? నా ప్రాణంలాంటి స్నేహితుని గతిలో అలా అసహ్యం కలిగినటువంటి అధికమైందా! కాని ఒకటి . నాకు జరిగిన గొప్ప ఏ కారణంతో సంప్రాప్తమైందో నాకు తెలియకుండా జరిగింది అదే నాకు యిప్పటి వరకు అంతటి ప్రశాంతచిత్తంలాంటి అతని అందుకే యీలా అడుగుతున్నాను ఎందుకు చేశావ్ సూరీ? కారణం చెప్పవూ? పాతివ్రత్యమైన హృదయానికి కొంచెం తృప్తి కలిగించవూ?' సుదర్శనం ఆకారం బొంగురుకంఠం దీనంగా ప్రార్థించింది.

సూరి మనసులో సుడి తిరుగుతున్న ఆలోచనల్లో ఒక ఆలోచనాతరంగం బుద్ధికి గమ్యమైంది. ఒక అర్థమైన, వికారమైన నవ్వు నవ్వాడు

'అవును! అమలను నాకు కాకుండా చెయ్యాలనుకొన్నావు అందుకే నిన్ను క్రూరంగా చంపాను. అందుకే . చంపాను అందుకే చంపాను' ఉన్మాదంగా అన్నాడు

'ఎవరన్నారు . అమలా?!' గాలివేగంతో ప్రశ్న.

మళ్ళీ అశరీరవాణి. 'లోకం కం . లోకంఅంటి కాళ్ళ, చూపినోళ్ళు అన్నారు నేను లేవని? మిమ్ము అమ్మదగ్గర ఎలా ప్రవర్తించింది? ఏం మాట్లాడింది? అంతా నాకు తెలుసు. పతివ్రతలు కాటుకా ఎక్కడా చూడటం లేదు అనుకొన్నట్లు అనుకొన్నావు.'

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

3

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

నిలబడి ఆలోచించింది. సూరి లేచి కూచున్నాడు ఆకారం కదల్లేదు, మెదల్లేదు.

"ఎవరు నువ్వు!" గాద్గదికంగా ప్రశ్నించాడు.

'ఎందుకూ?' సమాధానం సూరికి అటువంటి మాటే ఎప్పుడో విన్నట్లు జ్ఞాపకానికి వచ్చింది.

'అసలు ఎవరో చెప్పు' గట్టిగా అడిగాడు

'చెప్పకపోతే.' చిరునవ్వుతో అడిగాయి.

'చంపుతా' అంటూ దగ్గరగా జరిగాడు.

"అలాగే " ఆకారం అదృశ్యమైంది సూరికి ముచ్చెమటలు పోశాయి. ఆమాట ఎక్కడో విన్నట్లని పించింది అతని మనసు ఆకారం నిలిగింది.

అప్పటినుండి యిప్పటివరకు చంపడమేగా నీపని సూరీ!' అని హేళనగా మాటించే కంఠనాదం ధ్వనించింది.

'అవు . లా' పిచ్చిగా, గోముగా అన్నాడు

'జ్ఞాపకం ఉన్నానా!' జాలిగా అంది

మెదడులో ఏదో షాక్ లాంటి ప్రవాహం, పిడుగు ఎవరో విసిరినట్లనిపించింది.

'నీకోసం నీకోసం యిలా అయిపోయాను అమలా! నిజంగా ' నిదానంగా మూల్గాడు.

'కాదు పదినంగా చేసినందుకు ఇలా అయ్యావని చెప్పకూడదూ' అంది నిర్లిప్తంగా నవ్వుతూ

'అం తీసంటావా!' అమాయకమైన ప్రశ్న వేశాడు.

'కాకపోయినా ప్రస్తుతం ప్రమాదం లేకుండా తప్పించుకున్నాడు' అంది కఠినం

'ఎందుకు అలా నాపైన ఇంత నిర్దయ నీ కోసం నీ ఇవన్నీ చేసాను తెచ్చానుయిదిగో!' అంటూ చింకిమూట విప్పబోయాడు

'నీ కనుకోన్నా; నువ్వు తెస్తావని' ముక్కుతో నవ్వింది.

'నీ కెలా తెలుసు' ఆత్రంగా అన్నాడు.

'ఇం.. నీ సంగతి నాకు తెలియదూ!' మంచి మంచి నవ్వులు ఒలికించింది ఆకారం

ఆ నవ్వును చూసి తెప్పరిల్లుకుండా అలాగే వుండిపోయాడు. ఓ అరాకి స్థితిలోనికి అమెను స్పృశించాలని ఓ మధురమైన మోసం రాగం పాడింది. కరిగి అమృతాలు వర్షించాయి

ఎదురుగా మల్లెపువ్వులాంటి వస్త్రంతో అమల. తొలకారు లాగావుంది ఆమె కేశం, చీరలోనుండి తొంగిచూస్తున్న ప్రతి అంగ సౌందర్యం. శరీరంలో చలిస్తున్న లావణ్య ప్రవాహం అద్భుతం లేకుండా కనుచూపుల కుంచెలకు అందని ఆకృతి అనంగ నయనాలు తల దిమ్మెక్కిస్తున్నాయి ఆమె కాని అవయవాలు కల్లని మెరుపులు. తలుపులు తెరుచుకుంటున్న మన్మథుని బాణాలు

పిచ్చిగా సూరి ఉన్మాదుడయ్యాడు సూరి శరీరం ఉదికింది వేడెక్కింది రక్తం ప్రవహించింది శరీరం తీవ్రంగా కంపించింది నరాలు పగలు బారాయి. కళ్ళు చీకటి తెరలు కమ్ముకున్నాయి. ఏదో కసి పట్టుకున్నట్లయ్యింది అతను గబుక్కున అమల ఆకారాన్ని కౌగిలించుకోన్నాడు ఆమె హృదయం ఘటిగా గుండెకు హత్తుకున్నాడు అమల ఆకారం సూరి గాఢ పరిష్వంగంలో లీనమైనట్లనిపించింది. కాని క్షణంలో అమల ఆకారం సూరి కౌగిలిలో లేదు. ఏదో మెత్తని అపస్మారకమైన పదార్థం కనబడింది. దానిని దూరంగా నిలిచి ధుమధుమలాడుతూ నవ్వుతూ ఆకారం ఎదురుగా ప్రత్యక్షమైంది ఆమె కళ్ళు నవ్వుతున్నాయి

సూరి తడుముకున్నాడు శరీరానికి చెమట పట్టింది అతను ఆకారంపైపు తీవ్రాతితీవ్ర చూపులతో చూశాడు. ఆమె తియ్యగా నవ్వింది.

'సూరీ! నిజంగా నువ్వెందుకు పిచ్చివాడిలాగా అయ్యావు!'

'నీకోసం అమలా నీకోసమే . .. యిలా అయ్యాను'

'ఛీఛీ! 'మీ' గాని 'మా' కాదన్న మాట. అసలు మైనస్తపు ఎగురుగా వున్న పుట్టం ఆలోచించకుండా తెలిసి అది కళ్ళకు పోతే అందోళన చెందు తున్నట్లు కనబడే వ్యక్తులు నీ కొక్కడికే కాదు! అది సరేగాని మన ప్రథమ పరిచయం ఎలా అయింది! నాకు జ్ఞాపకం లేదు అంటూనని అనుకున్నా ఏమిటో తెలుసుకోవాలని వుంది యిప్పుడు' సూరి కళ్ళలోకి చూస్తూ అడిగింది

'ఓ నాకు జ్ఞాపకం వుంది. ఆ రోజు పౌర్ణమి రాత్రి. సముద్రపు దగ్గర ఏకాంతం కోసం నేను, సుదర్శనం వచ్చాం వెన్నెల కొండల్లో దాటి పోయింది. ఆ రాత్రి అక్కడే వుండడానికి నిర్ణ యించుకొన్నాం అప్పుడే నువ్వు, సునీతా వున్నా వా మువ్వలు కట్టుకొని వచ్చారు ఆ సంధ్యా సమయంలో చంద్ర కాంతి పూర్ణంగా వీస్తోంది వన్నె చూశాము, నువ్వు కూడా చూశావు. మనం కళ్ళు కలిపించుకొన్నాము. ఆ

రాత్రి అక్కడ జాగరం చేశాం. తెల్లవారింది. ఉదయ భానుని లేలేత కిరణాలు చూస్తున్నా. ఆ రోజు ఎంతో ఆనందంగా వుంది. అప్పుడే మీ మనసులన్నీ చదివేయండి. నీకేమీ కరిలేని దీనంగా యేడ్చావు. దిక్కు మొక్కు లేదని వాపోయావు. నేను నీకు అభయమిచ్చాను. కన్నీళ్లతో నాతో వచ్చావు. అదేగా మన కొంటె పాదయం' తొలినాటి సంఘటనలు స్మృతిలో మెదిలాయి

'అవును నిజంగా అదే రోజు. అప్పుడూ. మరి తొలినాడు నా పాపాదరాల్ని చూసి ఏమనుకొన్నావు?'

'ఏముంది నీకనుపన్నల్లో నేను మెరిగాలని అనుకొన్నాను. నేనూ. ధీరంలేని ఆనందంతో తబ్బిబ్బు అయ్యాను అప్పుడే. జీవితం అనే పదానికి అర్థం అవసరమైంది. నా దొంగార జీవితంలో అమృతం వర్షించావు. అగమ్యమైన జీవితానికి ఒక గమ్యానిచ్చి కదిలించింది నేను మాత్రం ఈ ఉపోద్ఘాతం దేనికని గాని నా జీవితం మారిపోయింది అని అనుకునే వాడిని' ఒక ప్రక్కకు చూసు అన్నాడు

'ఔను నేనూ కొంతకాలం అయాం తర్వాత అనుకొన్నా నా జీవితం మారిపోయిందని' ఒక దర హాసం లాంటిది వెలువడింది ముఖంలో మాయమైంది

'ఇంతకీ వచ్చావా గా. ప్రేమించావంటావు?'

'ఏం అనుమానమా?' అమె దగ్గరగా జరిగా అన్నాడు

అమల ఆకారం అతనికి దూరంగా జరుగుతున్నది. కాదు; జరుగుతున్నట్లుంది. ఆకారం పాదాలు నేల మీద ఆనడం లేదు అమె గాలిలో నడుస్తుంది మూర్తి కూర్చొనే చూస్తున్నాడు.

'అవును తెగు పుం అన్నట్టు.. మంద హాసం నీతి ఎలావుందో?' మూర్తిని ప్రక్కగా చూపులు మనస్సు అడిగింది

మూర్తి తలలో చికుకుపడింది. కళ్లలో కోరం తేగింది నిర్వాణంతో తేడికలిసింది హృదయంలో విషం తూరింది

"నీ కవసరం" తీక్షణంగా చూస్తూ, పౌరుషంగా అన్నాడు

'కాని మీ విషయంలో' ఆకారం ముఖంలో నవ్వు తొణికిసలాడింది.

'అదే. నీ కవసరం' ప్రతిధ్వనిని తొక్కుతూ అన్నాడు.

'మీ మిత్రుడే కదా!!' ఆశ్చర్యంలాంటి అపస్వరంతో అంది.

'ఏం.. కి... నీవు. మాత్రం కాదా?' మూర్తి ముక్కుపుటాలు ఎక్కువగా గాలిని తీసుకొంటున్నాయి. కళ్ళు సంకుచించాయి.

'వాడు మిత్రుడేంకాదు' అమల ఆకారం భయానక నవ్వుని తెరలు తెరలుగా నవ్వింది. కవ్వించి నట్లు నవ్వింది. హృదయంలో చెయ్యి పెట్టి కెలికినట్లు నవ్వింది

మూర్తి రక్తం సముద్రపుపోటులా పొంగింది. కళ్లు మూసుకుపోయాయి. గొంతు విప్పారింది. పెదాలు స్పందించాయి.

'వ మూ.. లా.' గొంతు మరోకలోకంలో ధ్వనించింది. మూగప్రకృతి గాఢంగా ఆలోచించింది. విశ్వ ప్రపంచంలోని ప్రాణులు ఉలిక్కిపడి లేచాయి. రోదనంతో ఘోషించాయి. ధీరవసించి విశ్వప్రకృతి నిర్వాసంగా పెనుగాలి విడిచింది. అలలు రాయకున్న కొబ్బ విలికొమ్ముల అలలు కదిలినట్టు ఎండుటాకులు ఫెళ ఫెళమన్న చప్పుడు

'అయితే. నిజమేనన్నమాట వాడు చెప్పిన మాటలు పచ్చి అబద్ధాలన్నమాట. అబ్బో! ధైర్యంగా చేసిన ఘనకార్యాన్ని వలదిస్తున్నావా వంది! అడ గాలిక గకం తెచ్చావు'

'ఎట్లా కలిగిం?' నవ్వుతూ అంది

'ఇంకోన్ని నా ధిందనం ఏమవుతుంది?' కసిగా అన్నాడు.

'కాదని. పరీక్షకు అవుతుంది కాకపోతే నవ్వు ఆలకించు. ఏం చేశావో అదే అవుతుందని అంతేగా' ముసిముసి నవ్వులు నవ్వింది. నవ్వుతుంటే అమె రొమ్ములు లేస్తున్నాయి

అగ్నిపర్వతం ప్రజ్వరిల్లింది సముద్రం అవధి అతిక్రమించింది. కళ్ళలో రక్తం కారింది. ఆకాశం విరిగింది. భూమి బ్రద్దలైంది

'మగవాణ్ణి పిరికివాణ్ణి చేసా కాని. నిన్ను.. నిన్ను ముక్కలు చేయనంగుకు విచారిస్తున్నా. నీ రక్తాన్ని కళ్ళచూడనందుకు సిగ్గుపడుతున్నా అబ్బా! రక్తం చేసావా?' ముని చలించి పోయాడు అమల ఆకారాన్ని పట్టుకోబోయాడు. ఎలా సాధ్యం! ఆకారం నవ్వుమాత్రం ఎగతాళిగా ధ్వనించింది.

'వాడు లేడా! మందస్మితంగావు. వాడిరక్తం ప్రాణాలకే తొన్నొన్న కలిపితం చేశావు. వాడి

కుంకుమ రంగుధారలు చేసి, నీలపు రంగులెక్కి, అవయవాలు చిత్రించి, మూర్తీభవంలో పెట్టి 'స్నేహానికి ప్రేమకి ప్రతిబింబాలు' అని ప్రాకృతం దాల్చింది ధరించింది. ప్రత్యేకంగా వుంచేది అక్షరాలో అక్షరాలో ' అంటువేవి నవ్వు, అట్టంకాని నవ్వు, ఆత్రుతలాంటి నవ్వు పక్కనంలో రూపొందింది.

మనసు చుక్కలు మబ్బుముసుగుల్లో దాక్కున్నాయి. వికసించబోతున్న పువ్వు ముకుళించుకొంది. మాతృగర్భంలోనుంచి లోకంలోకి రానున్న శిశువు మూలించిన ఆలోచనా తంతువు తెగింది. మనుష్యుల విరిగింది కన్నీళ్ళకు ఆనకట్ట కట్టబడింది. హృదయం పాషాణత్వం ధరించింది.

మూర్తి నవ్వుతున్నాడు. అది పిచ్చినవ్వు అనుకొంటే మూర్తి గొంతిగాడు మంచివాడు. అనుకొంటే పిచ్చినవ్వు మూర్తి మామూలుగా నవ్వుతున్నాడు. రాతిశిలాగ్రంలాంటి చీకటిలో మెరిసే మొగ్గలాంటి అమల అతన్ని వెంబడిస్తూ వుంది. రాతిగోపురంలోని చుక్క పిచ్చిగా చూస్తోంది. ప్రకృతి మానం దాల్చింది. మట్టి చెట్టు దాటారు కొంతదూరం వెళ్ళి—

'నీతో మాట చెప్పాలని వుంది!' అంది అమల గొంతులో.

సమాధానంగా అంతులేని నవ్వు, అర్థంకాని నవ్వు, పిచ్చినవ్వు.

'నువ్వు నన్ను ప్రేమించావన్నావు. మొట్టమొదటిసారిగా అంతేనమాట అన్నా తర్వాత కావడం లాభం లేదనిపించింది. అంతేకాదు; రంగురంగుల పువ్వుల ప్రియులైనా కూడా తెలిసింది. నీవు మోహం మొత్తాను. నీలో మార్పు గమనించాను. నీవు ప్రకృతి అతీతుడవని తెల్పుతున్నావు కాదు, నా రక్తానికి సమాధానం చెప్పగోడం నా చేతకావడం లేదు. నా తృష్ణను ఆర్పుకోలేక పోయాను. నాయనమ్మను బంధించలేకపోయాను. కాబట్టే సందర్భాన్ని వదిలించాను, కోరాను, కొంకించాను. ఇదంతా నువ్వు లేనప్పుడే జరిగింది కాని. ఏం జరిగిందో తెలుసా! లోకం అనుకోకుండానే తృప్తిలేకంగా జరిగింది. మోహించదలచినంత విపరీతంగా జరిగింది. సుదర్శనం నీ నిజమైన స్నేహితుడు హృదయంలో ఆలోచించే స్వభావుడు నన్ను తిరస్కరించాడు. ఆశ్చర్యపడుతున్నావా! నిజంగా నిరాకరించాడు కాని. ప్రేమించాను సోదరిగా ప్రేమించాను సోదరిగా ప్రేమించాడు చందమామలాంటి మన వ్యక్తిత్వం మరింపలేక, నిజానిజాలు తెలుసుకోలేక, మనుష్యులోతుల్ని గ్రహించలేక లోకం గోడుని, అమానుషంగా, మూర్ఖంగా, దారుణంగా సుమ్మల్ని చంపావు రక్తాన్ని జారవిడుచుకొన్నావు' కంఠం ఆగిపోయింది.

రెల్లుగడ్డి కుప్పల్ని పచ్చగాని నీటి నిశ్శబ్దతను, కప్పల అరపులను పరిశీలిస్తూ పెనుగులాడుతున్న మూర్తి చివరి వాక్యాన్ని వినగానే స్తంభించిపోయాడు. దిగ్భ్రాంతుడయ్యాడు. మంచు పర్వతంలాంటి కఠిన హృదయానికి అమల మాటల వేడితగిలి కరిగిపోయింది. ముప్పు అర్థంకాని కాని సమాధానం స్ఫురించింది. ఆకాశం ప్రశాంతమైంది. ఒక చిన్న మబ్బులోని చుక్క హేళనగా చూసింది.

మూర్తి చేతిలోని రెల్లుగడ్డి పట్టు తప్పిపోయింది. తల క్రిందుగా జారిపోయాడు. ఢమ్మని పెద్ద శబ్దం వినిపించింది. గలగల ప్రవహిస్తున్న ఏటిగర్భంలోనికి సునాయాసంగా వెళ్ళిపోయాడు. వలయాకారంగా నీటి తరంగాలు వ్యాపించి అలసి నిద్రపోయాయి.

వికసించిన పువ్వు రాలిపోయింది. ఆలోచనా తంతువు అతుక్కుంది. మనశ్శాంతి కలిగింది. ఏదో ప్రాణి గోల చేసింది. హృదయం కదలించివేసి జలప్లావనం చేసింది.

తీతువుపిట్ట విశ్రాంతంగా కూసింది.

చుక్క రాలింది.

ఎక్కడో సుదూరంగా కోడికూసింది.

ఒక్కసారి ప్రకృతి ఆహ్లాదంగా కోలాహలం చేసింది.

రాత్రి కొంత కన్ను మలుగుకొంటానికి ప్రయత్నం చేస్తోంది.

తూర్పు సూర్యుణ్ణి ప్రసవించబోతుంది.

రామాయణ కల్పవృక్షము : విరాధవధ

శ్రీ కేశవరపు వేంకటరామకోటిశాస్త్రి

శ్రీమద్రామాయణమున ప్రసక్తములైన చిన్న కథలలో విరాధుని దొకటి. రాముడు వీనిని చంపినాడు చంపలేదు చచ్చునట్లుగా చేసినాడు. ఆ చేయుటయు విరాధునిమాట చొప్పున. ఇది చిత్రముగానున్నది. అనగా విరాధుడు తనను చంపుమార్గము వీనికి చెప్పినాడన్నమాట. ఇట్టిమాటలవలన విరాధుడు రాముని కోరి దానికై నిరీక్షించుచున్నాడన్నమాట. ఈ విరాధుని శీలలక్షణమే చమత్కారముగా నున్నది. వాల్మీకి వ్రాసినాడు "స్వర్గం విరాధేన హి మృత్యురాత్మనః ప్రసహ్య రామేణ యథార్థమీప్సితః నివేదితః కాననచారిణా స్వయం న మే వధః శస్త్రకృతో భవేదితి" రామాయణమును తెనుగున చాలమంది వ్రాసిరి. కొందరు వ్రాయుట కేమి? ఎవరైనను వ్రాయవచ్చును. కథాగతి లక్షణమును వర్ణించి వ్రాయుట నిశిత పరిశీలనాదక్షము, ధీవిశేషముగలవాడు చేయగలిగినది. విరాధవధ విశ్వనాథుని కల్పవృక్షమున విరాధుని శీలలక్షణము ప్రస్ఫుటమైన తత్త్వస్ఫోరకము పూర్వాకృతినందినట్లుగా రాముడు, లక్ష్మణుడు, సీత వీరు ముగ్గురును ఏతద్విరాధవధముతో సంబంధముకలవారు. వారివారి శీలలక్షణములను అచట సముచితముగా చూపబడెను. భాస్కర రామాయణమున నీ ఘట్టము ఇరువది నాలుగు గద్యపద్యములలో ముగిసినది. భాస్కరునకు కథాగతిముఖ్యమైనచో పాత్రముల శీలలక్షణములను స్పష్టముగా దర్శించుటకే లేదు. వాల్మీకి రాముడు విరాధుని గంపినట్లుగా వ్రాసినాడు గనుక భాస్కరుడును వ్రాసెను. అసలు రామాయణము వాల్మీకి స్వయము దర్శించి అది ఫలానా అన్న నిష్కర్షతో వ్రాసినవాడు కాడు భాస్కరుడు.

వసంతపట్ల ఎంతో గౌరవంగా మాట్లాడితే అరమూరకోడు విశ్వం చిరాకుపెట్టేప్పటినుంచీ అతను తన శాయశక్తులా నాటకసంఘ కార్యకలాపాలు నిర్వహించసాగాడు. వసంతకి విశ్వం విషయాలు ఏమైనా చెప్పేద అవకాశం తనకి దొరికినప్పుడు ఇద్దరు విశ్వాన్ని గురించి మాట్లాడుకుంటారు. విశ్వం మీద రంగారావుకి అభిమానం ఏర్పడటానికి ముఖ్య

కారణం అతను తన గానాన్ని ఏ మినహాయింపూ లేకుండా పెంచుకోవటం

రోజులు గడుస్తున్నాయి. నటేశ్వర్రావు అప్పుడప్పుడు వసంతని పలకరిస్తూనే ఉన్నాడు. ఆమె చేత చిత్రాలు తీయిస్తూనే ఉన్నాడు. రిహార్సల్లు అయ్యేసరికి ఒక్కోసారి చీకటిపడితే ఇంటిదాకా వస్తానని తనతో వస్తాడు. ఆమె నిరాకరిస్తూనే ఉంటుంది. ఆ సమయాల్లో ఆమెకి దివ్యం జ్ఞాపకం వస్తాడు. మొదటిసారి దివ్యంతో కలిసి ఇంటికి వచ్చిన దృశ్యం తన జీవితంలో మరపురాదు. తెచ్చిపెట్టుకున్న సంస్కారం కాక వ్యక్తిత్వంలోనే ఉన్న ఆ మాట మంచితనం తన హృదయంలో దివ్యవీణలు మోగిస్తుంది

“నేను కవిని కాను” అన్న దివ్యం మాటలు జ్ఞాపకం వస్తే నవ్వొస్తుంటుంది. ‘కవిగారూ’ అని పిలవకూడదట. అతను కవి కాకపోతే మరెవరు?

“కాస్త కూస్తో చిత్రకళ ఉంటుంది” ఆ విషయం తలపుకొస్తే తన వద్దకి చిత్రం వైపు చూడకుండా ఉండలేదామె.

ఆమె ఒకసారి రిహార్సల్లో ఉండగా ఆ మాటలు జ్ఞాపకం వచ్చాయి. హృదయంలో ఏదో భారం పెల్లుబికింది. ఎంత అణచుకున్నా ఆగలేక పోయింది. పరాపరి ఇంటికి వచ్చి తన చిత్రం ముందు కూర్చుంది.

తన చిత్రం అసంపూర్తిగా వదిలేసి వెళ్లి పోయాడు దివ్యం. కేవలం ఆ చిత్రం పూర్తిచెయ్యటానికైనా అతను తిరిగిరావాలి. వచ్చేతరాడు తన బొమ్మ తయారుచేస్తానని మాట ఇచ్చాడు. మాట తప్పే పెద్దమనిషి కాడు దివ్యం

కన్నెత్తి గ్రుడ్ల తెరుచుకోయి వసంతకి. దివ్యం పెద్దమనిషి, అంతకంటే పెద్దమనిషి ఎవరైనా ఉంటారేమో తన దృష్టికి మాత్రం అతనేం. తన చిత్రం అసంపూర్ణంగా మిగిలిపోతే తన జీవితమూ అంతే ఏమేం సాధించినా ఆ చిత్రం పూర్తికానిదే తన జీవితం సఫలం కాదు.

తను ఇద్దరికీ ఆ చిత్రానికి మధ్య అవినాభావ సంబంధం ఉంది. అందులో తన బాహ్యరూపమే కాక అంతర్ సౌందర్యం ఉంది అని దివ్యని తెలియజేసివచ్చు హృదయం తరంగితమైన తను తనలో కదలికలోని ప్రణయరాగదీప్తుల చిత్రించటానికి దివ్యం ప్రయత్నించాడు. ఆ రంగరేఖల్ని చూసింది వసంత? దివ్యం ఆ అపురూపానికి అనుబంధం అతనేనని దివ్యానికి తెలియకపోవచ్చు. కాని అతని కళా సృష్టిలో, కౌశల్యం ఆ నర్తకిని ఎల్లప్పుడూ చాటుతూనే ఉంటుంది. తన సృష్టిలో అతని హృదయం ప్రతిబింబిస్తుంది. చిత్రంలో దివ్యం హృదయాన్ని తను స్పష్టంగా చూడగలుగుతోంది

ఆ చిత్రం తనది కాదు. రెండు మానవ హృదయాల్లోని రాగోదయ దృశ్యం.

16

అదృష్టవశాత్తూ దివ్యానికి ఒక దినపత్రిక కార్యాలయంలో ఉద్యోగం దొరికింది. జీతం చాలా తక్కువే అయినా దివ్యానికి ఆ ఉద్యోగం నచ్చింది. ఏ ఆఫీసులోనో గుమాస్తాగా చేరటం కంటే తను చదివింది కాస్తో కూస్తో పనికొచ్చే పత్రికా రచయిత పదవిలో ప్రవేశించటం అతనికి ఉత్సాహాన్నిచ్చింది. శ్రద్ధగా పనిచేయసాగాడు. అతని రచనలవల్ల పత్రికకి కూడా కొంచెం ప్రతిష్ఠ లభించసాగింది.

ఉద్యోగం చేస్తూనే ఉన్నా అతను చిత్రకళ అభ్యసించటం మానలేదు. ఆఫీసుకి వెళ్ళేముందు కూడా ఏదో బొమ్మలు వేసుకుంటూ ఉండేవాడు. ఈ అన్ని వ్యవహారాల్లోనూ వసంతని అతను మర్చిపోలేదు. ఆమె జ్ఞాపకం వచ్చినప్పుడల్లా అతని మనసు పరిపరివిధాలపోయేది. ఆమెకి ఉత్తరం రాయాలని అనుకునేవాడు. కాని తీరా రాయటానికి కూర్చునేసరికి ఆ ప్రయత్నం విరమించటం మంచిదనిపించి మానేసేవాడు. ఉత్తరంలో తన విషయం తెలియచేస్తే ఆమెకి కొంత బాధ కలుగుతుందని అతను ఆలోచించకపోలేదు. కాని అవసరంగా ఆమె జ్ఞాపకాలని మర్చిపోవాలనిపించటం మంచిది కాదని అనుకునేవాడు. తను ఇప్పట్లో కలుసుకోలేడు. ఆమెని కలుసుకోటం అంగుళం దూరంలో సాధ్యం కాదు. ఉత్తరం రాసినప్పటికీ ఆమె తన కోసం ఎదురు చూస్తూ ఆరాధించేది తనకి కష్టంగా ఉంటుంది. అదికాక ఉత్తరంలో అన్నీ వివరంగా రాయటం కష్టం. తన మనసులోని బాధ ఆమెకి తెలియచెప్పటం అసాధ్యం. ప్రత్యక్షంగా కలుసుకున్నప్పుడు తనామెని దర్శనం చేసుకోటానికి వీలుగా ఉన్నప్పుడని ఆమె భావోద్రేకం చూడాలని గాఢంగా తనకి అనిపిస్తోంది.

అంతర్వాహిని

«కోహ్లాపూర్‌లో నే. పుట్టింది ఇక్కడే.»

«ఇద్దరికీ బాకే లాక్కుంటాను. సరే, సంబంధం ఏ ఊరిమీటికి?»

«మాఊరే»

«ఎవరూ?»

«ఆయన పేరు వశిష్ఠగారాత్రి»

విశ్వం ముఖంలో చిరునవ్వు లేదు. అతనికి నోట మాటరాలేదు హీనస్వరంతో అడిగాడు

«ఏ వశిష్ఠగారు?»

«వి ఎల్ పాసయి కొత్తగా ప్రాక్టీసు పెట్టి కొత్త కాపురం పెట్టి కూడా ఉండి నువ్వేరికే ఉంటానుకున్నాను తెలుసా?»

విశ్వానికి ఏం జవాబు చెప్పాలో తెలియలేదు.

«ఆ బాలాలు పుద్యుకున్నారా?»

«మావాళ్ళంతా విశ్వమైపోయి రెండు రోజుల్లో పెళ్ళిజరగబోతుంటే ఇంకా నువ్వు తాంబూలాల దగ్గర ఉన్నావా?»

విశ్వం ముఖం పాలిపోయింది. కష్టంగా మాటమాత్రం పెకలించి ఇలా అడిగాడు

«జానకికి ఇష్టమేనా?»

«నీకా అనుమానం ఎందుకు కలిగింది?»

విశ్వం జవాబు చెప్పలేదు. మాటలాడితే ఆ పెళ్ళి ప్రాప్తిని సంపదనిగ్రహిస్తాడేమో. మాటలో మర్యాద, మనసులో పాండిత్యం ఉన్నాయి ఎంతైనా నటుడు. కాని జానకి అతిప్పు వివాహానికి ఏం సుఖపడుతుందో! విశ్వానికి గుండె గతుక్కుమంది ఆ ఆలోచనరాగానే మంచిమొగుణ్ని వెతుకుతుంటే అని భరోసా ఇచ్చాను జానకికి, తన చేతుల్లో ఏకోత్ను ఎంత పొరపాటు చేశాడు! స్థిరపడమని చెప్పేముందు తనతో మాటమాత్రం అంటే, ఓ ఉత్తరం వ్రాసినా చాలు ఇంత అనర్థం జరిగేది కాదు. ఇప్పుడు సమయం మించి పోయింది పరిస్థితి మరి చెయ్యిదాటిపోలేదు. కాని చిక్కులున్నాయి. వశిష్ఠది పల్లెటూరు. మళ్ళీ ఇంకో సంబంధం కుదుర్చుకుంటుంటే తలోమాటా అంటారు. తను అంతదాకా వెళుతున్నాడు. జానకి ఒప్పుకోం టుందా మంగళ! తను మహాదుఃఖపరిస్థితిలో పడి పోయాడు. తెలిసి చెప్పలేదని తిరిగాల నిరాకరించ బంటి తప్పించుకో. ఆమెకే ఎటువంటి గతిపడ బాధకు గురౌనో! జానకి ముఖంకేసి చూశాడు విశ్వం. ఆమెలో ప్రశాంతత తొణికిసలాడుతోంది. జానకి ఎప్పుడూ అలాగే చిరునవ్వుతో కళ్ళగా ఉంటుంది భవిష్యత్తు ఎలా వుంటుందో!

సూరి స్నానాలగదిలోకి వెళ్ళాక విశ్వం జానకి ఒంటరిగానుగా ఒకరు కూర్చున్నారు. ఆమెని చూస్తున్నకొద్దీ తనలో ఏదో విశ్వాసం పెరుగుతోంది

«నీ పెళ్ళికి రమ్మంటూనా జానకీ?»

«నా పెళ్ళికి నేను రావాలని ఉంటేం, లేక పోతే లేదు,» అలా కటువుగా జవాబు చెప్పడం ఆమె కలవాటు లేని విశ్వానికి తెలుసు.

«రావటానికి వీలుంటేనా»

«ఏదైనా పని దొరికిందా?»

«గుంటూరునించి కాన్పూరు ట్రాన్స్‌ఫరు కదూ?»

«కొత్తకీ ఆ ఊరివాళ్ళే మధ్య మర్యాద బలవంతం చేయించుకోవాలని ఉన్నటుందిపాపం» విశ్వం నవ్వు తోలోపల

«ఎలాగైనా నేను రావటానికి వీలుండదు»

«అదేమిటి? పెండ్లిగా మాట్లాడుతున్నావే»

«కాదు జానకీ నిజంగా చెబుతున్నాను నేను వాళ్ళున్నచోటికి రాలేను ఆ రోజులు పోయాయి.»

«ఏమిటేరా నువ్వుమాట్లాడేది?» ఆశ్చర్యంగా అడిగింది జానకి

«పొరపాటు నాదా చేసానని నోటీసిచ్చారు»

అప్రతిభురాలైంది జానకి విశ్వం ముఖంలోకి «నిజమా?» అన్నట్టు ఆశ్చర్యంగా చూసింది

«అవును. జానకీ,» అన్నాడు విశ్వం

«అటువంటి దుర్బుద్ధి ఎందుకు పుట్టింది?»

విశ్వం పరిస్థితులు చెప్పాడు. వసంతనితను వివాహమాడక తప్పదనికూడా చెప్పాడు.

«ఏ గోత్రం అడిగావు?» అందామె.

«ఏం చెయ్యను?»

«ఏం చెయ్యలేకపోతే చావా పేదా తప్పని మాటు ఖరా నీ ప్రయోజకత్వం?»

ఇంతఘాటుగా జానకి ఏ విషయంలోనూ ఏ సందర్భంలోనూ తనతో అనలేదు.

విశ్వం సమాధానం చెప్పలేకపోయాడు.

«మున్నెందుకే ఏం చేసేవాడివి?»

«మీరయితే అలా ఎప్పటికి చేసేవాళ్ళుకాదు. ధర్మంకోసం ఒకటి చేసినా ఇంటికి బుద్ధి చెప్పి

కని వచ్చి కాళ్ళమీద పడేవాణ్ణి. ఘనకార్యం చేశావులే" అంటావు.

జానకి ఇంత తీవ్రంగా విమర్శిస్తుందనుకోలేదు. అతడేమీ అనలేకపోయాడు.

"నువ్వు కొంచెం మనిషివి కావా" అంది జానకి.

"ఆలోచించే చేశాను" అన్నాడతను.

"ఏం లాభం..!"

"ఇప్పుడేం చెయ్యమంటావు నన్ను ?"

"మా తండ్రి తప్పుచేశాడనుకో నువ్వుకూడా అలాంటి తప్పుచేస్తే నీ గొప్పతనమేముంది ! పొరపాటుచేశాడని ఊరూపేరూ కొంగుకి కావా. ఆయన మనసు ఎందుకు క్షోభ పెడతావు! ఇంతలో నీ వ్యక్తిత్వానికీ, ఆడదానికీ ఏం తప్పలేదనుకో ఏం ఏమంటావు!"

విశ్వం జానకివైపు కళ్లార్పకుండా చూశాడు. ఈ పలుకే ఎవరైనా ఇవ్వగలరు అసలు తనకే అలా చెప్పాలని తట్టలేదు కాని జానకి అలా ప్రోత్సాహం ఇవ్వటంలో ఏదో మహత్తర శక్తి ఉంది హృదయంలో ఏదో అస్పష్టమైన బాధ కలిగిందతనికి. ఏదో ఆవేదన తనకి విశ్రాంతి లేకుండా చేస్తోంది జానకి తనకున్న అసహజమైన దేదో అడ్డుపడ్డది. దానికి తనేకాదు పరిస్థితులకి కూడా బాధ్యత లేదు!

"సరే జానకీ" అన్నాడు.

"నువ్వు మంచివాడివే నాకు తెలుసు" ఆమె అలాఅనటంలో ఏదో అనునయం ఉంది జానకి తన కంటే చాలా చిన్నది అయినా ఆమెలో ఉన్న శక్తి ఏదో తనని శాసిస్తోంది.

ఆ సాయంత్రం బజారుకువెళ్లి వెండిగిన్నెలూ, పట్టుబట్టలూ, చీరలూ, ధోవతులూ, నగలూ కావలసిన వన్నీ తెచ్చుకున్నారు. ఇంటికి తిరిగివచ్చేముందు విశ్వం అన్నాడు

"మ్యూజిక్ భవనంలో చిత్రకళాప్రదర్శనం ఉంది. దగ్గిరే, చూసివెళదాం రండి"

"నేను ఈ వస్తువులన్నీ ఇంటిదగ్గిర పడేసివస్తాను. మీరక్కడ ఉండండి." అని కారీ బండిలో వస్తువులన్నీ వేసుకుని ఇంటికెళ్లాడు.

జానకి, విశ్వం ప్రదర్శనశాలవైపు నడిచారు.

* * *

చిత్రకళాప్రదర్శనశాలలో చిత్రాలన్నీ వరసగా చూస్తూ ఒకచోటికి వచ్చి అలాగే నిలబడిపోయింది ఒక అమ్మాయి. అక్కడ రెండు పెద్దపెద్ద బొమ్మలు ఉన్నాయి

ఒకటి "సౌందర్యం"

రెండోది "తోటలో, కోకిల్లా"

అవి వేసిన చిత్రకారుడు విశ్వం.

వాటిదగ్గిర నుంచుని చూస్తూన్న అమ్మాయి వసంత

'తోటలో, కోకిల' చిత్రం చూడగానే ఆమె స్మృతి పథంలో విశ్వం మెదిలాడు పేరు చూసింది అప్పుడు ఆమె పెదవులమీద చిరునవ్వు తాండవించింది. కళ్లలో ఆనంద బాష్పాలు నిండాయి. అదేపనిగా ఆ బొమ్మ చూస్తోందామె. చూసున్న కొద్దీ తనకి నవ్వొస్తోంది ఆ తోటలో భాగ్యం లేదు ఆ కోకిల్లో ధైర్యం లేదు పరిగెత్తుకుపోయే కోకిలని పట్టుకుని పట్టుకోబట్టింది తోటలో. ఆ చిత్రం అర్థమయినట్లు పసిగట్టింది వసంత ఆ చిత్రం ప్రధానోద్దేశం జాలి కలగచెయ్యటం. అందరూ దాన్ని తెగ మెచ్చుకోటం ఆమె చూస్తోంది. కాని ఆ చిత్రంచూస్తే తనకి జాలివెయ్యదు నవ్వొస్తోంది.

రెండోచిత్రం "సౌందర్యం" అను యువతులు దృశ్యాలూ కలగాపులగంగా చిత్రించబడ్డాయి ఎర్ర చిలకల్నా, ఎంపెరూపులూ, నీలమేఘాలూ, గాలివానా, తెలిమబ్బులూ, పంటచేలూ మంచుతెరలూ, రాలే ఆకులూ అన్నీ ఒక క్రమంలో కాకుండా చిందర వందరగా చిత్రించబడ్డాయి సర్వత్రా సౌందర్య దర్శనమే జీవిత పరమావధి అని చిత్రం సందేశం వసంత సమ్మోహితురాలై ఆ దృశ్యం అలాగే కన్నార్పకుండా చూడసాగింది.

"అమ్మకానికి" అని ఆ రెండు చిత్రాలకీ కాగితాలు తగిలించి ఉన్నాయి. రెండూ కలిసి వెయ్యి రూపాయలు.

"ఈ రెండు చిత్రాలూ నాకు కావాలండీ!" అంది వసంత ప్రదర్శనశాల నిర్వాహకులతో.

"అలాగేనండి. కాని ప్రదర్శనానంతరమే అవి మీకు పంపగలము."

"ప్రదర్శన ఎప్పటివరకూ ఉంటుంది."

"ఇవాళతో ఆఖరు. రేపు మీరు పంపకం" వసంత ఆలోచించింది. ఆ బొమ్మలు తనతో తీసుకు పోవాలని ఆమెకి ఉంది. వాళ్లు పంపేటట్టయితే తన అడ్రసు ఇవ్వాలి. అడ్రస్ ఇస్తే విశ్వానికి తెలిసి పోతుంది. బతిమాలుతున్నట్టు అంది "చూడండీ, ప్రదర్శన ఇంచుమించు ఎలాగో అయిపోయింది. మూసివేస్తుంది. ఇంక ఎక్కువసేపుండదుగాని ఇవి ప్యాక్ చేసి జాగ్రత్తగా పంపిస్తాను. ఇవి నాకు ఇప్పుడు తీసికెళ్ళటానికి కష్టమే. వీలవుతుంది మీరు తిరవాతగాని పంపటానికి వీలేదంటే కొనటానికి నాకు ఇబ్బందిగా ఉంటుంది. ఏమంటారు?"

నిర్వాహకులకి ఆ బేరం పోగొట్టటం ఇష్టం లేదు. అసలు కొనేవాళ్ళే తక్కువ. అందులో అంత డబ్బుపెట్టి కొనే కళాపోషకులు మరీ అరుదు. చిత్రకారుడు పంపిస్తానని వాళ్ళే 'సరే' అన్నారు.

"ఈ డబ్బు అడ్వాన్సుకి పనికొస్తుందండీ"

"అవును మీ పేరేం రాయమన్నారు?"

"కళ"

వసంత డబ్బిచ్చింది, రసీదు తీసుకుంది

"వారి అడ్రస్ చెబుతారా?" అందామె.

అడ్రస్ రాసిచ్చారు.

వసంత చిత్రాలు బండిలో పెట్టించుకుని వెళ్ళిపోయింది. విశ్వం ఈ విషయం తెలిసి ఏమనుకుంటాడో! ఎంత సంతోషిస్తాడో! అప్పుడాయన ముఖంలోని ఆనందం చూడాలనిపిస్తోంది తనకి!

బండి వెళ్తోంది స్టేషన్‌కి

యథాలాపంగా రోడ్డువైపు చూసిన వసంత ఉలిక్కిపడింది. ముళ్ళపూడి విశ్వమే. సందేహం లేదు. పక్కన ఎవరు? ఆమె తెల్లబోయింది. క్రమంగా వాళ్ళు దగ్గరౌతున్నారు.

ఇద్దరూ ఏవో మాట్లాడుతూ నవ్వుతూ నడుస్తున్నారు.

విశ్వం పెళ్ళిచేసుకున్నాడా!

తను భూమిలోకి కుంగిపోతున్నట్టనిపించింది వసంతకి.

బండి వాళ్ళిద్దరినీ దాటిపోయింది.

విశ్వం తనని చూడలేదు. చూస్తే ఏం చేసేవాడో! వసంత ఉత్సాహమంతా దిగజారిపోయింది.

బండి క్రమక్రమంగా దూరమైంది.

విశ్వం, జానకీ ప్రదర్శనశాలకొచ్చారు

అతను వచ్చీరాగానే నిర్వాహకులు జరిగిన విషయం చెప్పారు.

వెయ్యి రూపాయలు!

ఆమె ఎవరో కళట!

ఆ బొమ్మలు అంతఖరీదు పెట్టి ఎవరూ కొంటారని తను అనుకోలేదు. విశ్వం తన చెవుల్ని తనే నమ్మలేకపోయాడు

వెయ్యిరూపాయలు సంపాదించటంవల్ల విశ్వానికి మహోత్సాహం కలిగింది. ఇక వసంతని తను వివాహం చేసుకోటానికి అభ్యంతరం ఏమీ ఉండదు

ఆ మర్నాడు విశ్వం కోనపల్లి ప్రయాణమై వెళ్ళాడు. అక్కడ నాన్నకి కబురంతా చెప్పుకున్నాడు. వెంకట్రామయ్యగారు కూడా అక్కడే ఉన్నారు

"మనవాళ్ళొట్టి వెధవాయిలోయ్" అన్నాడు ఆయన గిరీశంగారి ఫక్కీలో

రంగనాథంగారు మనస్ఫూర్తిగా నవ్వారు. పెళ్లి బాజాలు మోగుతున్నాయి.

ఊళ్ళో జనం అంతా వెంకట్రామయ్యగారి ఇంటి ముందే ఉన్నారు. అక్కడ పార్టీ గొడవలు లేకుండా అందరూ వచ్చి కులాసాగా కబుర్లు చెప్పుకోటం చూసి విశ్వం మూర్తివైపు చూసి ఆశ్చర్యంగా నవ్వాడు. మూర్తి హాయిగా నవ్వాడు.

విశ్వాన్ని అక్కడ చూడటం వసంతేశ్వరరావుకి కొంచెం కష్టంగానే ఉంది. అయితే విశ్వం జరిగింది మర్చిపోయి వసంతేశ్వరరావుని హృదయపూర్వకంగా అభినందించి స్వాగతం చెప్పటంవల్ల అతను విశ్వం ఉనికిని అంతగా పట్టించుకోలేదు

ముహూర్తం జరిగిపోయింది. పండితుడొకరు శ్లోకం శ్రావ్యంగా చదువుతున్నాడు.

జానక్యాః కమలామలాంజలిపుటే యాః
పద్మరాగాయితాః
న్యస్తా రాఘవమస్తకే చ విలసత్కుంద
ప్రసూనాయితాః
స్రస్తాః శ్యామలకాయకాంతికలితా యా ఇంద్ర
నీలాయితాః
ముక్తాస్తాః శుభదా భవంతు భవతాం శ్రీరామ
వైవాహికాః

ఏదో పవిత్రత ఆవరించింది వివాహమంటపాన్ని. తన్మయత్వంతో విన్నాడు శ్లోకపఠనాన్ని విశ్వం. ఈరోజునుంచీ జానకి తన భార్య. ఆమెకి పెళ్ళయింది. భర్తే సర్వస్వంగా ఆమె జీవిస్తుంది. తను ఆమెతో ఇదివరకు తీసుకున్నంతగా చనువు తీసుకోలేడు. పవిత్రంగా ప్రేమించినంతగా, ఇంకా ఎక్కువగా కూడా తను జానకిని ప్రేమించగలడు. ఆమె అంటే ఏదో అనిర్వచనీయమైన అభిమానం తనకి. జానకి సుఖంకోసం తనేమైనా ఇవ్వగలడు. ఆమె కష్టంలో ఉంటే తనకుండే ఎదో మలిచినట్లుంటుంది సహజసౌందర్యం ఆమె ధీర అవుతుందని తెలిసినట్లుగాను ఆలాగే అనిపించింది అతను అస్పష్టంగాను పట్ల అస్పష్టంగానూ.

కాని జానకి జీవితం పూలబాట కాదేమో. ఆమె కష్టించి సాధించుకోవలసిన జీవితం. ఆమెలో శక్తి ఉంది.

జానకిలో ప్రశాంతత ఉంది. అందుకే ఆమె ఒక ప్రభంజనం కాగలదు, అవసరమైతే. వసంత! మూర్తీభవించిన అమాయకత్వం. ఆమెలో అందరికీ అంత అమాయకత్వం కనిపిస్తుందో లేదో కాని తనకలా అనిపిస్తుంది.

సంభావనకి వచ్చిన ద్విజులు వేదం చదువుతున్నారు. ఆ సంగీతం వింటూ అలాగే కూర్చున్నాడు విశ్వం.

అక్షింతలు జల్లుతున్నారు.

జానకితలపై శుభాక్షతలు చల్లుతుంటే ఏదో దివ్యానందం కలిగింది విశ్వానికి. మనసులోనే ఆశీర్వదించాడు ఆమెకళ్ళలో చిరునవ్వు వచ్చింది.

“నువ్వు మంచివాడివి బావా” అని జానకి అన్నట్టనిపించి అతనికళ్ళు చెమ్మగిలాయి.

తను నిజంగా మంచివాడైనా కాకపోయినా జానకి అలా అన్నప్పుడు తను పూర్తిగా మంచివాడై పోవాలనిపిస్తుంది. ప్రతిమనిషిలో కొద్దోగొప్పో మంచీ చెడు రెండూ ఉంటాయి. మనిషిలోని మంచితనాన్ని కొంచెం పెంపొందింపచేసే మరికొందరు చెడును తెచ్చేవాళ్ళుగా. జానకి అందరిలో మంచినే చూస్తుంది. తిట్టాలనుకున్న విశ్వానికి ఎంతో మనశ్శాంతి నిచ్చే భావం కలిగింది. ఒకవ్యక్తి జీవితాన్ని తీర్చిదిద్దే అవకాశం జానకికి లభించింది. అందుకు ఆమెకి తగిన సామర్థ్యాలున్నాయి. పరిపరివిధాల విషయాలు తను చీదరించుకుని ఊరుకుంటాడు కాని జానకి పద్ధతి వేరు. ఎవరినిగానీ ఆమె చీదరించుకోవటం తనెప్పుడు చూడలేదు, అలాంటి అవమానము అసంతృప్తి తనని బాధించినట్లు ఆమెని బాధించవు కాబోలు.

17

ఆకాశంలోకి శూన్యంగా చూస్తూ నిలబడ్డది వసంత. ఆమె మనసులో కారుమేఘాలు తిరిగిపోయాయి. నిర్లక్ష్యంగా వీచిన జట్టు గాలి కురులతో ఆడింది.

అకస్మాత్తుగా ఆమెలో ఏదో మార్పు కలిగింది. ఆమె కళ్ళలోకి ఏదో వెలుగువచ్చింది. ఆమె పెదవులపై చిరునవ్వు వెన్నెల విరిసింది. ఒకసారి ఒక భావానికి స్పందించిన హృదయం మళ్ళీ మళ్ళీ అదే భావానికి స్పందించినా అందులో కొత్తదనమేమీ లేదు. ఆ అనుభూతిలోని ఆనందం, తన్మయత్వం మళ్ళీ మళ్ళీ అది కావాలని ఆగ్రహం చూపటం మానవ స్వభావమే, కాని అది జరక్కపోవటం.

ఒకసారి చూసిన దృశ్యం మళ్ళీ చూడాలనిపించవచ్చు. కాని ఆ మొదటి అనుభవమే చిరస్మరణీయం.

ఈ మాత్రం విషయం తెలుసుకోలేక తనెంత మథనపడ్డది!

జ్ఞాపకాలలోని మాధుర్యం కంటె అదే అనుభవం మళ్ళీ మళ్ళీ అనుభవించటంలోని మాధుర్యం ఎక్కువ కాదు విశ్వం, తను మాట్లాడుకున్న సన్నివేశాలు ఎన్నో, అవన్నీ మధుర క్షణాలు, మధుర ఘట్టాలు. ఒక జీవితకాలం అంతా వాటిని జ్ఞాపకం చేసుకుంటూ గడిపివేయవచ్చు మహదానందంగా.

తలుపు చప్పుడు విని తిరిగి చూసింది వసంత. తన కళ్ళని తనే నమ్మలేకపోయింది. విశ్వం!

“వసంతా!”

“మీరా!”

“నేనే వసంతా” ఆప్యాయంగా అన్నాడు విశ్వం.

వసంత కన్నీరు తుడుచుకుంది. విశ్వం అది చూసి చలించాడు.

“ఏడుస్తున్నావా వసంతా?”

“లేదు” అంది ఆమె గాద్గదికంగా. ఆలోచనలో ఆమె గమనించలేదు. తను ఆలోచిస్తున్నంత

చెక్కిళ్ళ కన్నీరు కారింది కాబోలు. విశ్వంలాగానే అది విజృంభించింది.

"నవ్వు వస్తుందా వసంతా" అన్నాడు విశ్వం.

వసంతకి కోపం రాలేదు. ఆమె ఏమీ అనక పోయేసరికి ఆమె కోపం తగ్గలేదనుకున్నాడు విశ్వం.

"ఎన్నాళ్ళనించో నీతో మనసు విప్పి చెప్పుకుందామనుకుంటున్నాను"

అందుకేనా విశ్వం వచ్చింది!

"ఎందుకూ?" అంది ప్రయత్నించి ఆమె.

"ఆరాత్రి అలా తొందర పడ్డందుకు ఇన్నాళ్ళనించీ అనుమానంగా వాయిదా వేసినందుకూ"

"ఇన్నాళ్లూ ఎక్కడ ఉన్నారు?"

"విజయవాడలో కొన్ని చిక్కుల్లో పడ్డాను. ఇప్పుడు పరవాలేదనుకో"

"సుఖంగా ఉన్నారా?"

"ఓ, నీకో మంచి సంగతి చెప్పమన్నారా?"

తనకి తెలుసు అసలు సంగతేదో! వసంత ముభావంగా ఊరుకుంది.

"మళ్ళీ ఊహించవంతే! అవును."

బొమ్మల ఖరీదు అంత వుంటుందని తను చెప్పేదీ అనుకోలేదు.

"చెప్పండి" అందామె మత్తు సరిగా

ఆమె ఎందుకో నిరుత్సాహంగా ఉంది! తను ఇప్పుడా విషయం చెబితే ఆశించినంత మాధుర్యం అందులో ఉండదు. వసంత ఎందుకిలా ఉందో!

"పోనీ, తరవాత చెబుతాలే"

"మీ ఇష్టం"

విశ్వం గడియారం చూశాడు. తను పూర్తి చెయ్యని నగ్నబొమ్మ ఇంకా అలాగే డ్రాయింగ్ స్టాండ్ మీద ఉంది. అతని హృదయంలో చెయ్యి పెట్టి కలచినట్టయింది.

"వసంతా, నన్ను బొమ్మ పూర్తిచెయ్యనిస్తావు కదూ?"

వసంత కళ్లలో నీళ్లు తిరిగాయి. అసంపూర్ణ రాగోదయ చిత్రం . చివరిదాకా అసంపూర్తిగా మిగిలిపోయే జీవితం.

ఆమె సమాధానం కోసం ఎదురుచూడకుండానే విశ్వం ఆ చిత్రం దగ్గిరికెళ్ళి తదేకంగా చూడసాగాడు.

ఆనాటి రాత్రి జరిగిన ఘట్టం స్మృతిపథంలో మెరిసింది. దగ్గర కిటికీలోంచి బయటికి చూశాడు. తరవాత అలా చూసినందుకు అతను కొంచెం నవ్వుకున్నాడు.

ఇక వసంత తనదవుతుంది. తనకేం భయం! ఆమె కోసం తను అన్నీ త్యాగం చేయబోతున్నాడు జీవితంలో తిరుగులేని మంచిపనిచేసి ఘనంగా తలెత్తుకు తిరగబోతున్నాడు

"అన్నట్టు, వసంతా, నీకోసమే ఓ వెయ్యి రూపాయలు సంపాదించాను తెలుసా?"

అంటూ విశ్వం అక్కడ వరసకి తిప్పివున్న చిత్రాలు ముందుకు తిప్పి చూసి విభ్రాంతిపోయాడు

వసంతకి నవ్వొచ్చింది. కాని ఆపుకుంది.

"ఇవి నీకెక్కడివి?"

"కొన్నాను."

"కొన్నావా? ఎక్కడ?" ఆశ్చర్యంగా ఆమె వైపు చూశాడు విశ్వం.

"చిత్రకళా ప్రదర్శనశాలలో"

తెల్లబోయాడు విశ్వం.

"అయితే నువ్వేనా? లేకపోతే నా బొమ్మలు వెయ్యిరూపాయలిచ్చి కొనేదెవరులే."

ఆమాటలకి చివుక్కుమంది వసంత మనసు. ఆ బొమ్మలు తను అలా ఎదురుగా ఎందుకు పెట్టింది!

"కాని నీకింత డబ్బెక్కడిది?"

"సంపాదించాను"

"ఎలా?"

"సినిమాల్లో వేషం వేస్తున్నాను"

ఆమెవైపు ఆశ్చర్యంగా చూశాడు విశ్వం

"సినిమాలోనా! ఎప్పటినుంచీ! నాకు తెలియదే!"

"ఇంకా మొదలెట్టలేదు. మొన్ననే బుక్ అయాను. త్వరలో మద్రాసు వెళ్లాలి"

"అయితే నేను కొన్నాళ్ళాగితే చిక్కనివి కొనవన్నమాట."

ఆ మాటలకి అతనివైపు ఆశ్చర్యంగా చూసిం దామె.

"అంటే?"

"మద్రాస్ వెళ్ళిపోతున్నావనిగా"

"ఊఁ" అంది వసంత ముభావంగా.

"విజయవాడ వచ్చినదానివి ప్రదర్శనశాలలో నా అడ్రస్ తీసుకుని నా దగ్గరికొచ్చి పోకూడదూ?"

"నా కాలంతా ఇంటిలో బయట్రేదాను. అయితే మీరు ఎవరితోనో కలిసి వస్తుంటే దారిలో కనిపించారు. పలకరిస్తే బాగుండదని వొచ్చేశాను"

"మమ్మల్ని చూశావా?" అని ఆశ్చర్యంగా అడిగాడు అతను "నేను చూడలేదే!"

"ఏమో లేదో సరదాగా మాట్లాడుకుంటూ వస్తు న్నారు. ఆమె ఎవరు?"

కుతూహలంగా అతనివైపు చూసిందామె.

"మా మేనమామకూతురు. నాకు చిన్నప్పుడే పెళ్ళయింది"

"చిన్నప్పుడా?"

"అవును పెళ్ళిగాడు కదలో తెలుసా? మన సత్సంప్రదాయం"

అత్యంత ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవిచేసి చూసింది వసంత!

"అలాగా!" అందామె ఏదో పరువు తీసి పోయినట్టయింది ఆమెకి.

నాకి విశాలాంధ్రప్రదర్శనశాలలో తను వొచ్చిన పని జ్ఞాపకం వొచ్చిందతనికి ఉత్సాహంగా పెదవివిరిచాడు కాని అంతలోనే అతనికి తలాంటి సందేహం కలిగింది. ఇన్నాళ్ళు తను మాట్లాడకుండా దాచుకుని ఇప్పుడు దాపరికం చెబితే ఆమె ఏమనుకుంటుందో ఇప్పుడు వసంత సినిమాకని అనబోతోంది. తను అది తెలుసుకుని పెళ్ళిచేసుకోవాలని సిద్ధపడుతున్నాడను కుంటుందేమో. అదికాక సినిమాలో ఆమె చేసిన వ్యాఖ్యానం తన కిష్టం ఉండదు ఆమె అందుకు ఇష్ట పడుతుందా? తనువచ్చిన సమయంలో రాలేదు అలస్యం జరిగిపోయింది. ఇప్పుడు తన మంచి పనిని వసంత అర్థం చేసుకునే స్థితిలో లేదు. పైపెచ్చు వ్యాఖ్యానం అంటగట్టవచ్చు

అతని ముఖంలో ఆలోచనం స్పష్టంగా కనిపిం చింది. కొంచెంసేపటికి కూడా చూడాని లేదు

"నీకు సినిమాలో అవకాశం ఎలా దొరికింది?"

"పరిశ్రాస్తు చెప్పాను. డైరక్టర్ గారు విజయ వాడలో మకాంచేసి ఇంటర్వ్యూలు ఆక్కడికి రమ్మంటే వెళ్ళాను. వెంటనే టెస్ట్ చేసుకొని అడ్వాన్స్ కూడా ఇచ్చారు."

సినిమాలో నటించటం విశ్వానికి ఇష్టంలేదని వసం తకి తెలుసు కాని తిరిగి చెప్పింది. విశ్వం వాస తెలియజ కప్పుడు ఆ పనిచేసింది.

విశ్వం ఒక్క మాటంటే తను మానేస్తుంది!
కాని కాని అయినా!

వసంత ఏదో ఆలోచిస్తోంది.

"మద్రాసు ఎప్పుడు వెళతావు?"

"రేపే వెళదామనుకున్నాను"

వసంత ఆగింది విశ్వం ఇంకేమీ అనలేదు. ఆమెలో ఏదో నిరాశాభావం కలిగింది తను అందని ప్రాకారానికి ఎగబాకతోంది

"ఒంటరిగా వెళ్ళటం భయంగా ఉంటేనే మీరు కూడా వొస్తే ధైర్యంగా ఉంటుంది"

విజయవాడనుంచి బయలుదేరి వెళ్ళేటప్పుడూ ఇలాగే తను వొస్తే ధైర్యంగా ఉంటుందని వసంత అనటం అతని స్మృతిపథంలో మెదిలింది.

"సరే" అన్నాడు బరువుగా

18

మద్రాస్ మెయిల్ చీకట్లో చిమ్ముకుంటూ పరి గెడుతోంది. రిజర్వ్ చేసిన మొదటి తరగతి పెట్టెలో వసంత, విశ్వం కూర్చుని ఉన్నారు. రివ్వు రివ్వున గాలి వీస్తోంది. కిటికీలోంచి విశ్వం బయటికి చూస్తున్నాడు. గాఢాంధకారంగా ఉంది "చీకట్లో ఒంటరితనం భయం వేస్తుంది ఎందుకో" అనుకున్నాడు విశ్వం తనకి చిన్నప్పుడు దయ్యం భయం లేదు కాని ఆ చీకట్లో తనకే తను చూసుకోలేదు, తిరిగి ఏదో మాయమైపోతున్నట్టు అనుభూతి కలుగుతుంది సముద్రపు ఒడ్డున ఒంటరిగా నుంచుంటే ఆ అటుపోటులతో సముద్రం భీభత్సంగా ఉన్నప్పుడు ప్రకృతిలో పరమాణువులా తాను అదృశ్యమైపోతున్నట్టు అనిపిస్తుంది. ఆ సమయంలో ఒంటరితనం మరీదుర్భరం.

అయితే ఈ ఒంటరితన మనేది తనకో జబ్బులా ఉంది. పట్టణం నడిమధ్యన పట్టపగలు నడివీధుల్లో జనసందోహంలో ఉన్నప్పుడూ తను ఒంటరిగాడినట్టు అనిపిస్తుంది ఒక్కొక్కసారి తింటున్నా తేరా అనుకుంటాడు తన మనసెప్పుడూ ఆలోచనలతో నిండి ఉంటుంది. ఆలోచించటం తనకో గ్రహబాధ్యత కాని ఎలా? మనిషి ఆలోచించకుండా ఎలా ఉండగలడు? ఎవర్ని అడిగినా రాని కొలిక్కి దగ్గరి సమస్య చెప్పి ప్రతిదాన్ని తనకి ప్రతిదీ ఆలోచనాంశంగా కనిపిస్తోంది

విశ్వం జేబులోంచి సిగరెట్ తీసి వెలిగించాడు.

"ఇదెప్పటినించి?" అంది వసంత

"ఈమధ్య ఒంటరితనం బాగా అలవాటయి నప్పటినించీ"

పొగ గుప్పున వొదిలాడు.

వసంత దగ్గింది.

"నీకు పడదు కాబోలు"

"పరవాలేదు" అంటూనే వసంత మళ్ళీ దగ్గింది.

విశ్వం సిగరెట్ బయటికి విసిరేశాడు. అతను మళ్ళీ ఆలోచనలో పడ్డాడు.

కాని కొన్ని కొన్ని విషయాల్ని గురించి ఆలోచించినకొద్దీ బుర్ర వేడెక్కుతుంది. సమాధానం సరైంది రాదు. ఎవరో ఊహాగానం చేసి ఒక థియరీ తయారు చేస్తారు. అందులో కొంత వితండ వాదం ఉంటుంది

ఒక్కొక్కసారి హృదయంలో ఏదో అస్పష్టమైన బాధగా ఉంటుంది. కారణం తెలియదు. ఒక్కొక్కసారి మనసుని పరిశీలించుకుంటుంటే ఆ బాధ మరీ ఎక్కువగా ఉంటుంది. ఏవో పేర్లు పెట్టొచ్చు ఇటువంటి భావాలకి. కాని అదంత ముఖ్యం కాదు. ఒక పసిపాపని చూస్తే అనిర్వచనీయమైన ఆనందం కలుగుతుంది. ఆ పాప ఒక్కొక్కసారి నవ్వితే ఏవో లోకాల్లో విహరిస్తున్నట్టుంటుంది. ఎందుకు?

కొంతకాలం చిత్రకళ అభ్యాసం చేస్తున్నప్పుడు ఉత్సాహంగా ఉండేది. రాను రాను ఏదో వెలితిగా ఉండేది తనకి. విద్యార్థులు 'షేప్' అనే బొమ్మలు వేశాడు. వేస్తున్నంతసేపూ ఏదో అసంతృప్తి తనకి ఉంటూనే ఉంది. సృజనశక్తి ఉపయోగించటంలో ఆనందం ఉంది. కాని అలౌకికానందం లేదు.

కాని ఆ అలౌకికానందం తను ఎన్నోసార్లు అనుభవించాడు.

ఒక్క మాటలో.

ఒక్క చూపులో

ఒక్క స్పర్శలో

మనసులో దిగులుగా ఉన్నప్పుడు హృదయం ఆక్రోశించటం స్వాభావికమే. మనస్సు రంజిల్లినప్పుడల్లా హృదయం రంజిల్లదు

విశ్వం వసంతవైపు చూశాడు. ఆమె కళ్ళలో ఏవో ఆలోచనలు కదులుతున్నాయి.

"సినిమాలో బాగా పేరొస్తే ఏం చేస్తావు వసంతా?"

ఆమె ఏమీ సమాధానం చెప్పలేదు. తెలివిగా తప్పించుకుంది

"బొమ్మలేయ్యటంలో మీకు బాగా పేరొస్తే ఏం చేస్తారు?"

ఏం చేస్తాడు తను? ఏమీ సమాధానం తోచదేం? నిన్న వేసిన బొమ్మ ఇవాళ పాతబడుతుంది. మళ్ళీ కొత్తది వస్తే దాని అందం ఎంత గొప్పదైనా చూసిందే చూస్తుంటే విసుగు పుడుతుంది. జీవిత పర్యంతం అలా నిత్యనూతనత్వం అన్వేషిస్తూనే ఉండాలి. కాని అన్వేషించి దేనికి? ఆ సృజనాత్మక వినియోగంలో ఆనందం ఉంది. కాని అంతేనా? నలుగురూ మెచ్చుకుంటారు. కీర్తి ప్రతిష్ఠలు వస్తాయి. వస్తే? ఇంకా రావాలని ఉంటుంది. దానికోసం తాపత్రయం. అందర్నీ మించాలని కోరిక. అసంతృప్తి... అసూయ బాగా. ఆగిపోని విచారం. 'నిన్న' గొప్పగా ఎత్తేసినవాణ్ణి 'ఇవాళ' కిందికి లాగేస్తుంది. ఈ రోజు వెలిగేవ్యక్తి రేపు చీకటిలోకి పోవొచ్చు. ఏమిటీ గొప్పతనమూ, కీర్తి ప్రతిష్ఠలూ! తాత్కాలికంగా మనసుని రంజింపచేస్తాయి. అంతే! ఇంకా ఇంకా కావాలని మనసు ఆక్రోశిస్తుంది

తన జీవితం గడచిన సంవత్సరంలో పొందిన మార్పులు జ్ఞాపకం చేసుకున్నాడు విశ్వం

చెయ్యాలనుకున్న మంచిపని చెయ్యలేకపోయాడు. కాని కొన్ని విశిష్టమైన అనుభూతుల్ని పొందాడు.

అంతర్వాహిని

కొందరు వ్యక్తుల్ని సరిగా అర్థం చేసుకున్నాడు— కనీసం వారి దృక్పథం అర్థం చేసుకున్నాడు.

ఆలోచనతో అతని మనసు కలుక్కుమంది.

"తల తిమ్మిరిగా ఉంది" అన్నాడు.

"అలా చల్లగాలిలో తలపెట్టుకుంటే ఉండడా మరి. ఆ అద్దం తీసెయ్యండి" అంది వసంత

"తిరిగి వచ్చేటప్పుడు నాకిలా పలకరిస్తూ వాళ్లుండరు కాబోలు" అన్నాడు. అతని స్వరంలో ఏదో వేదన ఉంది. వసంత అతనివైపు కొంచెం జాలిగా చూసింది.

"మీకు శ్రమ ఇస్తున్నాను"

"నాకు చాలా హాయిగా ఉంది" అన్నాడు విశ్వం. వసంత ఊరుకుంది.

ఒక్కొక్కరే తనకి దూరమైపోతున్నారు

పద్మ, జానకి, వసంత.

వసంతని తను ఉద్ధరించాలనుకున్నాడు!

ఏమిటి తను ఉద్ధరించేది! అకస్మాత్తుగా అతనికి జానకిమాటలు జ్ఞాపకొచ్చాయి

"మనుష్యు లెవరూ ఒకర్ని ఉద్ధరించేదేమిటి లే బావా!"

ఎంత సత్యముంది జానకిమాటల్లో. పిచ్చివాడు తను. ఇప్పుడు తెలుసుకుంటున్నాడు. ఆమె దగ్గరలో ఆలోచనలో తనకంటె ముందుందేమో. అయినా జీవితాన్ని కాచి వడపోసినట్లు మాట్లాడింది!

వసంత తనవారి తను చూసుకుంటోంది

తనుకూడా ఉంటే ఆమెకి ధైర్యంగా ఉంటుం దట.

ఇక ఆ మాటకూడా మనసు అనదు

విశ్వం హృదయంలో ఏదో వేదనగా ఉంది. వసంతకి తను కావాలో అక్కర్లేదో, కాని తను పోయే ముందు ఒక్కమాట అంటే తనకోసం అన్నీ వదులుకుంటుందేమో. కాని ఇంకా తనకేదో అడ్డువస్తోంది.

"మనుష్యులెవరికే నాకు తెలిసినంతలో వసంతా" అని తను అనగలిగితే! కాని కాని ఎలా? తనని ఉద్ధరించమని ఎలా అడగగలడు వసంతని? వసంతని మనసారా కోరి వొదిలిపెట్టి తను వొదిలెయ్యాలి. అర్ధరాత్రి నిమిషాలు లెక్కపెట్టుకుంటూ రాత్రి మెల్లిగా ఆలోచిస్తూ కలతపెట్టుకుని ఆశపడుతూ ప్రయాణం చెయ్యాలి హృదయం ప్రఫుల్లం చేసే చిరునవ్వుకూడా తనకి కరువౌతుంది తిరిగి ఇంత దూరము తను ఒంటరిగా రావాలి

తనకి అధైర్యం కలుగుతోంది తను ఒంటరివాడై పోతున్నాడు. వసంత తనకి దక్కకుండా పోతోంది ఈ ఊహరాగానే నిస్పృహతో నిట్టూర్చాడు విశ్వం

"నేను తిరిగి ఇంతదూరమూ ఒంటరిగా రావాలి కాబోలు"

వసంత వేదనతో అతని ముఖంలోకి చూసింది. అకస్మాత్తుగా అతనిలో ఎన్నడూ కలగనంత అధైర్యం కలిగింది.

"నేను రానా వసంతా"

చిన్న పిల్లవాడిలా వాపోతున్నాడు విశ్వం. వసంత కళ్లలో గిర్రున నీళ్లు తిరిగాయి. ఆమె హృదయంలో దుఃఖం పొంగి పొర్లింది. అతనివైపు జాలిగా చూసింది. అంత మనిషీ ఒక చిన్న పిల్లవాడైపోయి ఏదో గారాం చేస్తున్నట్లు అనుభూతి పొందింది వసంత. ఆమె సర్వం మర్చిపోయింది

"వొంటరిగా రావొద్దు. నేను కూడా మీతో వచ్చేస్తాను" అంటూ వసంత అతనికి దగ్గరగా జరిగింది. విశ్వం ఆమెని కౌగిలిలోకి తీసుకుని హృదయానికి హత్తుకున్నాడు

చిమ్మచీకట్లోంచి దారిచేసుకుంటూ మద్రాస్ మెయిల్ పరుగెత్తుతోంది.

సమాప్తం

జాతక హితోపదేశము

శ్రీ రాళ్లపల్లి గోపాలకృష్ణమాచార్యులు

ఆరోగ్యము తృప్తికరముగా నున్న దినములలో వైద్యులను కాని, జీవితము ఆనందకరముగా నడచునప్పుడు జ్యోతిష్కులను కాని, సంప్రదించ గోరు వారు సాధారణముగా అరుదు. ఆహార విహారములలో, సాంఘిక, నైతిక ప్రవర్తనములలో, తాము లక్ష్యముంచని యున్న విషయములే తమ ఆరోగ్యమును, జీవితమును విరూపముగా పాలించుచున్నవని వారికెంతో గట్టి నమ్మకము. ఇది లోకసహజమే కాని కాలమెట్టిదో తెలియకుండెను

"కస్యైకాంతం సుఖముపనతం, దుఃఖమేకాంతతో వా,
నీచైర్గచ్ఛత్యుపరి చ దశా, చక్రనేమిక్రమేణ"

అను నీతిమున కాలము మారుచుండుటచే, దశలు మారుచుండును. ఆరోగ్య విషయములో కాని, జీవిత సందర్భములలో కాని, పరిస్థితులు గ్యారంటీ చేసినట్లు, ఒకేరీతిగా సర్వదా ఉండజాలవు సృష్టిక్రమములో ఇది యొక్కటే. ఒక్కొక్కయప్పుడు హితకరములగు ఆహార విహారములు కాని, నైతిక ప్రవర్తనలు గాని మనోయోగ్య మనుష్యులకు తగియుండవు పరిస్థితులు మారుటచే, ఒకప్పుడు హితకరములగు ఆహారాదులు అభ్యాసములు, వేరొక సమయమున అహితములగు చున్నవి ఇది సామాన్యానుభవము. సాధారణముగా శరీరస్థితిలో ఏ లోపము రానున్నదో దశలలో ఏ విషమస్థితి ఏర్పడగలదో, ముందుముందుగా తెలుసుకొని, తగిన జాగ్రత్తల వలననైనను ప్రవర్తించు జాగరూకత ఏ కొంచెము అజాగ్రత విధానములో కాని, బలముకను అందుకొలేని ఫలము శరీరములో రోగము సంక్రమించి మూలము పాకమునకు వచ్చిన తరువాతనే గత్యంతరము లేక, వైద్యుల నాశ్రయించుటయు, జీవితము విషమ పంథలో నడచుచు, క్లేశ మారంభించు కాని దుర్భరమైన తరువాతనే దిక్కుతోచక, జ్యోతిష్కులతో జాతకదశా పరిణామమును గూర్చి సంప్రదించుటయు, సామాన్యముగా జరుగుచున్న దొకటి. యున్నవిషయ సంప్రదాయము విద్ది ఫలించుచో, ఆప్రయత్న దృష్టుల పద్ధతి ఎంతో మేలు—ప్రాపంచికముగా చూచినచో

ఒక చిన్న ఉదాహరణము జ్యోతిష విద్యాగురుల కోర, ఇచ్చట నగరాగరక ముఖ్యశ్రీ యువకుల నడుమ తము గమనించదగిన అంశములు పెక్కులు దానిలో నున్నవని భావించి, పాఠక మహాశయులకు నివేదించ బూనితిని

ఒకానొక యువకుని జీవితములో అతిక్లిష్ట పరిస్థితి ఏర్పడినది. సామాన్య కుటుంబమునకు చెందినవాడతడు. రెండవ యేటనే మాతృదేవతను గోలుపోవు దురదృష్టము పట్టినది. సవతితల్లి ఆశ్రయములో పెరుగుచు, పసివాడు వర్ధిల్లుచు వచ్చినకమునుపే, పక్షవాతముతో తండ్రిని పోగొట్టుకొన్నాడు. ఆ సమయముల కోర్చి, కష్టాల చేరి తరువాత ఆధునిక విద్యను సంపాదించుకొని, రాజకీయ కార్యస్థానములలో చాల చోట చిన్న ఉద్యోగమొకటి సంపాదించుకొనగలిగి నంతనే తగిన ఇంటి కన్యనొకదానిని పరిణయమాడి, రెండు సంవత్సరములుగా సాంసారిక సౌఖ్యమును పొందుచున్న కష్టజీవి అతడు. అన్ని విషయములలో పురోగమించి అభివృద్ధిని సాధించవలెనను ఆశ శాస్త్ర నిష్ణాతుల చే శాసించిన ప్రణాళికలను నిర్ణయము చేయించి, అఖండ విశ్వాసముతో, మహత్తర దృఢ సంకల్పముతో, ఆ ప్రణాళికలకు కార్యరూపమును తెచ్చుటకు రాష్ట్రంగ కేంద్ర భగీరథ ప్రయత్నములు చేయుచుండగా, ఇతర విషయముల మాట ఏమో కాని, సామాన్య కుటుంబములు కూడ గంగపాలై, వారి ఆర్థికస్థితి అనుభవించుటకు సాధ్యము కానంత దిన దినాభివృద్ధిని పొందుచుండుటచే ఈ కాలపు విశేష లక్షణము కదా! ఉద్యోగములు సంపాదించిన కొడి కోరికలు (మామూలు) పోకడ బట్టని వాడై సంసారయాత్ర అతికష్టముతో నడుపుచుండెను. ధరలు పెరుగుటతో మాన్యాంతరములు

కాని, అటువంటి యోగము కాని యోతట్టవు ఉద్యోగములో అభివృద్ధికి రాదనటు దృష్టిపథములో కానరావు అది సంపాదించుటకు తగిన మహాదాత్రికము సామర్థ్యము లభించుట దుర్ఘటము కాగా, ఉన్న పదవి అయినా, స్థిరముగా ఉండునో, ఊడిపోవునో అను సంశయమున్నది. ఆ యువకునికి ఇటువంటి పరిస్థితులలో, ఉల్లాసము కాని, మనశ్శాంతి కాని ఎట్లా రాగలదు?

దారిద్ర్యము చెడ్డది ఎంత విద్య ఉండినా, ఎన్ని గుణములుండినా, ఇంటిలో తాండవమాడు చున్న దారిద్ర్యదేవత ఎదుట చిల్లిగవ్వకు కొరగావు లక్ష్మీకటాక్షము లేనిదో, పాపము, సరస్వతి ఏమి చేయగలదు? పద్యములు వ్రాయించగలదు, పాటలు పాడించగలదు పొట్టనింపుట ఆమె పనికాదు ఆ అధికారము లక్ష్మిగారిది

దరిద్రుని అవస్థను భర్తృహరి ఎంత సామర్థ్యముతో వర్ణించినాడో, చూడుడు:—

“మాతా నిందతి, నాభినందతి పితా,
భ్రాతా నసంభాషతే,
భృత్యః కుప్యతి, నానుగచ్ఛతి సుతః
కాంతా చ నాలింగతే ”

కాని, వైరాగ్యశతకమున భర్తృహరి చెప్పిన దానిలో చాలవరకు కథానాయకునికి లేదనుట కొంతలో కొంతక్షేమము నిందించుటకు తల్లిలేదు, అభినందించకుండుటకు తండ్రిలేడు, సోదరులు లేరు కనుక, వారు మాటలాడరను వ్యసనమునకు అవకాశము లేదు, భృత్యుని ఏర్పాటుతో జాతకస్థితిలేని కారణమున, వాని బాధలేదు, ఇప్పటికింకా సంతానపు తొందరలు ఆరంభము కాలేదు పోతే, ఇక, సామ్యులలో మొంగరవలె, మిగిలినది భార్య ఒక్కతే! ఆ భార్య సంతోషముతో చేరరాదను చున్నాడు భర్తృహరి! సహజమే! పేదసంసారమును వాల్గుణాలలా నడిపించలేక, నిర్వహించలేక, కోపము వహించుచున్న భార్యకు మాత్రము ఉల్లాసము, ఉత్సాహము, ఎట్లు కలుగును?

జాతకుడు అశాంతిపాలయినాడు. పనుపాటు ములు తోచినదికావు తన భవిష్యత్తు ఎట్లు సాగునో, జాతకము ద్వారా తెలుసుకొందమని సంకల్పించినాడు. జాతక పరిశీలనము చేయించి, “కొంత సలహా అడుగుట మంచిదని తోచినది. తన యొక్క, తన అర్ధాంగియొక్క, జాతక సాముగ్రిని సంపాదించి అతని సాయమున జాతకద్వయ మిట్లా క్రిందనున్నది.

రా 17-49	I 8-44 వ 28 8 (వ)	ర 22 41	
	(సాయనము) — కథానాయకుని జాతకము —		దాంపత్య 2-6 కు 12 20 కు 16 22
శ 29 23 (వ) X 6-24 పుణ్య 1-11			బు 20-11 (వ)
		భార్య 8-44	ర 0-18 59 శు 2 40 ఇ 7 26 కే 17 49

లగ్నము ఉదుసు ౨ కిరణముగల మేషము ‘అహం’ భావము ప్రధానగుణము నైనికస్వభావము పరాక్రమ కెక్కువ తనకు విసుగువచ్చినా, తన రూపమునకు ఇకతలు అడ్డమైనా, యుద్ధమునకు సిద్ధమగుట సామాన్య ధర్మము ఇతరుల మనోభావములను పటించుకొనుట చేతకానివంటి ధారాళ స్వభావమున్నది కాని, దాక్షిణ్యములు మట్టుపరిచి ఆత్మాభిమానము, ఆత్మ విశ్వాసము, గొప్పది

లగ్నముయొక్క నైజస్వభావమిది ప్రతాపశాలి కదలుగును తన భావమంతే ఉపయోగించుచున్నాడు. తీవ్రమైన భావములు, ఉద్రిక్త చిత్తవృత్తి, సంకల్ప దార్ఢ్యము, త్యాగశీల స్వభావము, కరుణాను పరులగుట. పంచమ భావమందలి బుధునితో ఈ కర్మ కుజుని ప్రత్యక్ష మిత్రదృష్టియున్నది ఊహలు గొప్పవి, ఆదర్శములు అంతకంటె గొప్పవి అలోచనా శక్తి హెచ్చు, తెలివితేటలు పదునైనవి కాని, లగ్నాధిపతి కుజుడు కర్కాటక రాశిలో నీచుడై జాలింట నిలిచినాడు. కుజుని ప్రభావము ప్రకటించుటకు అర్హమగు స్థానము దశమకేంద్రము కాని, చతుర్థము కాదు కార్యసాధనములతో ప్రతాపము రణరంగ మునలో ప్రదర్శించగల యోగము ఆ ఉద్యోగము మాన్పించి ఇంటిలో ఒక మూలలో కూర్చుండు మన్నచో, అతనికి ఎంత మనఃక్షోభ కరముగ నుండునో,

మనము ఊహింపగలము. ఈ జాతకములో శుక్రుని స్థితి అట్టిది. కావుననే,

"నిరుపమ, పేశల మానస కృత్యుర్" అని, నరాహ దేహుడు వార్గింటి శుక్రుని ఫలమును నిరూపించుట సుఖము లేగు; మనోవ్యథ, ఆత్మహాని ఎల్లంత కలుగు! ఈ శుక్రుని సమీపమునందే సప్తమాధిపతి కుజు డున్నాడు. కలసినంత సుఖము, ఆనందము, ఇద్దరూ బద్ధశత్రువులై కళత్రము చేసినచో విడుమగు న్నది కాని, అరింటే రవినుండి ఈ శుక్రునికి విశేష ముగా అర్ధకేంద్రమే! ఇతని రాజసముతో ఆమె నిర్వ హించుట కష్టము ఈ కథచే, సుఖము లేదని తోచి మనస్సు అశాంతి పాలగును

గతభావములో బలశాలియైన చంద్రుడున్నాడు. ఆర్థిక సౌకర్యమునకు తగిన యోగమే ఇది కొంత ఎరుపు చిక్కులు ఉండగలవు కాని, మధ్య వయస్సునుండియే సుఖమబ్బునట్లు వృషభచంద్రుని ఆశీర్వాదము ఇట్లుండగా ఈ చంద్రునికి సింహ మునందుండి కేంద్ర దృష్టికలదు అర్క క్లేశము నే సూచించు పరిస్థితి ఇది. కర్కాటక మందలి కుజునికి అనుకూలానుసారముగా దక్కని అర్థకపటుత్వమున్నది కాని, ఫలము పైన దృష్టియే కాని, పదిమంది పైన దృష్టి తక్కువ అరింటి రవి గురువుల ఇంద్రసం యోగము కలుగు కదా! ఆ ఇంద్రగురునకు, శనుని పూర్ణకేంద్ర నిషమ దృష్టి! అలకు, ఊహకు, తగిన ఫలిత మిచ్చుట కష్టము అనేక సమయములలో వ్యక్తికల అసంతోషము, వ్యాభిమానము, ప్రియశత్రుహిత్వము, కారణములు కావచ్చును

రాజ్యాధిపతి శని స్వక్షేత్రబలముతో లాభభావ మందే యున్నాడు ఎక్కువ కష్టము లేకయే, వేతనవృత్తిని (ఉద్యోగమును) చూపించినా డితడు. ఈ శని క్రమాభివృద్ధి నిచ్చువాడే కాని, శుక్రుని అలకు తగినట్లు ప్రారంభములోనే ఉన్నత పదవిని తెచ్చి పెట్టువాడు కాడు చలితశనికి కేంద్రము ఏ వయస్సున తన్నాక్రమించెనో, అప్పుడే ఉద్యోగములో చెప్పవలసినది, స్వతంత్ర్యమును ఏమియువాడు కాడు. స్వాతంత్ర్యమును పొందుచు ఓపికతో పని చేయువానికి క్రమాభివృద్ధిని నిశ్చయముగా శని సంపాదించి యీగలడు. కాని, కొంతమంది కోరికలు కోరుట అతనికి ఉచితము. శని ఏ కార్యము చేసినా స్థిరముగా నుండునట్లుగనే చేయగలడు. క్రమపద్ధతి పైనాటి తొప్పును సంపాదించి, కొమ్మతిగా అభివృద్ధి రానిదే నమ్మకం ఆ పదవూధింతి దీని దీనికి కాలసిన సహనము అంతగా ఉన్న లగ్నాధిపతికి లేదు. మనః క్లేశమునకు పోరుని.

కథానాయకుని జాతకస్వభావ మిట్టిది ఇట్లుం డగా, ఇంతలో రాహువు దశలుగా (పేరులేని దశలు) ఉపయోగకరమైనది చూపట్టుచున్నది ఇప్పుడు చలితకుజుడు శనితో సమసప్తక రప్తమాలైనాడు. శని ఇచ్చిన ఉద్యోగము లగ్నాధిపతి కుజునికి తృప్తి లేదు కదా, అగాగాని చలించి ఇంద్రునిమీదికి కవిన్ని యున్నాడు. ఆకి పెరుగుట అవకాశము వచ్చినది. అంగుళో రానంత దూరములో బంగారుకొండలు దృగ్గోచరము లగుచున్నవి అచటికి చేరుకోగలిగితో, ఎట్టి సకల భోగములు కట్టుకోవచ్చునో! కనుకనే పండని ప్రణాళికలను సిద్ధము చేయుచున్నాడు ఉద్యోగాధిపతి శని ఇట్టివానికి అవకాశమీయడు కదా, అతృప్తి పెరుగుటకు దశ తోడ్పడుచున్నది కోరికలను కొనసాగించుటకు అనువైన దశలు ఇంతలో రావు జాతకునికి ఇంకా పూర్వపుణ్యము సన్నిహిత మున్నట్లు రానలయినా కదా, చంద్రుని సాహాయ్యము వచ్చునట్లు! ప్రస్తుతమున్న కుజశని దశ తొలగుటకు రెండు సంవత్సరములు పట్టును ఇది కడచుదాక, ఉన్నంతలో తృప్తిపడి ఓపికతో కాలమును నిర్వహించ వలసియున్నది ఈ కాలములో అభివృద్ధి లభించుట కష్టము 1961 లో చలితకుజునినుండి లగ్నమునకు మిత్రదృష్టి వచ్చును. చలితరవికి చలితశనితో అనుకూల దృష్టి ఏర్పడగలదు. దృతితో అప్పుడు ధైర్యము రాగ లదు పురుషకారానుసారముగా కొంత అభివృద్ధినపో కలుగవచ్చును 1963 లో గలితరవి జన్మశనికి మిత్రుడై తులాప్రవేశము చేయగలడు. మొదటిగా జీవితము జరుగు టకు ఆరంభమై క్రమాభివృద్ధి వచ్చును. నిడుమకాలమున చేయు ప్రయత్నములు కేవలమునకే దాటిపోయినట్లు మరువరాదు. కష్టకాలమున ఓపికతో పరిశ్రమ చేయు వాడే శని మెప్పునకు పాత్రుడు కాగలడు. ఇచట రాజ్యభావాధిపతియు, లాభప్రదుడును, శనియే.

ఇది ఇట్లుండ ఈ యువకుని పిచ్చి ఎత్తించు కోరాశ్లేషమున్న యున్నది. దానినిగురించి మరో జాతకములో పరిశీలించినాడితడు. ఆ వివరములు వ్యాప

జాతక హితోపదేశము

యోగ్యముగా భావించిన అతని మాటలలోని కొన్ని వరుసలు గ్రహించుట మేలు.

"నా వివాహమైనది మొదలు నాకు నా భార్యకు అభిప్రాయములు కలవక తరచు మనస్పర్థలు సంభవించి, నాకు తీవ్రమగు అశాంతిని కల్గించుచున్నవి. ఈ రెండేండ్ల అనుభవములలో నేను ఆమెను ఈ దీర్ఘబంధము నిలుపుట కష్టమని నిశ్చయించుకొంటిని. స్వభావమునుబట్టి ఆమె చాలా దురుసైనది. మాట గురుతు. ఆమె స్వభావము నాకు దినదినమునకు అసహ్యకరముగా పరిణమించుచున్నది. కలతలతో అయిన దాంపత్యమున ఫలమేమి? ఆమె నాకు సరిపడిన సుగుణవతి కాదు. ఈ మనస్పర్థలు ప్రథమమునందు సహజమే యున్నవని చెప్పబడెను కాని అవి పరుషమై యీ మా వైవాహిక జీవితము మరల హాయిగా జరుగుచుండుటకూడా కలుగు ఈ మనస్పర్థలు అప్పుడప్పుడు అతి స్వల్పవిషయములపై తలఎత్తి, పట్టుదలలకు దారితీసి, కొంతకాలము మనస్సును కలచివేయును. ఉదాహరణమునకు:— భోజనముచేయునప్పుడు ఒకకూరలవణము కొలది అధికముగా పడినందునకు నేను కోపముతో అపహాస్యము చేసితిని. అట్టిచో, సాధారణముగా ఆడుది నోరు ఊరుకోదు. కాని, మారిపోవును. నేను కేకలు వేసినందులకు ఆమె మరీ రెచ్చిపోవును దానిపైన తగాదా, కొంతకాలము ఎడబాటు. ఆమె అట్లు రెచ్చినప్పుడు జరాబు చెప్పుటయే నా పట్టుదలలకూడా అధికము చేయును. అట్టిచో, మా ఇరువురకు హాస్యపు ఉదుగుల సంభాషణను సంభాషణము వినోదములకు పోగొట్టును. ఇక సాంసారిక జీవితమునందు లోపము లేనియు లేవు. స్త్రీ సహజమైన ఉద్రేకము ఆ విషయములో ఆమెకు కొంత అధికము. ఈ మనస్పర్థలు కలిగినపుడు ఆమె మాత్రు పట్టు విడదు, ఆమె తనజీవితమును శాశ్వతము చేసుకొనుచున్న అనిపించును. ధనవ్యయములో మా మనస్సులు కలసి మా దాంపత్యము సౌఖ్యదాయకముగా, లేక మాకు త్వరలో వివాదములు సంభవించు నూదనలు కలవా? ఇది ఏమి సంభవించక, జీవితమంతయు అశాంతిని కడుపవలసినదేనా? తగిన సలహా యిచ్చి దరిజేర్చగలరని ప్రార్థన."

కథానాయకుని దృష్టిలో చూచితిమేని, ఇది నాటకముగా క్లిష్టసమస్యయే అగును. కొందరికిది హాయిగానే కనబడ తెలియును.

"చెప్పగా వినరాయె, చెవిలోని జోరీగ,
కంటిలోని నలుసు, కాలిముల్లు,
ఇంటిలోని పోరు, ఇంతింత కాదయా,
విశ్వదాభిరామ, వినర వేమ"

అని చెప్పిన వేమన ఎంత ప్రపంచానుభవశాలియో!

జాతకుని శ్రీమతి జాతకము కొంచెం పరిశీలించగా ఆమె జాతకము ఈవిధముగా ఉన్నది —

ధ ౦ 18 9	శ 1-35	శ 18 7 (వ) 1 17 24	శ 9-18 చ 25-0
పున్న 9-19 X 7-18	(సాయనము) — కథానాయకుని శ్రీమతి జాతకము —		దాంప 8 3-2
శు 17-44			
శు 27 31 గు 9 13		ర 8-5-16	కు 1-46 బు 16-5 ఇ 19-15

వృశ్చికలగ్నమునందు జనించిన వ్యక్తి ఈమె. శీఘ్ర సహనశక్తి, ప్రశాంతచిత్తవృత్తి, యథాలాభసంతుష్టి, ప్రాపంచిక వివేకవృష్టి, ప్రధానపాగ్యములు భక్తి, వినతి, దాంపత్యము తృప్తిగానున్నచో, ఇతరలోకము లను పరవుచేయని స్వభావము లగ్నములో కుజుడు సూర్యుడు యుంచుచున్నాడు స్వాభిమానము, స్వాతంత్ర్యప్రీతి, పట్టుదల, మొండితనము పరస్పర గ్రహదృష్టి కుజుడు చేయుట. చేత యోగకారకుడైన రవి లాభభావములో నుండుట! ఇది చంద్రసప్తమాధిపతి కుజుడు కేంద్రము ఈమె సముగ్రతకు తృప్తి కలిగించు భావమంగున్న బుధునితో పాగ్యస్థానమందలి బృహస్పతి దృష్టి త్రికోణస్థితి సౌకర్యమున్నది. విశాలహృదయము, యోగ్య మయిన ప్రాపంచిక వివేకము, సంసారనిర్వహణ కౌశలము, ఈ యోగపు ఫలము. ఈ శుభగ్రహాన్వయము యొక్క కోణదృష్టి లగ్నముపైనున్నది. వ్యక్తిత్వము రాణ, సహృదయత అనుటకు సందేహము లేదు.

ఈమె జాతకములో లోపము లేదనగరాదు. చంద్రకుజులకు సమసప్తక దృష్టియున్నది నిజమేకాని కీ గొప్పకేకాని, దోషము కొంత తీవ్రముగానుండును. తిలలో తప్పులేదని తోచినప్పుడు నిర్ణయమును ఓర్వలేక కుజుడు సప్తమాధిపతియగుటచే, భర్తకలవ మనః శేషము పాలగుననుచు రవి శనులకు సమసప్తక దృష్టి యుండగా, పైరికపురి నుండియూ చంద్రుడు కేంద్ర వేధపాలయినాడు చిత్తవృత్తి కొంత పెరుగును. ఇది దాల ననుసరించి జాగ్రత్తో 'పొందిక పొసగి, మనుట' ఆమెకు రానివిద్య అష్టమమందున్న సప్తమాధిపతి కుజునితో కలిసియున్న లగ్నాధిపతి శుక్రునికి మంచి మిత్రదృష్టియున్నది

"లగ్నే శా స్తపమా శ్చేహ
దృష్ట్యా సౌఖ్యం వినిర్దిశేత్"

అని పిల్లజతగము భార్యాభర్తలకు దాంపత్యజీవితములో అన్యోన్యముగా ఆనందమును కూర్చు యోగమిది. భర్తపట్ల ప్రీతి, చక్కని దేహపాటవము, సౌభాగ్యము కోరికలు, సహోదరీ ఫలము కాని, రవి శనుల వేగ్యలన సులభముగా భావత్పుష్టి చెందు స్వభావము కాదు ఆమె దేహశక్తి పుట్టినది.

ఈదంపతుల జాతకములను పోల్చి చూడుడు. రవి చంద్రులకు ఔదాసీన్యము వీరి దాంపత్యములో పరస్పరముగా భక్తి స్థానములేక కుజశుక్రులకు మైత్రి చూపట్టగా రక్తిపుట్టుటు లగ్నములా ద్విర్ద్వాదశ దోషాలు పరస్పర సుమతిగినమూ కష్టము. భర్త లగ్నములో భార్యకవి, భార్య దశమ కేంద్రములో భర్త రవి! భార్య సముల భర్తకు కాని, భర్త స్వభావము భార్యకు కాని, రుచించుట అరుదు అనవి రవి గురువులమీద ఆమె శుక్రుడు నిలుచుట ఆమె తనుణకు అతని శుక్రుని అర్ధకోణదృష్టితో ప్రబలముగా చూచుచున్నాడు ఈ అన్యోన్యాకర్షణము కారణముగా వీరు దంపతులైనారు. భార్య లగ్నములో నున్న భర్త చంద్రునికి సయుతము దివిలో కొంత సైపాటము కలదు. అతని హృదయము ఆమెకు లభించినదికదా?

పరస్పర జాతకగ్రహసంబంధము లట్లుండగా, భావోద్రేకము కలిగించు తమస్సులో వీరికి వచ్చిన దశాయోగములు అతిప్రబలములై, అన్యోన్యముగా ప్రబలా కర్షణమునకు వీరిని గురి కావించినవి. భర్తదశిత బృహస్పతి మాయలమారి ఇంద్రునితో చేరి భార్య దశితిలగ్నమును ఉత్త నివమ (కేంద్ర) దృష్టితో లాగుచుండెగా, సమయమునుమించి పోరాదని అనుకొన్న రీతిగా,

"హా బాకవాకనవిక భారత
ఘోరరణంబునంగు జా
రాయణుబల్లు"

ప్రచండ యోధుసేన తానుకు తన అర్ధకేంద్రదృష్టి బాణములాడి ఆ లగ్నమును చేపట్టినాడు

"అతడు వాలము త్రిప్ప,
నితడు తూలము త్రిప్ప"

అనునటు, భార్యసయితము కోరక యుండక తన ముదిత భక్తి చూపినది ఆమె దశిత బుధుడు (ధనపంచమాధిపతి) అతని లగ్నాధిపతి కుజునిపై కేంద్ర కటాక్షము విసరినది ఆమె చతుర్థకేంద్రము అను దశిత శుక్రుని మంగళాక్షతలతో పసుపు కుంకుమలు పెట్టి ఆహ్వానించి, అపత్యయానముగా అతిథ్యమిచ్చి గారవించినది ఆమె దశితకారకునకు అతని దశిత బుధుని కోణదృష్టితో ఆశ్రయించినాడు! ఇన్ని దశల్లు సిద్ధము కాగా, వివాహము ముడివేయుటలో వింత యేమి!

ఘని దశిత జాతకములో ఇంద్రధనుస్సు లోకనోట చేరి అతని గలిత లగ్నమునకు నింగు త్రికోణములో నుండిన కాలమది. అతని భావములు ఇంద్రజాల ప్రపంచములో మేఘమాలలలోని కంపాతులమీద పదిలానమునగా విహరించుచుండినవి దృష్టిపడినచోట కనిపించినదంతా బంగారమే. దశిత శుక్రుడు సింహములో నుండి జన్మలగ్నమునకు నికరముగా కోణపతికి వచ్చియుండినాడు. అర్ధాంగి వచ్చుట అవశ్యకమైనది. దశితరవి దాంపత్య సహాయముల కృపను ఆరోగ్య మైత్రి, నాటికి మారుగా, అతని మన్మథోన్మాదించినది. లక్ష్యమున కందినది తప్ప, విమర్శాంతరము గోచరించు కాలము కాదది.

"దధి మధురం, మధు మధురం,
ద్రాక్షామధురా, సుధాపి మధురైవ,
తస్యతి దేవ హి మధురం,
యస్య మనో యత్ర సంలగ్నం"

అను సుభాషితము అన్వయించు దశ అది. వివాహము దాని ఫలము.

జాతక హితోపదేశము

కాని, ముందుగానున్న మునుపటి కథా నాయకుడైనగాను వివాహమైన సంవత్సరము లోపలనే ఆమె దలితిరతో అతని శాణుడికి 'ఎనుదుకోలు పదోత్సవము' జరుగుని ఆ అమాయి కన్యాకూమా ముగ్ధహృదయురాలకు తెగియుదిగటు తెలియునా! ఇంకే కాదు తగ్గరలోనే అతనిదలిని కుదామనేమి అతగి దలితికిని ముఖాముఖి ఎగురునిలిచి కనియు, ఆమెదలితి ఋధుపు అతని శుశ్రుషకి శంద్రదము నకు రాగలడనియు, అతనికి చెప్పనగురేరు చెప్పి యుండిరా, ఆ ఇంద్రదియులో అతని చెవికెక్కి యుండెదు అంగుళాటులో నకవిధులు కొంటెకొన నమ్ముచుండెగా, దృగ్గోచరము కాని దలితి నమ్మి 'పరి రాహుకాలాను' మందములు తెనగుంగును!

కావిందు ఐనగేమా అయినది ఈ వివర్య గతి జలకేతు బంధవము ఇప్పటి కైత్ర, కుపి రవిశగాను సేవ సాధారణముగా వివాహలు జరిగించుటేది కాన్యాప్తు వేళలలో, అప్రశస్తముగనైనా, అట్టి మాటలు పుట్టుచున్నట కదా! ప్రకృతి కాలపు శాసన కొలపుజ్ఞాన, తెగువారి కొంచు చాలా సులభమైనది దానిని సులభతరముగా చేయు పనుపానమును చూపి పరోపకారులకు వ్యాకునాది మహాశయులు తుండి చేయు నాన్నగా పంకల్పించి పుగాద కారము కాపి-తో, కుజకిముల సేవ ముగియులోపల (1960) వివాహలు సంపాదించుట అంతికష్టము కాదు

కాని, దూరంతరము లేదా!

పరే కాని, వైయక్తికముగా లోప మెంగున్నది! భార్యాభర్తలిరువురును యోగ్యులే, గుణవంతులే, అన్యోన్యాను రూపులే! ముఖ్యమైన దాంపత్య జీవితములో వారి కేవలముగనైనా లోపము లేదు స్వభావములలో కొంత సామ్యమే కలుగుడదు వ్యక్తి పాతివ్రత్య ప్రీతి, సాహచర్యము, శ్రమప్రకృతి, హాతవాదము, మాటపట్టింపు మున్నగు ధర్మములు ఉభయులలో సమానముగనే యున్నవి ఇగాపురికిని లగ్నములో కరుణమహాశయుడు ప్రత్యక్షముకదా! ఒకరి స్వభావమును మరియొకరు తప్పుపట్టుట యేమి న్యాయము?

"కార్యేషు దాసీ, కరణేషు మంత్రీ,
రూపేచ లక్ష్మీ, క్షమయా ధరిత్రీ,
స్నేహేచ మాతా, శయనేచ వేశ్యా,
షట్కర్మయుక్తా, కులధర్మపత్నీ".

అని ఏ పాతకాలపు పెద్దలో భార్యా ధర్మములను శాసించియుండుట వాస్తవమే తన ఇష్టానుసారముగా వనుల నెరవేర్చుచు, చీటికిమాటికి చేయు వివిధ్యనములు పఠించుచుచు, నటేన చీవాట్లకు కన్యతాను ఓర్పు కొనుచు, తన పతిమనికి యుండవలెనే అని కథానాయకుని వెంట ఇగ వదియున కొత్త బైటములోని పాతివ్రత్య నియములలో తా ముంచుట అతడు తన అక్రోశములో మరచినాడు

పోగా, "కోనయేన్న నిజాంగనాం" అనువయితము ఆ పెద్దలే చెప్పిరి భర్తలకు కొంచమన్ముభూతిగా ధరం ప్రవర్తించవలెనని వారి ఆజ్ఞ అల్ప స్వల్పదోషములకు కొంకై తనకు అలవికాని కోపముగ నేల అని అత్మ నిమ్మగ్నము జాతక వేల చెరుగాగు? కొంత అధికముగా కూరత్వమించినచో ఎప్పటిమునిగాకో? దానికై అపుకో లేనంత కోపమునిచ్చి తిటుల ధర్మాభిన్నయుని ఎపరాకర పత్న్రతి వధించినదా? మేమ గన్న జాతకుడు లభు బోక్త స్వభావ గర్భపు భాగ్యసృష్టి అవ తృప్తి యుండెగు కనుక, అభిమానముతో, అతకో, ఆమె కొంత అధికముగా నష్టవరచుచు అంతేకాని, అతిత్తుతో ధర్మ తగ్గ వివలేయునని అటు చేసినది గలదా? తనకు నసీనంత బుజంచి, చిగునవ్వుతో పెమ్మదిగా మాటలాడినచో, భార్య ఎంతో సంతోష పడియుండునుకదా! గొటితోకొవునికి గొంతెలి నుపయోగించరేల? గాఢముగా మేమలెన్నినుకొంచె వృషభలగ్నములకి సహజకోపమ్ము కాని మితి మీరినచో, కోపముకన్నా, ఇంతింతిలో శాంతించు నదికాదు వృషభము పాదుకేగిలచో తిలపొలమునకు విలువనటుకదా!

తన స్వభావమును అరముచేసుకొని భార్య ప్రవర్తించవలెనని జాతకుని ఆక్రోశము ధర్మసమ్మతము ఇట్టి ఆరోపణ తనపై చేయవన్నకదా? అతని వ్యాళ మూనపూరిత హృదయముపు ఇది తోచదు పరిగ్రహము విచారించితిమేని, పరస్పరస్వభావములను అనుచేసు కొనకపోవుటచే వచ్చినచిక్కు కాదిది. ఒకరినొకరు అనువర్తించకలవునను మహాతిర దాంపత్యసౌఖ్యమహా స్వము ఇద్దరికిని స్ఫురించని దోషమే

"సంతుష్టో భార్యయా భర్తా,
భర్త్రా భార్యా తథైవచ,
యస్మిన్నేవకులే నిత్యం,
కల్యాణం తత్ర వై ధ్రువం" మనువు

అన్యోన్య సంతోషకరముగా ప్రవర్తించుట ధర్మమని మాదిమనువు శాసించిరి, జీవితము రమ్యముగా, శాంతి యుతముగా, జరుపుకొగలరనుటకు సందేహము లేదు.

దుష్టపకేలు ప్రబలముగానున్న కాలములో చేసు కొన్న వివాహపు ఫలమును ఈ తరుణవంపతు లిట్లనుభ

నించుచున్నారు. ప్రాచీనకావ్యములలో ఇట్టి చిక్కులు సంభవించుటకు అవకాశము ఉన్నది. దాంపత్య జీవితానందము వ్యక్తీకరించలేము. అను కున్నాలో, దుష్టదశలు వచ్చినప్పుడు, ప్రయోగించిన విధానములు రమ్యముగా, శాంతియుతముగా, పరి మించుటకు అగును అంతము, తన్ను అంతస్తు పొందునని కానవచ్చినదో చెప్పే. ఛాతి మొత్తలుకు ప్రధమే, వేరే మంగళ గమనించక, సాగ్రహా ప్రవాహములో తన యుక్తులకు తద్యం చంద్ర క్షేత్ర ములుగల యువతీ యువకుల సాయుజ్య లక్షణము. ఆశ ద్దించిన వ్యక్తి మన ప్రక్క మొదటి, ఆ వ్యవహారములో తనకు సామంజస్యము కుదురుగల దా, మనోవాంఛల తీర్చగలదా, జాతి గౌరవముల్ల యున్నదా, యున్నత విధానములను పూర్తి ఆలోచించుటకు అవకాశము లేదు, మాడుముళ్లు పడగలవు తొందర తీర్థ చేరాధి నము పరస్పర త్యాగమును అలవరచుకోలేని స్త్రీ పురుషుల వివాహమునకే అర్థము మాత్రము ఇప్పటి నాగరిక యువతీ యువకులలో ఆ తేడాలు తెలియను కొన్నచో, ఇట్టి దృష్టాంతము లందందు మాకట్లు యున్నది

అది యట్లుండె. భూజాతకుడు మొదట తన జాతక వాగ్దానము గమనించుట కర్తవ్యము. గృహ స్థానము (చతుర్థభావము) లో శుక్ర భావాధిపతి శుక్రుడు కలుగుచున్నాడు కదా! చతుర్థము శుక్రునికి స్వస్థానము భార్య తన్నిహితముతో గృహసౌఖ్య ముల నిర్వహించగలది కాని, పంచమాధిపతియగు తనతో ఆ శుక్రునికి వివముష్టి అమె ప్రశస్తంబో, తనలో, తనకు దాంపత్య లగ్నాధిపతి నీచుడై జాగ్రంత కుంటుట మనస్సుకు చిర చిర లాడించు యోగము. సర్వదా, ఏదో అసంతృప్తి. కారణమేదైన నేమి! భార్య వ్యవహారము చూచినదని ఇతడు అసం తృప్తి వచ్చినది. అట్లుగాక, ఆమె స్వప్రకృతికలదై యుండినచో, కొందరికి 'మాటు సాంప్రదాయి' అని అతృప్తి వచ్చును మాటకు మాట జరుగు చెప్పినచో, గయ్యాళి అని అతృప్తి పోగా మానుకోనియుండు వ్యక్తి అయినచో 'మూగదాన్ని' అని అతృప్తి అతృప్తి మనోవ్యధకు కారణము, ఏ భార్య ఐన నేమి! నేను కన్యకు భార్యగా వచ్చియుండినచో మాత్రము మనస్సు కుదుటపడునా! ప్రియ! ఆమె జాతక సర్వ ములు నమసరించి, అనురాగపూర్వకముగా, శీలలోకముగా, స్త్రీ స్వభావముగా సంధ్యావేళముగా, నిరవ్యవచ్ఛిత్తిగా, మరి ఏదో, యొంటి మనస్సుకు అశాంతి పాలు కాకుండుటకు వ్యవహారములో ఉద్యోగ్యమే కాని, వ్యవహారములో స్వామి లేకు ఇది అసలు చేసుకోదగినది జాతకుడు తన సంసారమును ఉన్నంతలో చక్కదిద్దుకొనగలడు. శాంతిగా, అశాంతిగా, మానసిక అంతరంగమే ప్రధాన కారణము కైటి కారణములు గౌణములు ఇంటిని గమనించక, రద్దుకు సిద్ధపడుట ఇది.

ధర్మ వ్యవహారములో దోషము తెంచుకొని, భార్యాలోపములను పరిగణించుకొని, నా ఉద్దేశము కాదని మూర్ఖతకు నాయని చక్కగా చెప్పినచో, భార్యాదోషాలంటే భర్తకు వచ్చియుండు దోష ప్రమాదములు ఉండవు. దాని మూలమున అతని హృద యము విరసమై యుండుటవలన కల్గిన పరిణామము మది లోని సంఘర్షణలకు కొంత తెరపి లభ్యము కాగలదు అతని మనస్సులో ఏదో వేదన, మనస్సును కలవరపరచును అంత ఏల! భార్య హితమునకుని చేసినపనినయినా, అయిష్ట కరముగా చూపట్టగలదు

"తూరుపుగల దినములలో,
కోరము లేచుటకు కలగ కోరవు; మరియు
మారిడు నిగనం దైనన
కోరములే తోడు దుందు నిర్కృము, మనకే"

అను బద్దెనకవి పద్యము కదా!

అపదలు కొన్నాను చేయును. దీర్ఘదర్శిగా కన్నుల కద్దును. దోషము యొగదుంచుకొను భార్య దల్లి దని జాతకుని తగునని సమాధాన పరచవలెను నాటి 1968 లో కుటుంబమునకు చక్కని. జాతకులో పనికి పిన వోయింది! అమె దల్లిని కుజుని అతని శుక్రుని పెద్ద నాలా ఈ ఏకే యొగియుగలరు. పురుషులని, దల్లి వివాహసమయములు శుభదృష్టి దాటిపోయింది. కాని, శని సమస్తము దాటవలసి యున్నది. దల్లి కుజానికి శని పాటులకు ఇంకా తెంచేందుకు వస్తాను. ఈ దశాకాలము షోడశ కడచినచో, తమరాశి తొందరించదు. ఈలోగా సక్రమకాల ప్రాప్తికి అవకాశమున్నది తమస్వాముల, తమజాతి జీవితము రమ్యముగా జరుగగలదు.

కాళిదాసప్రశస్తి

శ్రీ ఉండేల మాలకొండారెడ్డి

అమర వాఙ్మయ రాజహర్మ్యమ్మునందుఁ
గావ్యమణి దీపదీధితుల్ కడలు కొలిపి,
విశ్వమోహన శోభఁ గల్పించినట్టి
సరస హృద్యాప ! కాళిదాసా ! నమోస్తు !

కుప్పించి, నందినీగోవుపై దుముకిన మృగరాజు వికచ దంష్ట్రికల మెఱపు,
బాహు ప్రతిష్టంభ పరివృద్ధకోపాగ్ని నాపుకోలేని దిలీపు పటిమ,
పూవిల్తు నిల్వున బూదిగావించిన అభ్రకేశునికంటి అగ్నికీల,
అలరతిదేవి దుఃఖాశ్రుపూరమ్ములోఁ బాగరాజు వలరాజు బూదిప్రోవు,

కట్టెదుటఁ గానుపించెడుకరణి, శబల వర్ణకాంతులఁ జిత్రముల్ వ్రాసినావు
గంటమే, రంగకుంచియుగా నొనర్చి, కమ్రకవితానమున్మేష ! కాళిదాస !

నీ వర్ణలేఖనీ నృత్యశాలనటింప అమరశారదకు ఒయ్యారమబ్బె,
నీవు సృష్టించిన నీరదగర్భకుఁ బ్రణయ సందేశ గౌరవము గలిగె,
నీ కళాశాఖపై నిలిచి "శకుంతల"పరుల, కన్యాభూతి ప్రసవమయ్యె,
నీవు శాసించిన నిర్జరసుందరి నరునితో నిలిచి కాపురముచేసె,

కూతునకుఁ దండ్రికెనబోటు గూర్చనీవు, చిన్నితీగకుఁ గన్నులు చెమ్మగిల్లెఁ,
ప్రకృతి నాడించు ఐంద్రజాలికుడ ! నీవు గంటమూగింప వింతలు కలుగకున్నె ?

నీ "ఉపమా"రుచి నిచ్చలు మెచ్చను భజియించి త్రేన్పని భోక్తయేడి ?
నాని మాట్లాడలేదు శంకరంకు నవ్వు వచ్చింది 'రానుంది నాయనా! నన్నే కనుక్కున్నావా! అప్పుడే నాకు తెలిసిపోలేదనా నీ పాడు బుద్ధిమంటివా! పొరుగువాళ్ళ కష్టాలిస్తే ఏమవుతావు!' మాటల్లో శంకరం చేయి జారిపోయింది ఒక్కపుడు టుగా ఆ వ్యక్తి ముఖంలోకి చూసి మాయమయ్యాడు

'ఎంత పనులన్నీ మానవుత్తి ఎదిగింకా తయారు చేస్తున్నాయి! పాపం నా చేయిలో చేయి వేశాడు. తోటి చూసి ఎదోవిధంగా వూహించి వుంటాడు కానీ ఈ నాగరిక ప్రపంచంలో మాటల వుంచేవన్న మానవరూపం ఎలా కనిపిస్తుంది! కనుపులోపం ఒకడు మాటు మాటుకు వేసి వట్టపగలు మోసాలు చేస్తున్నాడు ఒకడు చాటుమాటుగా లేనిపోని కొడుతున్నాడు. ఒకడు చింకి పేలికలతో భిక్షాటనం చేస్తున్నాడు. ఒకడు కండలు కరిగించి బంగారం పండించి ఏమీ తిన్నా దిక్కుడా నోరు కట్టుకుని వస్తున్నాడు. హాతవిధీ! ఇదా ప్రపంచం! . ..

బ్రతుకు బరువు

మిత్రులనుకున్నవారి ఇంటికెళ్ళిన పంతులు తిరిగి వట్టిచేతులతో వచ్చాడు. లోపలికి కనిపించే దృశ్యా లన్నిటికీ నిర్వచనా లిచ్చుకుంటూ ఘల్లుఘల్లుగా ఇంటి కొచ్చాడు పంతులు. రంగనాథం ముందు గదిలో వున్నాడు. వంటింటిలో ని ఆదిలక్ష్మమ్మ అలికిడి విని పలకరించింది. ప్రక్కింటావిడ వద్ద కాసేమాత్రం కాచి యివ్వాలనుకుంది. కాఫీ త్రాగించి తినవుగా కురిద్రదలో బజారాయిజారట ఆ వచ్చిన అతిథిగారు. కాఫీ కాచి ఇచ్చేటప్పటికి! పంతులుగారు ఇన్నిక్కడ తాగింది యొక్కడికి దయచేశారు త్వరగా వున్నారే!' అన్న వాక్యాలు నిద్ర వచ్చేంతవరకూ పునశ్చరించుకుంటూ వుండటం ప్రస్తుతం అతిథి సత్కారాలకు యిబ్బందిగా పంతులుగారే సరి చేయాలట. పన్నెండుగంటలకు 'సైరన్' అయ్యాక వినిపించిందట వినడం చాలించి పంతులు ముందు వాలొచ్చి చూస్తున్నాడు. పిల్లలు నానా అల్లరి చేస్తున్నారు తలుపుల్లో పరుగులెత్తే చేయి గైంబంప కూలిలాగా తిండులు కొడుతున్నారు ఒక్కసారి కసురుకుండా మసలుకున్నాడు 'ఏం? నవ్వుతూనా సంతోషంగా వున్నారా నిలాగా వుండలేదటనా చరిత్ర కోసం ఇది అవుతుందా!' కొరడా దెబ్బల్లాగా ఈ భావం మెదడులో చెరుగుతున్నది తెలుసుకుందాకా నాన్నా! 'నాన్నా! కోటు క్రిందపడి పోయిందని నాన్నా మనిషి నాన్నా క్రిందకొచ్చింది' అని వికారంగా చెప్పడం వినిపించింది

తన ధ్యాసలో నే నిమగ్నుడై కోట సదుకుంటూ యాంత్రికంగా లేచి యింటోకి వెళ్ళిన పంతులుకు చిందరవందరగా పడిన కాగితములున్న 'పర్సు' ఒకటి కనిపించింది చిరిగిపోయినందున జారిపడిన కోటుజేబులోని కాగితములని వాటన్నిటిని కోటు జేబులో ఉంచేసి కోటు చిరిగిపోయినందుకు తిరిగించాడు. తిరిగివచ్చి తిన్నగా యధాస్థితి పంతులు చూస్తున్నాడు

'సర్వేశ్వరాలకు దారితీసేది ధనమే' అని చెం విచ్చిన పెద్దలు ఆ ధనం లేకుండా ఎలా జీవించ వీలవు తుంది, అనే విషయం సెలవిచ్చారు కాదు. సత్యం న్యాయం, ధర్మం, కర్తవ్యం పరువు ప్రతిష్ఠ, నీతి, నిజాయితీ, మర్యాద—ఇన్ని అంశాలు కల్పించి బ్రతుకమన్నారు. ఆ బ్రతుకుకు ధనం ఏమాత్రం అందుబాటులోనికి రాదన్న విషయం ఆలోచించలే లేదు. ధనవంతుడు తనకు కావలసినవి ఏమాత్రం తెక్కించకుండా అప్పు తెక్కిస్తూ కూడుంటే ధనవంతుడే అయివుండేవాడు ఇక ధనవంతుడుగా వుండేవాళ్ళు. కాని అవన్నీ నాని పాటానుకొంటున్నారని సమాజంలో చెలామణీ కాగలుగుతున్నాడు కేవలం పెరుమట్టూ యోగ్యుడై సమాజం నానిమటూ ముసురుకుంటున్నది. ధనవంతులో కేవలంలో అతడే నిజాలు పాటిస్తు న్నాడా? ఇవేమీ పాటించకుండా ఆర్జించిన ఆ ధన మున్నంతకాలమూ యిన్నీ వానికి లభిస్తాయి లొంగిపోతు న్నాయి ఆ ధనం కొంత తొలగిపోయినప్పుడు యిన్ని వెళ్ళి పోతున్నాయి. వాటన్నిటిని పాటించి చేయగల వారికి పాటి ఉన్న కూడా లభ్యం కావటంలేదు ఏమిటీ విపరీతము?

నాయనా నాకు ఏముంది! మిత్రుడ్ని కాదని పాటి పరిస్థితులు కూడా లేవు సమాజంలో చేయగా ఒకే విలువలు లభిస్తాయి గాని చెరకు తీపి మనిషి లక్షణాలు ఎందుకని? నా ప్రతిష్ఠలు ఎంతవరకు నిలిపేందుకని? అంతవరకు నిలబెడ్తాయే గాని మానవుని జీవన సమస్యలకు ఎక్కడ తీర్పులను న్నాయి? ఏమిటి గొప్ప మర్యాదలు? మర్యాదకోసం ప్రాణత్యాగం మర్యాదయా? గౌరవంకోసం కుళ్ళి కృశించిపోవడమే గౌరవమా? యాచాభిమానముతో మనసును కదించుకోవడం మంచిదా? ఇంతచేసి కూడా తద్వ్యతిరిక్తంగా అవమానం జరగడంలేదా? అందుకే సంగతా ఖర్చు కొంత డబ్బు అడుగుదాం? ఇచ్చేవాడేదా? అతిథిగా వచ్చిన మిత్రుడ్ని ధన మడిగితేమా? ఇంతకన్నా సిగ్గుచేటు విషయం యింకే ముందోయ్? తిన్నగా నే ధీరించుకున్నారు రామయ్యపంతులు

వర్తమాన పరిస్థితుల ననుసరించి మానవుని బుద్ధిలో నీతులు, శాస్త్రాలు మెదలుతుంటాయి కాని పంతులుకు చిన్నప్పుడు చదువుకొన్న నీతి శాస్త్రంలోని శ్లోకం జ్ఞప్తికి వచ్చింది

"త్యాగ్యం నిరోగిత్వ మనాపదాలు
యువత్వకేవ కులవత్వ మేవా
దారిద్ర్యకాలే ప్రియమాదరమంద,
నిత్యాగ్యంతా పంచ దశాంతి కాయమ్"

సరిగ్గా చెప్పాడెవడో నీలాంటి దాంఛ్యుడు. అగ్గి లేకుండా యీ అయిదు కిరాన్ని తెలుసుకొస్తాయట.

ఎంతకాగా చెప్పాక ఇట్టివి సంభవించినా ప్రతి ఫలించటం ఉద్భుతంగా గాక మరేమిటి? ఎందుకు బతుకు? ఎక్కడో ఒకచో చావటం మంచిది. రెండు చేతులతో తల గట్టిగా అదిమి పట్టుకున్నా ఇప్పటికి రెండుగారు పలికిన ఆలోచనలు సుళ్ళుగా తిరుగుతూనే వున్నవి.

ఎందుకు నేనిలా కుమిలి చావాలి? నా సుగుణాల కెందుకు దాచుకోవాలి? అంతమాత్రం సద్విమర్శ చేయలేదా రంగనాథం? ఇందులో తప్పేమిటి? తప్పే లేదు. కాని తప్పులేని వాటన్నిటివల్ల దేనికి అనవసరంగల అవకాశం మళ్ళీ ధర్మయుక్తం వుంటే యీ దరి యీ ప్రపంచంలో ఎందుకుంటుంది? ఈ నవరంతుల తప్పులను విచారిస్తే వాళ్ళకు మిగిలేదేమిటి? పూర్వ ప్రతిష్ఠలు మిగిలిపోవూ? వారి దగ్గర వుంటే ఆ ధనంలో చిలిపి పాపాలైనా వారికి మిగులుతుందా? మరలా ఆ పెనవేసుకున్న వుంటే? అదంతా అనవసరము. రామయ్యగారింట్లోకి వెళ్ళాడు.

రంగనాథం మంచి నిద్రలో వున్నాడు. రెండు మూడు సార్లు పిలిచినా పలుకలేదు. అనవసరంగా నిద్రాభంగం చేయడమెందుకు? ఇప్పుడు నిద్రలేపడం కూడా మంచిది కాదు. భోజనం తయారయ్యేవరకు తాత్రి శయనం మంచిది. అయినా పుస్తకం చేతిలో కావలసింది తీసుకుందాం. లేచిన తర్వాత చెప్పేద్దాం. లేదా ఎట్లయినా పరిచేసి తిరిగి యిచ్చేద్దాం. మొదటి దగ్గర కెట్టుకు ఎన్నిసార్లు ఒకరిద్దరు అడిగినా చేతుల్లోంచి తీయలేదు. పంతులు ఆలోచిస్తున్నాడు. తన ఆలోచన తనకు పట్టుగా నిలిచింది. కాని ఏదో బలంగా పిలుస్తుంది. చివరకు రామయ్యకు తెలియకుండా కొట్టు దగ్గరకు వెళ్ళాడు. విచిత్రంగా వుంది. మెల్లగా పుస్తకం తీశాడు. చిలకపలికించింది. ఇంకా ఆగి తెరచాడు. పదిరూపాయల కాగితం కనిపించింది. గబ్బిగా తటపటాయించాడు. తొందరతొందరగా ఆ కాగితాన్ని తీసి తన చేతిలో వుంచుకొని పుస్తకం యథాస్థానంలో వుంచేశాడు. రామయ్యపంతులు బజారుకు బయలుదేరాడు.

3

'ఏమిటి రామయ్యా? ఇంకా! భోజనం వంట కాలం చేయించావ్. నాలుగు బలేమజాగా వున్నాయే!' రంగనాథం భోజనం చేస్తూ పాకశాస్త్ర ప్రశంస చేస్తున్నాడు.

రామయ్యపంతులు తృప్తిపడుతున్నా లోగాని తనలో తాను ఎంతో మదనపడుతున్నాడు. తను పదిరూపాయలు తీసినట్టు రంగనాథంతో చెప్పాలని అనుకుంటున్నా చెప్పలేకపోతున్నాడు. రెండు మూడుసార్లు నోటిదాకా వచ్చిన మాటలు నాలుక మీదనే వుండిపోతున్నాయి. ఆ రూపాయి కాగితం పతి రూపాయి మనిషి కుదురుగా పంతులుగారి బుర్ర వేడెక్కి ఆలోచనలోనికి దిగింది. 'ఎక్కడయినా పరిచేసి తిరిగి యథాప్రకారం ఉంచేయటం చాలా మంచిది. వడ్డీ పోటీ ఎవరికయినా యిస్తారు గదా! నా దానికి రూపాయకు రేపటిదాకా వడ్డీమాత్రం తీసుకుంటారు. పోలేదో ఏమయినా ఇస్తున్నాడు గదూ! ఇప్పటివరకు అక్కడనే వున్నదా ఎటో కనుగొన్నాము. ఈ దినం అక్కడకూడా చేయటానికి తోచటం లేదు. ఎటు జరగవలెనో అటు జరుగుతుంది. అక్కడనే తెచ్చి యథాప్రకారంగా ఉంచేదాం. ఇంతమాత్రానికి రంగనాథానికి చెప్పకపోతే యేం?' రామయ్యపంతులు ఒక నిర్ణయానికి వచ్చేశాడు.

'ఎలక్షనుపారాయంటారే అది నిజమే అంటావా రామయ్యా? అసెంబ్లీలో పార్టీలు అమ్ముడుపోతున్నా మన్ని అంటుకునా అతికినా ఏమీ వుండడుగాని.'

'అసంబద్ధంగా మాత్రం వుంటుంది' అంటూ వంటయింట్లో అప్పళ్లు వత్తుకుంటున్నారు. కాని అవన్నీ రంగనాథానికి వినిపించటంలేదు.

. మనవాళ్ళ దేశపాలకుల కలిపటయ్యే యీ పిచ్చివుద్రేకాల్లో బాగుపడటం? అసలు నాకు తెలియక అడుగుతాను ఆ భీముడికి, ఆ నలుడికి ఏ ఏ కూరలో ఎంతెంత చింతపండు వేయాలనో తెలుసా? అంటూ— రంగనాథం పాకశాస్త్రవిమర్శ వంటింటిలోని వాళ్ళకి పరీక్షలకు కదుపుబ్బ నవ్విస్తూంది. నవ్వలేక పడి చస్తున్నారు.

ఈ పాకశాస్త్ర విమర్శలకు ముసిముసి పెదవిపై నవ్వుతో పంతులు జవాబిస్తూనే వున్నాడు. కాని జవాబుల నపేక్షించే ప్రశ్నలు గావు. రంగనాథం రంగనాథం భోజనకార్యక్రమం గంటలో పూర్తి

చేసుకుని లేచాడు. తాంబూలం వేసిస్తూ భుజం తట్టి గడుపయ్యాడు.

సంతులుగారి శరీరం మృత్యువుతో సంచరిస్తున్న మాట నిజమేగాని మనస్సు ఎక్కడో దిక్కుడో సంచరిస్తూవుంది. తొందర తొందరగా యింటిలోని పరిచర్యలింపజేసి వచ్చిందే వెటువెళ్ళాం బయలుదేరే భోగముదాసలా రంగనాథాన్ని విడిచి రామయ్య సంతులు సేట్‌జీఇంటికి బయలుదేరాడు మండు టెండలో చెమటగా చిత్తడియౌతున్న కోటు సవరించుకుంటూ సంతులు సేట్‌జీఇంటికి వచ్చాడు దర్బాగునికి వసారాల్లో వాకిలి ఎగు రౌతుంపట ఎండలో మాడిపోతున్న బట్టల వారిపైని కాటిపండు పసుపుండట అప్పుడు. ఆ మాటలు నిజమేనన్నాడు. సంతులుపట్ల అత్యంత నిజమైనది సేట్‌జీ యింటిలో లేదు న్యాయశాస్త్రం బయట పూని వచ్చాను. నారంగి 'జర్లో'గానిరాదు. ఏమిట పడిగా రామయ్యసంతులు వెంబడి వుంచేను. ఇప్పుడింకా కాలంగావుంది పరిస్థితి చాలాకుదైన సంతులు వూరికి వృత్తిరంగా నడిచి ఒక చిన్న దారిలో కూచున్నారు. రెండు ప్రక్కలా ప్రత్యుకులే మండ్లు కూడా సంతులుగారిని తమనైపు మళ్ళించుకోలేక పోయాయి అలా కొంత విడిపోయిన సంతులు కొంటన వచ్చేవరికి తత్తరపాటు కలిగింది కోటును ప్రత్యుకొన్న మంచిను దులుపుకుంటూ వడివడిగా యింటికి నడిచాడు

గ్రంథకర్తలకు, ప్రచురణకర్తలకు విక్రేతలకు

ప్రత్యేక సదుపాయములు!

మన దేశంలో గ్రంథప్రచురణ చాలా వెనుకబడివుంది ప్రచురణసంస్థలు విరివిగా లేక చాలామంది గ్రంథకర్తలు తమ గ్రంథాలు తామే అచ్చువేసుకుని అమ్ముకుంటున్నారు ఉన్న కొద్ది ప్రచురణసంస్థలకు కూడా విశేషలాభాలు వుండటంలేదు ప్రచురణావకాశాలు ఇలా వుండటంచేత వైజ్ఞానిక ప్రచారంకూడా చాలా వెనుకబడిపోతున్నది.

భారతి కేవలం వైజ్ఞానిక ప్రచారానికి యేర్పడిన వ్యవస్థ. గ్రంథప్రచురణను ప్రోత్సహించే తలంపుతో, గ్రంథముల ప్రకటనలకు సంబంధించినంతవరకు తన ప్రకటన రేట్లు తగ్గించుకుని కొంత సదుపాయం చేస్తున్నది.

ఈ అవకాశాన్ని వినియోగించుకోదలచిన గ్రంథకర్తలు, ప్రచురణకర్తలు, విక్రేతలు ఈ దిగువ చిరునామాకు వ్రాసి ఈ ప్రత్యేక సదుపాయపు రేట్ల వివరములు తెలుసుకోవచ్చును.

అడ్వర్టైజ్‌మెంట్ మానేజర్, భారతి

7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

రంగనాథం [illegible] ప్రయాణం [illegible]న్నాడు. పంతులు గారన్నారు—'ఏమిటయ్యా! [illegible] [illegible] రంగనాథం [illegible] రంగనాథం [illegible] రంగనాథం. [illegible] రంగనాథం [illegible] రంగనాథం.

[illegible] పంతులుగారి [illegible] రంగనాథం [illegible]

[illegible] '[illegible] రంగనాథం—' అన్నాడు.

"ఆః! [illegible]" [illegible]

'అయ్యా! [illegible]' [illegible] పంతులుగారు [illegible] ప్రశ్నిస్తున్నాడు.

[illegible]

'దివాకరా!' [illegible] పంతులుగారి [illegible]

మహామేధావి జాన్ రస్కిన్

శ్రీ రెండుచింతల లక్ష్మీనరసింహశాస్త్రి.

జననము, బాల్యము.

జాన్ రస్కిన్ క్రీ॥ శ॥ 1819 సంవత్సరమున లండను నగరములో జన్మించెను. ఇతని తలిదండ్రులు విద్యా [illegible]

[illegible]

బాల్యమున [illegible]

[illegible]

విద్యార్థిదశ

రస్కిన్ [illegible]

[illegible] (Salsette and Elephanta) [illegible] 1841 లో ఇతడు బి. ఎ డిగ్రీని పొందెను.

రస్కిను కళను, సాహిత్యమును బాగుగా పరిశ్రమించెను. గ్రీకు లాటినుభాషలలో సంపూర్ణ పాండిత్యమును గడించకున్న నేమి? వీనిలోను, విశ్వవిద్యాలయ చదువులలోను అతడు చాలా వెనుకబడియుండెను. అయిన నేమి? తలిదండ్రులతో గలిసి విదేశాలు భ్రమించుచు సంచరించెను. రూన్, వెనీసా, పిసా వంటి మహానగరముల సందర్శన మాతని మనస్సున గొప్పగ తీర్చినది. మ్యూజియమ్స్, ఆర్టుగ్యాలరీల విషయములోనతడు అక్స్ఫర్డు రస్కిను విద్యాలయములో నెట్టి యుపన్యాసమునకు హాజరు కాలేదు.

జీవితలక్ష్యములు, ఆశయములు.

1858 సంవత్సరములో అక్స్ఫర్డులో బయలు దేరిన కాథలిక్ పునరుద్ధరణోద్యమ మాతనిపై నేమియు ప్రభావము చూపలేదు. కార్డినల్ న్యూమన్ కూడా నతనిపై నేమియు ప్రభావము చూపలేదు. కార్లైలుతో నితడేకీభవించెను. ఈ ఇరువురు మేధావులు ప్రొటెస్టెంటు క్రైస్తవులైనను మధ్యయుగము నాటి జీవిత పద్ధతులను, నాటి కళలను ఆదరించిరి కాని అధునాతన కళలను, జీవితమును ఆదరింపరైరి. ఈతడు తన విమర్శనా విచారముచే మధ్యయుగ కాదారములను పునఃస్థాపన చేయుటలో గల యుపాంశములను ఛేదించెను. బైబిలులో గల ప్రతివాక్యము అక్షరాలా నిజమని యాతని నమ్మకము. డార్విన్ పరిణామవాదము క్రైస్తవమత సిద్ధాంతములకు విరుద్ధమైనదని నిరూపించి దానిని నిరాకరించెను. తరువాత మారినకాలమున క్రైస్తవమతమునందాతని విశ్వాసము సడలినను లోకోపకారముగా జీవయాత్ర గడపుటలో పట్టుదలయు హెచ్చెను.

అతడు తన తండ్రినుండి వారసత్వపు హక్కుగ పొందిన ధనమంతయు దానధర్మములకు, సంఘసేవకు వినియోగించెను. పుస్తకముల సైతము వ్యాపారముతో దేశీయుడు జీవితాంతమువరకు కొనసాగించెను. డర్బ్యు కొన్ని సందర్భములలో నాతడు పుస్తకములను వ్రాసి తానే యచ్చొత్తించి, పాఠకులకు స్వయముగా నమ్ముచుండెడివాడని కూడ తెలియుచున్నది. వ్యాపారదృష్టిని, మధ్యదళారీ లాభము తీయువారిని నిరుత్సాహపరచవలెనని యాతని పెక్కు తలంపు. ఈ సిద్ధాంతమును స్వయముగా ఆచరణలో పెట్టుటకే యిమ్మట్లుగా వైఖరిని గ్రంథవిక్రయము సాగించెను. ఇట్లు ప్రకటించిన గ్రంథములలో 'ఫోర్స్ క్లావిజెరా', 'ప్రెటెరిటా' అనునవి ముఖ్యములు. వీని నాతడు స్వహస్తముతో చిత్రపటములతో తయారుగా చేసెననికూడ తెలియుచున్నది.

రచయితృదశ

ఇతని సాహిత్యసేవలో దశాకాలము రెండు దశలుగా విభాగింపబడియున్నది. వీనిలో మొదటిదశ 1860 తో సమాప్తమగుచున్నది. రెండవది 1860 నుండి 1888 వరకు విస్తరించియున్నది. ఈ రెండుదశలలోను ఇతడు వ్రాసిన గ్రంథములు ముప్పదివరకు నున్నవి. మొదటిదశలోని గ్రంథములకును, రెండవదశలోని గ్రంథములకు గల ముఖ్యభేదమేమనగా నీ రెండవదశలో వెలువడిన గ్రంథములు లాభదాయకములగు సభలలో నిచ్చిన యుపన్యాసములే యగుట. వీని నాతడు కొలదిమార్పులతో గ్రంథస్థము కావించెను.

మరొకభేదమేమనగా క్రీ. శ. 1860 వరకు నితడు కేవలము లలితకళాపరముగా కొనసాగించెను. 'ది సెవెన్ లాంప్స్ ఆఫ్ ఆర్కిటెక్చర్' అను గ్రంథ మీవరకు చెందినది. 1861 నుండి యాతడు భిన్నదృక్పథము కలవాడయ్యెను. కార్లైలువలెనే యీతడుకూడ సాధువైన సాంఘికరంగములో నేదో తీరనిలోటు కలదని భావింపదొడగెను. కళారంగమునుండి వైదొలగి యీతడు క్రమముగా ఆర్థిక, సాంఘిక సమస్యలను చర్చించుటకు కలమును, కాలమును వినియోగింప దొడగెను. ఈ మార్పు కలిగిన కాలములో రచింపబడినదే "అన్టు దిస్ లాస్ట్" అను గ్రంథము. ఈ గ్రంథమును వ్రాయుటతో తనజీవితాశయము, జీవితగమ్యము సిద్ధించినట్లుగా రస్కిను భావించెను. మన జాతిపితయగు గాంధిమహాత్ముని మనస్సుపై నీ గ్రంథము గాఢముద్ర వేసినదనియు, భారతజాతి మహోదయమునకు దారితీసిన ఉద్యమము రస్కిన్ యొక్క మహోపదేశ ఫలితమేయని చెప్పినను అంతయు నీ గ్రంథప్రాశస్త్యమునే తెలుపు చేయుచున్నది. దీని తరువాత వ్రాయబడిన రెండు గ్రంథములు మూనేరా పల్వరిస్, ది క్రౌన్ ఆఫ్ వైల్డ్ ఆలివ్ అనునవి. వీనిలో కడపటిది ఆర్థిక సాంఘిక సమస్యలను చర్చించుచున్నది. 'యుద్ధము' అనువిషయముపై నాతడిచ్చిన యుప

శాస్త్రవము అతని యావదూరకుదారిత్వమును, తర్క శాస్త్రపుకళలను, విగాల పాండిత్యమును దాటు చున్నవి.

ఇతని తొలిదశకు చెందిన ది సెవెన్ లేంప్స్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అను గ్రంథము మనకూర్చి యిందుకు ప్రస్తావించెను. ఇది యొక విమర్శన గ్రంథము కాదు నీతి ఆధ్యాత్మికసంబంధము కలవి యీ గ్రంథమున నీతిని ప్రవచించెను. ఇందలి భావములు విశాలదృష్టితో వివరింపబడినవి. ఇతని మతము ప్రకారము శిల్పానికి గల యేడు దీపికలు 1. త్యాగదీపిక 2 సత్యదీపిక 3 అధికారదీపిక 4 సౌందర్య దీపిక 5. జీవనదీపిక 6. స్మృతిదీపిక 7 వినయదీపిక. రస్కిన్ పరిశీలనలోనికి వచ్చిన యే శిల్పఖండమైనను ఈయేడు దీపికలలో నేదో యొకదానికి చెందక తప్పదు. అధికారదీపికవలన నొక మహాలక్ష్య మేర్పడు ననియు, ఈశ్వరునిచేతనే మానవుడు పరిపాలింపబడు చున్నాడనియు నీతడు వ్యక్తపరిచెను, రస్కిన్ మతము ననుసరించి మహోద్యమములన్నియు మానవుని పరిపాలన దక్షతను, సహజశక్తిని తెలియజేయుచుండగా నున్నవని తెలియుచున్నది సౌందర్యదీపికవలన ఆనంద మొదవుచున్నదనియు, దీనిచేతనే మానవుడు సహజశక్తుల వలనగల శక్తిని తెలుసుకొను నని నీతి దృష్టాంతీకరించెను.

పరిపాలనకుతన భవనములయొక్క ఉనికి, వివిధవిధానములలోను, సంకలనవిధానము పరిష్కృతియు యందును నిండియున్నదని యూతని భావము ఇట్టి శిల్ప దీపికలను గూర్చి నీతి దర్శనపాటించెను. ఈదీపిక అను గూర్చి విమర్శించుచు ఆఫ్ పోర్ట్ విస్ గేట్ అను నాతడు వ్రాసెను "సత్యదల, కల్పన అనురెండు గుణములు మాత్రమే భవననిర్మాణ శిల్పమున కావశ్య కములు. అధికారదీపికలో మాత్రము శిల్పమునన్ని దీపికల గుణములు సమీకృతమైయున్నవి" ది సెవెన్ లేంప్స్ ఆఫ్ ఆర్కిటెక్చర్ వలన రస్కిను గ్రీసుదేశపు తత్వవేత్త ప్లేటో రచనలచే నాకర్షింప బడెననుట విదితము. ఎట్లనగా ప్లేటో ననుసరించి సౌందర్యమునకు, పవిత్రతకును, సర్వసమానత్వము కలదు రస్కిన్ కూడ నీ సిద్ధాంతమునే ప్రతిపాదించెను. రస్కిన్ భావము ప్రకారము ఒక కట్టడమువల్ల దాని యొక్క ఆకారము లేక ఉద్దేశము తెల్లమగుననియు,

అంతేకాక భవననిర్మాతయొక్క ఆత్మశక్తి కూడ అందు ప్రతిఫలించుననియు తెలియుచున్నది. ఒక దేశముయొక్క వ్యక్తిత్వము, కలయు అదేశమందలి గోపురప్రాకారాదుల నిర్మాణమువల్లనే వ్యక్తమగునని రస్కిను తెలిపియుండెను. ఈ విధముగా నితని గ్రంథములయందలి భావములు లక్షణ్యాకములుగా నున్నవి

ఉద్యోగిదశ

1854 లో తన తండ్రియు 1874 లో తల్లియు స్వర్గస్థులైరి. 1870 నుండి 1878 వరకు నాతడు ఆక్స్‌ఫర్డులో లలితకళల స్లేడ్ ప్రొఫెసరుగా నియ మింపబడెను. ఆ పదవిలో నుండగా కళనుగూర్చి యాత డిచ్చిన యుపన్యాసములన్నియు నొక సంపుటిగా వెలువడెను. కాని యాతని ఉపన్యాసముల వలోదాలో చేసిన సంఘసేవకంటె నితరవిషయములగా అనగా విద్యార్థి సమావేశములలోను, కార్మికుల సభలలోను, ఇంకా ఇతరత్ర యుపన్యాసములద్వారా చేసిన సంఘసేవయే గణ్యతరము. ఈ కాలములోనే యాతడు కొన్ని గ్రంథ ములను, కరపత్రములనుకూడ ప్రచురించెను. 1883 లో మరలనాతడు యితను స్లేడ్ ప్రొఫెసరుగా నియమింప బడెను కాని అతని యారోగ్యము భగ్నమయ్యెను. విరమింపవలెనని యూతడు నమ్ముచుండగనే అనగా 1885 వ సంవత్సరాంతమునకు ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయములో నొక శాస్త్రప్రయోగశాలను తెరచు సందర్భమున గావింపబడిన జంతుబలిని అధిక్షేపణ తెలుపుచు నాత డా పదవికి రాజీనామా నిచ్చెను.

చరమదశ :

క్రీ. శ. 1871 సంవత్సరమువరకు నాతడు లండ నులో తన తండ్రిగారి గృహమున నివసించుచుండెను. ఆ సంవత్సరమునందే అతని గలి దవిపోవుటతో నాతడు లంకాషైరులో ప్రాంటువుడ్ అనుచోట గల ఎరుపు తీరమున నొక భవనమును కొనెను అదటనే యూ తడొక కులాచరపూలను పలురకముల పూలమొక్కలను పెంచెను. ఆ ప్రశాంత వాతావరణములో నాతడిరువది సంవత్సరములు గడిపెను. ఈ కాలములోనే యాతడు ప్రెటెరిటా అనుపేరుతో తన జీవితచరిత్రసంగ్రహ మును ప్రకటించెను. ఇందులో ఇరువది నాలుగు భాగ ములు వరుసనే వెలువడెను. 1886 వరకు సంఘసేవచేసి

[illegible]

[illegible]

రష్యాసుయొక్క సాంఘిక దృక్పథము, ఆర్థిక రాజకీయ సిద్ధాంతములు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

మహామేధావి జాన్‌రస్కిన్

లోకమును ప్రకృతి సౌందర్యము ప్రకృతియందలి సుందర దృశ్యములను వివర్ణించుటకు రస్కిను తన రెండు [illegible] చిత్రకారులలో ఈ అభిప్రాయములన్నియు మహోద్రేకములుగా ప్రకటించబడినవి. అతని [illegible] గ్రంథములోనికి వచ్చి [illegible] లయ్యెను.

రస్కిను ఇచ్చిన సందేశము.

అన్‌టు దిస్ లాస్ట్ అను గ్రంథములో రస్కిను అర్థశాస్త్రము కాని సామాన్యముగా ప్రతిపాదింపబడిన [illegible] కాని [illegible] కాలమే [illegible] ప్రధాన [illegible] విధానము [illegible] అభిప్రాయము [illegible] తెలుసుకు [illegible] ములలో మానవత్వము తగ్గిపోవుచున్నదనియు, ఆ కారణముచే మానవులకు [illegible] సమ్మతించుట [illegible] రస్కిను ఇచ్చిన సందేశములో ముఖ్యమైన భాగము.

ఇంకను అతను మానవ వ్యాసములలో [illegible] ప్రకృతితో పాటు [illegible] కలసి [illegible] అంతరంగములు [illegible] తెలియజేసెను. [illegible] ధారపడి యుండునవియు, [illegible] కుటుంబ [illegible] అన్నట్లు [illegible] గౌరవము [illegible] సుఖముగా [illegible] సాంఘిక [illegible] తరతమ్య [illegible] గలవారికి [illegible] రస్కిను దివ్యసందేశము.

బహుమానం

శ్రీ పురాణం సూర్యప్రకాశరావు

నేను సాయంత్రం ఆఫీసునుంచి వస్తూ వీధిని ఎదురుగావున్న దీపాలయమయిన షాపుముందు అలవాటుగా ఆగి గోడకి తగిలించివున్న ప్రకటన చదువుతూ నిలబడిపోయాను. ఆ ప్రకటనలో ఇలా ఉంది

ది . . ఆదివారం సాయంత్రం ఆరుగంటలకు చిత్రవిచిత్రమయిన వస్తువులు, అందమైన ఫర్నిచరు, అలంకరణ వస్తువులు, గాజుపాత్రలు మొదలుగాగల రకరకాల వస్తువులు వేలం వేయబడును. ఈ సదవకాశాన్ని వదులుకోవద్దని మనవి" అంటూ ఇంకా ఏవేవో వస్తువుల జాబితాతో ఆ ప్రకటన నిండి ఉంది

సహజంగా ఇలాంటి వేలంపాటల్లో పాల్గొనటం అంటే నాకు చాలా సరదా. తీరుబడిగా ఆ ఆవరణలో జరిగే వేలంపాటల్లో కొన్నా కొనకపోయినా పాల్గొంటూనే ఉంటాను. అప్పుడప్పుడు అంగుళాలలో పుస్తకవస్తువులేవైనా ఉంటే కొంటూ ఉంటాను కూడా నేను నిత్యం వాడుకునే పాండెన్ పెన్ను, చాకు, కుండీలు అలా కొన్నవే ఇలాంటి వేలంపాటలో కొన్న వస్తువుల నాణ్యత గురించి సంకోచించాల్సిన అవసరం ఉన్నా అప్పుడప్పుడు చాలా మంచి మంచి వస్తువులు అతిచవుకగా లభించే అవకాశాలు కూడా లేకపోలేదు నేను తొందరపడకుండా నిదానంగానే అక్కడ వ్యవహారిస్తానని చెప్పటానికి నేను కొన్న చిన్నచిన్న వస్తువులే నిదర్శనం. కలవాళ్ళు ఖరీదైన వస్తువులే కొనుక్కుని పోతూంటారు ధన్యక విమానం వంటి వారి గృహాలు ఎప్పుడూ కొత్త వస్తువులను పోటుపెడుతూనే ఉంటాయి. గతిలేని కొంపల్లోంచిగాని, చితికిపోయిన సంసారాల్లోంచి గాని కొన్ని కొన్ని వస్తువులు అక్కడికి చేరుతూంటాయని నాకు తెలిసినా అప్పుడంతగా పట్టించుకోలేదు ఈ విషయం బయటపెట్టటానికి ఇప్పుడు సిగ్గుపడుతున్నాను పదిసంవత్సరాల నుంచీ ఈ సిటీలో జరిగే వేలంపాటతో నాకు పరిచయం ఉన్నా నిన్న జరిగిన సంఘటనతో ఇకమీదట ఇక్కడికి చేరకూడదని నిశ్చయానికి వచ్చేసాను జీవితాంతం గుర్తుండిపోయే ఆ ఒక్క అనుభవం చాలు నాకు!

ఇప్పుడా ప్రకటన అలవాటు కొద్దీ గబగబా చదివినా ఈ ఆక్షను మనసులో నే నిశ్చయించిన మీద చినుకులు పడుతున్నట్టుగా తోచి గొడుగు తీసుకుని ముందుకు అడుగు వేశాను

అసలు జరిగిందిది

అదుగో క్రితం కొనడానికి వచ్చిన రోజులు. అంతేకాదు నేను ఉద్యోగంలో చేరి కొత్త రోజుల్లో నిదానముగా గర్వంగా తిరిగే రోజులుకూడా అవి. అమ్మ పెళ్ళాన్ని వండి పెట్టే అత్త కొత్త అలవాటు పడింతర్వాత వెళ్ళిపోయింది. 'పెంపకానికి వంటికేరండి' అని అరుణ మెల్లగా వీధి గుమ్మంలో నిలబడి అంటే మరిపోయినట్టు అనిపించి ఆఫీసుకి కెళ్ళిపోయేవాణ్ణి. అనిపించేది ఇలాంటి రోజుల్లో అరుణకి ఏదైనా ఒక చక్కని బహుమానం తెచ్చి ఇవ్వాలని ఒకనాడు అను కోవటం జరిగింది. నా కోరిక ఆమె ముందు ఉంచాను ఆమె తృప్తిగా నవ్వుతూనే 'ఆ వస్తువు ఇద్దరికీ ఉప యోగించేదిగా ఉండాలి' అని షరతు పెట్టింది

"పోనీ అదస్తు వేదో చెప్పరాదూ!" అన్నాను

"అలాకాదు మీరు తోచింది తీసుకురండి" అంది అరుణ.

ఆ తర్వాత మనసుకు నచ్చిన బహుమతికోసం వీలుచిక్కినప్పుడల్లా గాలిస్తూనే ఉండేవాణ్ని. ఆ చిన్న ఇల్లాలు కూడా తొందర చేసేదికాదు. మెల్లి మెల్లిగా ఆ ఖాళం స్ఫురించేట్టుగా నవ్వుతూంటేది. ఆ ఉత్సాహం ఆఫీసు పని ఒత్తిడిలో మెరుగుపడుతూ వచ్చింది

ఒకనాడు పక్క ఊరిలో నాకూ జరిగిన సంఘటనలో నాలో నిషాదంలాంటి బాధ ఉండేదన్న అలాంటి ఏమైనావరకే మాయాకొట్లన్నిట్లో తొలిరోజులు చిన్నంగా ఒక వస్తువు అమెకు నేను బహూకరించక

తిప్పదు. 'అని గట్టిగా అనుకున్నాను' ఏముంది హాయిగా కొత్తగా పెళ్ళాం కాపరానికి వస్తే వాళ్ళను రోజూ కులుకుతాం అయినా నాటినుంచి తగాయిదాలు, కయ్యాలు, అలిగి పుట్టింటికి పోతానని బెదిరించటం, మనం మొత్తనం చెరాయించటం, నాకు వస్తువులు కొనటాలు, పిల్లల్ని కనటం, మనదరిద్రం వాళ్ళకి పంచిపెట్టటం ఇదేకదా హాయీజీవితం! అన్నపక్క సురూపా మాటల్లోని యథార్థత నన్ను చాలా ఆందోళన పరిచింది ఆనాడు ఇంటికి వస్తూ స్టేషనుముందు హాలులో వేలంపాట ప్రకటన చూశాను. అందులో చిత్రవిచిత్రమైన వస్తువులున్న ప్రకటనచూసి ఆ మర్నాడు ఆ వేలం పాటలో పాల్గొన్నాను

నేను లోపలికి ప్రవేశించేసరికి జనం కిటకిట లాడుతున్నారు. జనాన్ని ఒత్తిగించుకొని ముందుకు వెళ్ళి నిలబడ్డాను రకరకాల వస్తువులు అనేక కోణాల్లోంచి కళ్ళముందు మెరిసి అమ్ముడు పోతున్నాయి పాటగాని గొంతువరాలు చెమటతో మెరుస్తున్నాయి జనాన్ని ఆకర్షించగలిగే అతని గొంతు నిర్విరామంగా మోగుతూనే ఉంది చిన్నచిన్న గువ్వల దగ్గర్నించి పందల ఖరీదు చేసే వస్తువుల వరకూ అమ్ముడు పోతూనే ఉన్నాయి. నాకు మనసుకు నచ్చిన వస్తువు ఒక్కటీ రాలేదు. కాళ్ళతీపులు పుడుతున్నాయి ఇక పోదామా అనిపించి కదలబోతుంటే 'ఇదిగిదిగో ఇదిగోనండోయ్' అన్నపాటగాని గొంతువిని ఆగి పోయాను

అది రెండు ఫోటోలు పెట్టుకొంగుకు వీలయిన ఫోటోస్టాండు ముందుకువెళ్ళి 'ఆవస్తువు చూస్తాను. ఇస్తారా' అన్నాను

అతను అందించాడు 'మంచి గంధపుచెక్కతో తయారుచేసింది సార్ దానిశిల్ప నైపుణ్యం చూడండి ఇది తప్పకుండా కొనవలసిన వస్తువుసార్. మీలాంటి వారి ఇంట్లో ఉండతగింది' అంటూ చెప్పుకు పోతున్నాడు.

పక్కనున్నాయన నామీదకు ఒరిగి 'చాలా బాగుందండి' అన్నాడు

'నిజంగా ఆవస్తువు చాలా అందమయింది.' అని నాకు అనిపించింది.

'దుమ్ముపట్టి దాని అందం తెలియటంలేదు సార్ గరుకుకాగితంతో ఓమారు రుద్దితే దాని అందం బయట పడుతుంది.'

ఆ వస్తువుమీద నా మోజు అధికమయింది పాట మొదలయింది. రూపాయితో ఆరంభమయి పదిహేను రూపాయలదాకా త్వరత్వరగా పాకింది అక్కడితో చాలామంది తప్పుకొన్నారు నేను వదిలిపెట్టలేదు. పట్టుదల పెరిగింది 'పదిహేను' అన్నాను

నా పక్కాయన 'ఇరవై' అన్నాడు నావైపు ఓరగా చూస్తూను

'ఇరవైఅయిదు' అనేశాను తెగించి.

నా పక్కాయన తగ్గిపోయాడు అతను కోపంగా నావైపు ఓమారు విసిరి అక్కడ్నించి వెళ్ళిపోయాడు పాట నాకు ఖాయం అయిపోయింది నేను పదిరూపాయలు తీసి అతనికిచ్చి మిగతా పదిహేను మర్నాడువచ్చి ఇచ్చి వస్తువు తీసుకు పోవటానికి ఏర్పాటు చేసుకుని ఇవతలికి వచ్చేశాను. నాకు పాటలో వళ్ళు తెలియలేదుకాని ఇవతలికివచ్చి గడియారం చూసుకుంటే తొమ్మిదిన్నరయింది

ఇంటికిచేరి ఇల్లాలి చెవిలో ఈ వార్త వేసేవరకు ఆ ఉత్సాహం నాలో క్షణం క్షణం పెరిగిపోతూనే ఉంది

"ఏదో అన్నానుగాని అంతఖరీదు పెట్టేదనికి?" అంది అరుణ

"నువ్వలా అంటే నా మనసు కష్టపడుతుంది" అన్నాను

ఆ మాటతోనే ఆమె కంగారుపడిపోయి దగ్గరగావచ్చి చొక్కా గుండీలుపట్టుకుని 'క్షమించండి.' అంది

భోజనం చేస్తూ మంచిగంధపు చెక్కతో నగిషీలు నగిషీలుగా ముచ్చటైన ఆ శిల్పనైపుణ్యం గురించి నేను వర్ణిస్తుంటే ఆమె తన్మయురాలై వింటూ కూర్చుంది.

అందులో అమర్చటంకోసం ప్రత్యేకంగా రెండు ఫోటోలుకూడా ఆ మర్నాడే తీయించు కోవాలని నిశ్చయించుకున్నాం ఆమె ముఖంలో భావాలు కనిపెట్టి 'నాకు తెలుసు దీనికి అనవసరపు ఖర్చు అని నీఉద్దేశం కదూ, కాదు కాదు ఉండాలి ఈ మధురమైన రోజులు ఒక చిహ్నం'" అంటూ

అది అది అంటూంటే అడ్డుకుంటూ ఈ మాధుర్యం కలకాలం ఉండేదేగా, ఇకదీనికి చిహ్నాలు దేనికి? అటు మీరు అంటే కష్టంగా కూడా ఉంటుంది. ఎదుటలేని అనుభవానికి చిహ్నాలు కాని కలకాలం నిలిచే ప్రేమకి చిహ్నాలా?" అంది అతను

పక్కకు చూస్తూ అన్నమాటల్లో నాకు పూర్తి విశ్వాసం లేకపోయినా ఎందుకో ఆ మాటలు మర్చిపోలేకుండా ఉన్నాను

నా మౌనానికి అతను "పోనీలెండి మీకు ఎలా చెయ్యాలని ఉంటే అలాగే చేద్దాం" అంది

ఆ మర్నాడు ఉదయం నేను పైకం తీసుకుని ఫొటోస్టాండు తెచ్చుకుందుకు వెళ్ళాను. నేనువెళ్ళేసరికి మేనేజరు పాలిష్ చేసిన కొత్త వస్తువులన్నీ గదిలో అందంగా సర్దిస్తున్నాడు. నాకన్న చేరి నన్ను చూసి గౌరవ పూర్వకంగా లేచి నిలబడి నమస్కారం చేసి కూర్చుందుకు కుర్చీ చూపించాడు

నేను జేబులోంచి పైకంతీసి అతనికివ్వబోతుంటే అతను కుర్చీదగ్గరికి లాక్కుని కూర్చుంటూ "ఉండండి. ఒక్క పదినిముషాలు ఆగితే ఆ పుస్తకాలు, అవీ గుమాస్తా తెస్తాడు. అప్పుడే వెళ్ళిపోవాలా?" అన్నాడు

అంత తొందరలేనట్టుగా తలఊపాను

నౌకర్లు వస్తువుల భద్రంగా అమరుస్తూనే ఉన్నారు. మేనేజరు చెమటపట్టిన ముఖాన్ని తుడుచుకుని 'మీరు కొన్నారు మొన్న ఫొటోస్టాండు అ వారిది' అని గుమ్మంవార నిలబడివున్న ఒక స్త్రీని చూపించాడు. ఆమె కుచ్చెళ్ళ మధ్యని ఓ చిన్న కుర్రవాడు నిలబడి వున్నాడు. ఆమెకు సుమారు ఇరవై మూడు సంవత్సరాలు వుండవచ్చు

మేనేజరు గొంతు తగ్గించి "డబ్బుకోసం వచ్చింది పాపం. ఆమెది ఓ పెద్ద గాథ. అయినవాళ్ళందరికీ దూరమై నమ్ముకున్న ప్రియుడుతో ఇంతదూరం వచ్చి కలో గంజో తాగి బ్రతుకుతుంటే జముడు ఆమెను పసుపుకుంకుమ లేకుండా చేసేశాడు. అష్టకష్టాలు పడుతూంది" అని ఆనాటి ఫొటోస్టాండు తీసుకువచ్చి ఒకచోట పెట్టి చూపిస్తూ 'చదవండి' అన్నాడు.

నేను దుమ్ముదులిపి 'ప్రేమ బహుమానం' అని కిందపేరు పోల్చుకోలేక తడబడుతూంటే 'అతని పేరు లెండి. ఆమెకీ అతనికీ ఉన్న అనుబంధం ఎంత గాఢమయినదో, పవిత్రమయినదో చూశారా. అతను ప్రేమగా సమర్పించిన ఈ బహుమతికూడా అమ్ముకునే స్థితిలో ఉంది పాపం. అయినవాళ్ళు వదిలేశారు. ఎవరాదరించగలరు" అంటూ నిట్టూర్చాడు.

ఆమె తలవంచుకుని కుర్రవాణ్ణి దగరగా తీసుకొని అక్కడే నిలబడివుంది

నౌకరు చేసే పెద్ద పెద్ద ధ్వనుల్లో మా మాటలు రెండోవారికి వినిపించే అవకాశం లేదు

"మరి ముందు జీవితం?"

రెండుచేతులూ పైకెత్తి ఆకాశంవైపు చూపిస్తూ 'భగవంతుడి ఇచ్ఛ' అన్నాడు మేనేజరు అర్ధనిమీలిత నేత్రాలతో

గుమాస్తా పుస్తకాలు పట్టుకుని వచ్చి డబ్బు పుచ్చుకుని రసీదు వ్రాసి ఇచ్చాడు. మేనేజరు ఫొటోస్టాండు నా చేతిలో పెడుతూ "సంచీలో పెట్టుకోండి ఆమె చూస్తే బాధపడుతుంది" అని కదలబోతుంటే నేను మరో ఇరవై రూపాయలు అదనముగా ఇస్తూ 'ఇది దానం అన్నవిషయం ఆమెకు చెప్పకండి' అన్నాను

అతను ఆ సొమ్ము ఆమెచేతిలో పెట్టటం— ఆమె లెక్క చూసుకుని డబ్బు ముట్టినట్టుగా వేలు ముద్దర వేసి పిల్లవాణ్ణి చంక నెత్తుకుని బరువుగా వెళ్ళిపోవటం ఈ నాటికీ నా కళ్ళముందు మెదులుతూనే ఉంటుంది. ఆ కుర్రవాని తప్పటడుగులు నా హృదయంలో కదులుతూనే ఉంటాయి. ఆమె దైన్యమైన జీవితం మనసులో చెరగని ముద్రవేసి ఎన్ని సంవత్సరాల నుంచో పరిచయమున్నట్టుగా నిలిచిపోయింది

నేను ఈ గాథ అంతా ఆమెకి చెప్పలేదు. ఆమె సున్నితమైన మనస్సు గాయపర్చటం ఇష్టములేక కొన్ని అబద్ధాలుకూడా ఆడాను

ఆమె ఆ వస్తువు అందానికి ముగ్ధురాలవుతూ 'ఎంత బాగుందండి. అయితే ఇక్కడ ప్రేమ బహుమానం అని రాసి ఉందేవిటి?' అంది

కంగారు కప్పిపుచ్చుకుంటూ 'అవును ప్రేమ బహుమానం కాదూ? నేనే చెక్కించాను' అన్నాను.

'కింద ఇంకో పేరు ఏదో ఉన్నదే' అని ఆమె దాన్ని పరీక్షించబోతుంటె ఆమె చేతిలోంచి ఆ వస్తువు లాక్కుని 'అదా? అక్కడ కొద్దిగా ముక్క

పోయిందితే.. అంతే. అంతకు తప్పించి మరేమీ లేదు" అని నవ్వి చెప్పాను.

గదుక్కోనితం తెచ్చి ఆ వస్తువుని శుభ్రం చేశాను. మర్నాడు అనుకోన్నట్టుగా విడివిడిగా ఇద్దరం ఫోటోలు తీయించుకున్నాం. ఆ రెండు ఫోటోలు ఆ ఫ్రేములో అమర్చాం. ఆ రోజల్లా దానివైపే చూస్తూ కూర్చున్నాం. రకరకాలుగా ఆలోచించాం. మా ఆలోచను ఎంతవరకూ పోయినాయంటే ఆ ఫ్రేముయొక్క అందం ద్విగుణీకృతం కావటంకోసం పక్కన ఒక ఖరీదైన టేకిస్టూలు కూడా అవసరం అన్నంత వరకూ పోయాయి. అరుణ నవ్వేసి బాగుందండీ నాకా దొరికిందని ఫ్రేం కొనాలనుకున్నట్టుంది తను అలాగుంది మీరు చెప్పేది' అంది.

నాకు అభిమానం వేసింది 'అయితే అపాటి స్తోమతు లేదనా నీ అభిప్రాయం' అన్నాను పౌరుషంగానే.

'అది కాదండీ లేదని ఎవరన్నారు? అసలు మన ధోరణి చెబుతున్నాను" అంది అరుణ అనునయించే ధోరణిలో.

అరుణకి ఆ వస్తువు ఏ మరను ఎంత ప్రీతిపాత్రమయిందంటే ఒకనాడు అది టేబిల్ మీంచి జారి కిందపడితే ఆమె కన్నీరు ఆపుకోలేకపోయింది 'ఎంత తప్పు చేశాను' అన్నట్టుగా బాధగా వాపోయింది.

ఇలా రోజులు వెళ్ళిపోతున్నాయి.

అరుణ తొలిచూలుగా పండులాంటి పిల్లవాణ్ణి పొత్తిళ్ళలో వేసుకుని గడపతొక్కింది. అనుకున్న వ్యవధికంటె ముందే వచ్చేసింది కూడా, అత్తగారు కూడా వచ్చారు.

నేను ఎదురుగా వెళ్ళి పిల్లవాణ్ణి అందుకోవటానికి సిగ్గుపడ్డాను. అరుణ నా కళ్ళల్లోకి చూడటానికే సిగ్గుపడిపోయింది.

అత్తగారు కలకలా బలపాలంలా మాట్లాడే మనిషి! ఆవిడ ధోరణి వినటానికి విసుగ్గా కూడా ఉంటుంది. రెండు మాసాలు కూతురికి సహాయంగా ఉండి ఆవిడ వెళ్ళిపోయింది.

అరుణా, నేనూ, పిల్లాడూ ముగ్గురం. అరుణకి ఎంతసేపూ వాడితో సరిపోయేది.

"ఏం కాలం వచ్చిపడిందమ్మా పిల్లాడికి పోతపాలా! ఈ ఆడబిడ్డల బలాలు అలా ఉన్నాయి" అంటూ దవడలు నొక్కుకుంది పనిమనిషి.

ఆమె ఆశ్చర్యంలో వింతలు ఏమీ లేవు. ప్రతి నెలా పది పన్నెండు రూపాయలు పాలకింద ఖర్చు.

వాడికి కాస్త లేచిరావటం ఏదైనా ఆలస్యం ఉంటే నాలుగు రుచులు ఏమియ్యటం తప్పేపనికి అరుణ అన్నం సయించటం లేదనీ, ఒంట్లో బాగా ఉండటం లేదనీ, వాంతులు వస్తున్నా కానీ బద్ధకంగా అస్వస్థతలు మొదలు పెట్టింది.

పనిమనిషి జోస్యం చెప్పింది. అయిదురూపాయలు పుచ్చుకున్న డాక్టరూ అదే చెప్పింది. నామటుకు నాకు "మళ్ళీనా?" అనిపించింది.

అరుణ ఈసారి ఆడపిల్లని కన్నది. సంవత్సరానికి ఆకుమాసాలు పోటెత్తింది. తిరసంతో సగం అయిపోయాను. ప్రాణాలు కళ్ళల్లో పెట్టుకుని అరుణకి స్వాగతం చెప్పాను.

మా డాక్టరు అరుణకే సలహా చెప్పింది. "బాగుందండీ, తొలిసారి మలిసారి ముద్దుగా ఉంటుందిగాని ఏటా పుట్టించుకోవటానికి అభిమానంగా ఉంటుంది. ఇక్కడే హాస్పిటల్లో చేసుకుంటాను. అంతగా కావాలిస్తే ఆ పది రోజులూ అమ్మ వచ్చి చేసి పెడుతుంది" అంది.

అరుణ గండం తప్పి బయటపడింది. కడుపులో బిడ్డ చనిపోయింది. పెద్ద ప్రాణం దక్కినందని తృప్తి పడ్డాను. అరుణకి పెద్దఆపరేషను చేసింది. ఖర్చు సంగతి సరేసరి.

పదిరోజులుండటానికి వచ్చిన అత్తగారు పెళ్ళాళ్ళ వరకూ కదిలేటట్టు లేకపోయింది. అరుణ కాస్త ఓపిక చేసుకొని నా సహాయంతో రోజులు నెట్టుకొస్తోంది. కిలలు బరువైపోయాయి. నళ్ళని సమర్థించుకోలేక అరుణ నలిగిపోయింది.

జీవితం అసిధారావ్రతంలా ఉంది.

అరుణ రక్తమంతా హరించిపోయి తెల్లగా పాలిపోయింది.

ఓపిక లేదు. ఆఫీసులో పని రద్దీ ఎక్కువగానే ఉంది. మనసులో గుబులుగుబులుగా, దిగులుగా ఉంటుంది.

ఆ ఫోటో స్టాండు సంగతి అప్పుడు ఆ యిద్దరిలోనూ ఎవరికీ పట్టలేదు. పనిమనిషి అప్పుడప్పుడు దాన్ని శుభ్రంచేస్తూ ఉండేది. "అప్పటికీ ఇప్పటికీ అసలు పోలికలేదు. ఎంత చిక్కిపోయారు" అంటూ ఆశ్చర్యం ప్రకటిస్తూ ఉండేది

"నీపని నువ్వు చూసుకో అనవసరపు ప్రసంగం" అని అరుణ విసుక్కునేది

ఆ స్టాండు చేతిలోకి తీసుకొని ఆ సీత తదేకధ్యానంగా చూసి మళ్ళీ అక్కడపెట్టేసి ప్రేమ బహుమానం అని అస్పష్టంగ అనుకొన్నాను మనసులో

ఒకనాడు ఆఫీసునుంచి ఇంటికి వచ్చేసరికి అరుణ ఉన్నట్టుండి కొంప మునిగిపోయినట్టుగా 'ఇక ఈ ఇంట్లో ఒక్క నిముషం వుండటానికి వీల్లేదండీ మరో ఇలు చూసుకుందాం' అంది

నేను ఆశ్చర్యర్యంగానే ఏంటి కారణం? అన్నాను

గొంతు తగ్గించి 'ఈ పక్క డాబా ఉంది చూడండి. అందులోకి ఓ పరువులేని ఆవిడ చేరింది ఇలాంటి పొరుగున ఉండకూడదు'

ఆమె ఊహించినంత అసహ్యం నా ముఖంలో ద్యోతకం కాకపోవటంతో అరుణ ముఖమంత చింపుకుని ఏం మొగవారండీ! ఏదో సామాన్యమయిన విషయంలా చూస్తారేం చేరినయితే వీధిలో వాళ్ళంతా కలిసి అనుకుంటారని, ఆ నీతిలేనిదాన్ని అక్కణ్నుంచి వెళ్ళగొట్టండి లేదంటారా మనమయినా యిక్కడ్నుంచి ఖాళీచేసిపోదాం' అంది

"ఇంతకీ ఆమెను నేను చూడలేదు ఆమె గురించి నేను వినలేదు నాకంటె ముందు నీకెలా తెలిసింది'

'పనిమనిషి చెప్పిందండి. నేనూ కనిపెట్టాను' అంది అరుణ నెత్తి మొత్తుకుని

నేను ఆమెను రిక్షాలోంచి దిగుతుండగా చూసి ఆశ్చర్యపోయాను. ఆనాడు చిన్నపిల్లవాణ్ని పక్కన పెట్టుకుని గుమ్మంవార ఒదిగి దెబ్బకోసం నిలబడ్డ స్త్రీ మూర్తి కంటిముందు మెదిలితే నిశ్చేష్టుణ్ణయి చూస్తూ నిలబడిపోయాను.

అరుణ గుమ్మంలో నిలబడి "ఆమె అందానికి ముగ్ధులయి పోతున్నారా?" అంది.

తెప్పరిల్లి ఈ కఠినమయిన ధోరణికి కోపం వచ్చినా తమాయించుకుని 'మాటలు జాగ్రత్తగా ప్రయోగించాలి అరుణా' అన్నాను.

'రెండువీధుల అవతల రెండిళ్ళు ఖాళీగా ఉన్నాయిట పోదాం' అంది అరుణ

అలాగే అని నేను నా గదిలోకిపోయి ఆలోచిస్తూ కూర్చుండిపోయాను దిక్కులేని దీనురాలు, తనదగ్గర దానం పుచ్చుకున్న అభాగ్యురాలు ఇలా మారిపోయిందే అన్న ఆలోచనతో అలిసి నిద్రపోయాను.

నిద్రలో రూపాయలు గలగలలాడుతూ మీద వర్షిస్తున్నట్టుగా కలవచ్చింది.

అరుణ చెప్పింది ఆమెపేరు 'రాధ'ట అంతా 'రాధాభాయి' అని పిలుస్తారుట

నేను అరుణ ఒత్తిడి వలనే ఇల్లు మార్చేశాను మంచిపని చేశాను అని నామటుకు నేనూ తృప్తి పడాను

అరుణ దేముడుగుళ్ళో అమ్మవారికి పూజ చేయించింది

అయినా ఆమె రాధాభాయిని మర్చిపోలేదు. ముఖం వెగటుగా పెట్టుకుని 'ఏం బతుకో! పాడు బ్రతుకులు! ఆ వగల బ్రతుకులు బతక్కపోతే చావ కూడదూ" అంటూ అసహ్యించుకుంటూనే ఉండేది

పనిమనిషి రాధాబాయిగురించి ఒద్దన్నా ఏదో ఒకటి చెబుతూ ఉంటుందని అరుణ దాన్ని కూడా మానిపించేసి కొత్త పనిమనిషిని కుదుర్చుకొంది.

కొత్తయింట్లో అరుణ ఫోటోస్టాండుని టేబిల్ మీద అమర్చుతుంటే నా మనసులో అదోరకంగా అనిపించింది. పడుపు వృత్తిచేసుకునే ఆడదాని వస్తువు సంసారుల ఇళ్ళల్లో వాడుకోటమా అనిపించి సరిపడక "అస్టాండు తీసెయ్యి అరుణా" అన్నాను.

అరుణ ఆశ్చర్యంగా ఏం? అంది.

"అదేం బాగులేదు. ఇంకోటి మంచిది తెస్తాముగా" అన్నాను. అరుణ అనుమానంగా" ఏదో కారణం ఉంది చెప్పండి" అంటూ రెట్టించ సాగింది

"ఏమీలేదు ఊరికనే"

"అయితే ఫర్వాలేదు నాకు చాలా బాగుంది. అది బాగులేదంటే ఎవరికీ నచ్చదు"

"అదికాదులే చెప్పినట్టు చెయ్యి దాన్ని పెట్లో పడెయ్యి" అన్నాను విసుగ్గా

'ఎందుకో చెప్పండి బాగులేకపోవటం ఒక్కటే కారణం అంటే నమ్మలేను' అంది అరుణ దగ్గరగా వచ్చి

నేను వెనక్కి తిరిగి కిటికీ గజాలు పట్టుకుని 'ఆ వస్తువు రాధాభాయిది' అన్నాను

'హా!' అన్న ఒక్క మాట తప్పించి ఆమె నోటమాట రాలేదు అరుణ ఎర్రబడిన ముఖంతో 'ఆ రహస్యం ఇన్నాళ్ళుగా ఎందుకు దాచారు' అంది.

'చెపితేకాదు నువ్వు ఇన్నాళ్ళదాకా దాని సంగతే పట్టించుకోలేదు. ఇవాళ ఆ వస్తువు ప్రత్యేక శ్రద్ధతో ఆ టేబిల్ మీద అమరుస్తుంటే నాటుగా తోచింది' అన్నాను

'ఇప్పటికయినా చెప్పారు నయం' అని అరుణ ఆ ఫ్రేములోంచి రెండుఫోటోలు ఇవతలికి తీసి దాన్ని గదిమూలకు గిరవాటుపెట్టింది అది వెళ్ళి పాత బట్టలమూటమీద పడింది లేకుంటే ముక్క చెక్కలయేది అదికూడా!

నాకు ఓ ఆలోచనతట్టింది. 'ఎలాగూ పనికి రానప్పుడు ఆ వస్తువు ఇంట్లో ఉంచటం దేనికి? అమ్మేద్దాం ఎంతొస్తే అంతే' అన్నాను

'అలాగే చెయ్యండి' అంది అరుణ
నేను ఆ వస్తువుని తీసుకొని మెట్లు దిగబోతుంటే అస్పష్టంగా తప్పు చేస్తున్నానా అనిపించి "పోనీ ఉంటే ఏం?" అన్నాను.

"మీదంతా వెర్రితనం అలాంటి వస్తువుల్ని ఇంట్లో పెట్టుకొంటారా?" అంది అరుణ

"కాదు మన తొలినాటి ."

అడ్డుపడుతూ అరుణ "అక్కర్లేదు, మన ప్రేమకి చిహ్నాలు పసిపిల్లలు లేరా! ఇలాంటి పాపిష్టివస్తువులు మనకి వద్దు" అంది

నేను వేలంపాట మేనేజర్ని కలుసుకుని సంగతి చెప్పాను.

అతను ఆశ్చర్యం ప్రకటిస్తూ, "ఇంత మంచి వస్తువు దేనికిపారే అమ్మటం?" అన్నాడు.

"కాదు మేనేజరుగారూ. అమ్మేసెయ్యండి విషయం మీకే తెలుస్తుంది" అన్నాను

ఆయన వస్తువు తీసుకుని 'సరే' అని నిట్టూర్చాడు

నేను లేచి "మళ్ళీ ఎప్పుడు రమ్మంటారు?" అన్నాను

"రేపు ఆదివారంనాడే పాట పెడతాం సోమవారం రండి వీలుంటే రేపే రావచ్చు."

నేను ఇవతలికి వచ్చేశాను హృదయం తేలిక పడింది అరుణ మాటలు జ్ఞాపకం వచ్చాయి అరుణ చెప్పింది నిజం!

ఆదివారంనాడే నేనూ వేలంపాటకు వెళ్ళాను. దూరంగా నిలబడ్డాను ఆ పూట వాన బాగా కురిసి ముసురుగా ఉందని కాబోలు జనం అంతగా రాలేదు. పాట మొదలయింది

నా ఫోటో స్టాండుకూడా పాటకి వచ్చింది

నా గుండెలు ఎందుకో దడదడ మన్నాయి.

ఇరగిసండో ఇరుగో సండోయ్! అన్న కంఠం నా చెవుల్లో మారుమ్రోగింది

ఆ గొడవలో ఎవరు పాడారో, ఎంతకి పాడారు నాకు వినిపించలేదు పాటగాడు మరో వస్తువు అందుకున్నాడు

జనాన్ని తప్పించుకొంటూ తెల్లని ముసుగు వేసుకున్న ఓ స్త్రీ నా ఫోటో స్టాండుని హృదయానికి దగ్గరగా హత్తుకొని ఇవతలికి రావటం చూశాను. ఆమె వీధిదీపం దగ్గర నిలబడి 'రిక్షా' అంటూ పిలిచింది

ఆమె తలమీద ఉన్న ముసుగు వెనక్కి జారిపోయింది. దీపం వెలుగులో ఆమెను గుర్తుపట్టాను

ఆమె రాధాభాయి!!

నిన్న జరిగిన సంఘటన ఇది,

రాత్రి అరుణ 'ఏమిటో ఈ జీవితాలు.. ఒక మొగవాడు, ఒక ఆడది ఒకచోట చేరటం—పిల్లలూ.. బాధలూ ఏమిటీ బ్రతుకులు! రానురాను మనమీద మనకే అసహ్యం పుడుతోంది' అంది కన్నీటితో. నేను తప్పనివారిస్తూ 'అలా అనకు అరుణా మనజీవితం విలువ మనకి తెలియదు ఆ విలువ తెలిసినవాళ్ళు వేరే ఉన్నారు' అన్నాను.

పాస్టర్ నాక్ ఖండకావ్యాలు

శ్రీ ఏ. సోమసుందర్

బోరిస్ పాస్టర్ నాక్ కవి, కథకుడు అనువాదకుడు, జననం 1890 లో ప్రముఖ రష్యన్ విప్లవకవి మయకోవిస్కీ ప్రారంభించిన భవిష్యత్కవితోద్యమం (Futurist Poetry) లో ఈయన ప్రముఖపాత్ర వహించాడు. భావకవిత్వ పునరుత్తేజవాద మార్గాన కవితలో గోచరమవుతూన్నదని ప్రముఖాంగ్ల విమర్శకుడు జార్జి రవి 'నేటి సోవియట్ సాహిత్యం' అనే తన విమర్శగ్రంథం (142 పుట) లో తెలిపాడు. ఈ కవి కృతులలో కొన్ని ముఖ్యమైనవానిని సంపుటీకరించి 'లింట్సే డ్రమ్మన్ లిమిటెడ్, లండన్ ప్రకాశకులు 1946 లో గ్రంథంగా ప్రచురించారు. ఈ కవి గేయాలను ఇంగ్లీషులోకి జె. యం. కోహెన్ అనువదించారు. 1948 లో పిల్గ్రిమ్స్ పబ్లిషింగ్ హౌస్ బొంబాయి వారు ఆ గ్రంథాన్ని బహుళంగా ప్రచారం చేసి విక్రయించారు.

రష్యన్‌విప్లవానికి పూర్వస్థితిని దృష్టిలో వుంచుకొని శ్రీ పాస్టర్ నాక్ యిటీవల రచించిన 'డాక్టర్ ఝివాగో' అనే నవల సోవియట్ పాఠకులలోనూ, రచయితలలోనూ తీవ్ర సంచలనానికి గురిఅయింది విపరీత విమర్శలకు కారణభూతమైంది. ఈ నవలను ఒక యిటాలియన్ గ్రంథప్రకాశకసంస్థ వియటే సంవత్సరం ప్రచురించింది. ఈ యేడాది ఆ నవలకు నోబెల్ బహుమానం కూడా ఇవ్వబడింది.

రష్యన్ సాహిత్యంలో మణిదీపాలనదగిన టాలస్టాయి, గోర్కీ, ఛెకోవ్, డాస్టవిస్కీ షోలొకోవ్, ఇల్యా ఎహ్రెన్‌బర్గ్ మున్నగు ప్రముఖరచయితల ఉత్కృష్ట నవలలకు లభించని ఈ గౌరవం పాస్టర్ నాక్ నవలకే రావడముంటే దానివెనుక ఏదో రాజకీయపు రొత్తు వున్నదని సోవియట్ సాహిత్యసంస్థలూ, ప్రభుత్వము భావించడంలో వైపరీత్యం లేదేమో!

ఏమైనా ఈ కవి 1945 పూర్వం రచించిన ఈ గేయకృతులన్నీ అపూర్వకవితాసౌరభంతో విలసిల్లుతున్నవి. ఈయన రష్యన్‌భాషలోనికి షేక్స్పియర్ నాటకాలను, షెలీ, కీట్సు మున్నగు ప్రముఖాంగ్లకవుల కృతులను అనువదించి, ప్రచురించి, విశేషకీర్తి సముపార్జించుకున్నాడు

'హేమంతరోదసి' అనే ఈ క్రిందిరచన లింట్సే డ్రమ్మండ్ వారి గ్రంథంనుంచి స్వీకరించబడింది. రష్యన్ మూలంలోని ఛందస్సునుగాని, ఆ భాషా సంప్రదాయాలకు పరిమితమైన సంకేతాలనుగాని ఆంగ్లానువాదకుడు స్వీకరించలేదు. అట్టే తెలుగులో సంప్రదాయానుగుణమైన ఛందస్సు, పదచిత్రాలు అనువాదంలో మలచుకోవలసి వచ్చింది

హే మం త రో ద సి

సరిగానే చెబుతున్నా, ఒక వారం క్రిందటనే
చుక్కల మెనువెలుగు వాక పొగమంచును చీల్చి వెడలె!
హిమబిందు స్నపితమూర్తి ఘులంఘుల మెరసి పడచె,

పాస్టర్‌నాక్ ఖండకావ్యాలు

గాజుతలుపు బ్రద్దలైన సవ్వడివలె యాయుసీధుని గడచెను,
మంచుగడ్డ పలకపైన జారినటుల, వంతసాల
పంటకోసి కుప్పవేసుకొనెను నాడు!

మంచుగడ్డపై నడిచే సాహసయాత్రిక, వినుమా!
సావధానచిత్తుడవై వేయవలయు ముందు కడుగు!
లేకుంటే నీ యడుగులు తడబడిపడిపోదువులే!
మలుపుతిరుగు దోవ, సులువుకాదు, నీవె నీకు బరువు
తెరువెవ్వరి వేడదవో - తరిగే దార్ఢ్యము కడవర!

ఇరుల దొంతరల కొండకు యినుపగొలుసుతో గాలిని
బంధించిన నిశీథ మిది, పగటో విషసర్పకులా
యము లన్నీ తెరచె నదే! శర్వరీరహోగీతుల
శల్యతుల్యముల పరచెను, సావధానచిత్తుడవై
సాగించుము ముందుకు పథికా!

చలికాలపు పెనుగాలుల వేటకుక్కమెడగంటలు
నలుగడలకు పరచె భీతి! నిశిరక్కసి యినుపమడిమ
కలిగించెను నెలవంకకు ఘనీభావవిషరూపము!
ఊపిరినలుపని నాలుక లావా కీలల నుమిసెను,
నోళుల లాలాజలములు గడ్డకట్టుకొనిపోయెను,
సావధానచిత్తుడవై సాగించుము జీవయాత్ర!

సుప్తారామం

సుప్తారామము విదజల్లెను జీర్ణపత్రముల -
కరగి కాలి నుసినైపోయిన యిత్తడిరేకుల,
నాతో, నా సహచారిణి దీపశిఖాపింఛముతో -
సప్తవర్ణదీధితిమయ విశ్వమహాజ్యోతిర్మయి
—వ్రేలుచుండ తలక్రిందుగ!

౯౭

వినిపించని దిదో జీవపరమార్థము
రహస్యమై, శ్రవఃపేయనిక్వనమై, సుహాసమై,
వినిపించెను లోలోపల, నిశాశిఖరి తిమిరగర్భ
సోపానము లొకటొక్కటి — తారావళి నూతగాని
—ఆరోహించెద నొంటిగ!

గిరిమల్లికశాఖలవే, వియద్రాజ్యజయకేతన
ధ్వజముల నెత్తిన రీతిగ - గర్వోన్నతమై నిలచెను,
శుష్కపత్ర సముచయాల, జీర్ణకుసుమసమూహాల -
చాంద్రీబింబావరణము కప్పుచుండె మేలిముసుగు -
తెరల మరల సుతారముగ!

అదిగో అదె కాసారం - ఎదవెలువడు రహస్యమై
పదిలముగా గుసగుసలతో బదరీపాదపముతోడ,
పలుకుచుండ, తీవ్రకాంతివోలె నిలచి, పిలుచుచుండ,
వ్రేల్లిత జలధరపంక్తుల నంబర మదె మొగసాలల
నారాయస్థగితమై శ్మ సుమవదనము భాసించగ!!

కలగూరగంప

డాక్టర్ ఝివాగో

స్టువార్ట్ హాంప్‌షైర్

డాక్టరు ఝివాగో గొప్ప నవల అని ఏ శషభిష లోగా [illegible] లేదని మనం నిస్సందేహంగా చెప్పవచ్చును. ఇది ఏ పరిస్థితులలో వ్రాయబడినదో తెలిసినప్పటికీ, మన అభిప్రాయాలపై ఆ పరిస్థితుల ప్రభావ మేమిటో గ్రహించినప్పటికీ, ప్రపంచ యుద్ధానంతరం ఇటువంటి రచన వెలువడలేదని ఒప్పుకోవాలి.

మనదేశంలో ఈ నవలను గురించి బయలు దేరిన ఉత్సాహానికి మన మంతగా ఆశ్చర్యపడనక్కర లేదు. రాజకీయాలవల్ల కాదేమో గాని, కమ్యూనిజంతో గాని [illegible] గాని, ఈ ఉత్సాహానికి సంబంధం లేదని నా అభిప్రాయం. ఈ నవల చదివిన వెంటనే పాఠకులకు కలిగే అనుభూతి మామూలుగా [illegible] అనుకుంటాను. ఏవో కొన్ని గత చరిత్రలోని మహత్తరమైన అనుభూతులు జ్ఞప్తికి వస్తాయి; యథార్థమైన గత కాల పునర్నిర్మాణము, ఒక సమగ్రదృష్టి, సంపూర్ణమైన సందేశాన్నందించగల సంప్రదాయము, జ్ఞాపకం వస్తాయి: సాంఘిక పరిణామాల ఫలితాల తీవ్రత ఈ సంప్రదాయాన్ని అంతమొందించిందని పశ్చాత్తాప పూర్వకంగా ఈ అనుభూతి కలుగుతుంది. విభిన్నమైనప్పటికీ, స్వతంత్రమైనప్పటికీ కళ ఉత్కృష్టత [illegible] మనలో స్థిరపడిపోయింది. గడచిన [illegible] పాశ్చాత్య [illegible], సాహిత్య సంస్కృతి ఇంకా [illegible] ఒక రచయిత ప్రతిభలో సజీవంగా ప్రతిఫలించడం ముదావహం. పాస్టర్ నాక్ లో ఇటువంటి సంఘటన ఆశ్చర్యకరమైన యాదృచ్ఛిక సంఘటన. డా. ఝివాగో చదివినప్పుడు ఒకమారు ప్రాచీనం మనస్సులో

గతంలోనికి మార్గం స్పష్టంగా సురక్షితంగా ఉన్నట్లనిపిస్తుంది. అసాంప్రదాయికము [illegible] అయిన ఈ రచయిత ఏకాకిత్వమే మామూలుగా పరిణమించిన దేమో. సమకాలిక ప్రభావం తప్పించుకోవడంవల్ల ఈ



బోరిస్ పాస్టర్ నాక్

ఈ రచయిత కళ మామూలుగా పరిపక్వం చెందిందేమో. పాశ్చాత్యులలో కలిగిన కలవరం, ఏదో ఒకటి [illegible] ఒకరకమైన [illegible], అనర్హమైన [illegible] సంకేతాలు. ఒక విశిష్టమైన ప్రాచీనము [illegible] [illegible] కనిపిస్తుంది

ఫ్రాన్సు, ఇటలీ, అమెరికాలలో నవలా రచన [illegible] డాక్టరు ఝివాగో ప్రశ్నార్థకం [illegible]

[illegible] (interregnum) [illegible]

[illegible] (naive) [illegible] (naive) [illegible]

[illegible]

[illegible] (Anthony and Cleopatra) [illegible]

[illegible] (Proust) [illegible]

[illegible] (Czar) [illegible]

[illegible] (Hegel) [illegible]

[illegible] (Hegel) [illegible]

[illegible] (Radical intelligentsia) [illegible] (Frigid) [illegible]

[illegible] (Modern Literature) [illegible]

[illegible]

భారతవీరుల పతాకలు

శ్రీ తపికెళ్ల శ్రీరామమూర్తి

[illegible]

—[illegible]

మ[illegible]

[illegible]

భీష్ముడు [illegible] సాధారణ [illegible] ఉంటాడు.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

గ్రంథవిమర్శనము

జయంతి

[సారస్వత మాసపత్రిక]

సంపాదకులు: శ్రీ విశ్వనాథసత్యనారాయణ, శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ ప్రభృతులు. [illegible] చందా, ఎనిమిదిరూపాయలు. విడిప్రతి- రూ: 75 నయాపైసలు. చిరునామా. సంపాదకులు: 516 సుల్తాన్ బజార్, హైదరాబాదు.

శ్రీ విశ్వనాథ సంపాదకత్వంలో [illegible]

ఈ జయంతిలోని [illegible]

శ్రీ మల్లంపల్లి [illegible]

[illegible]

'[illegible]'

పంచకల్యాణి

[illegible] హైదరాబాదు [illegible]

ఈ [illegible]

ఉపయోగమైన పరిక్రాంత పుస్తకములు

[illegible]

N K Paul & Sons, Post 12202, Calcutta-5.

[illegible]

ఉత్తమ గ్రంథాలు

1 [illegible] వెల 0-50 న. పై

2. [illegible] వెల రు 1-25 న. పై

3 [illegible] వెల రు 1-50 న. పై

[illegible] విజయనగరం [illegible]

[illegible]

భారతాభ్యుదయము

[పద్యకావ్యము]

[illegible]

[illegible]

ప్రమాద రక్షణకు ప్రశస్తమైనది భీమా

ఎప్పుడు ఏ ప్రమాదం వచ్చేదీ, ఏ క్షణం ఎలా ఉండేదీ తెలియని ఈ దినాలలో

* అగ్ని * మోటారుకారు * కార్మిక నష్టపరిహారం * నౌక

* పయడిలిటి గ్యారంటీ మొదలైన భీమాలకు

మా తో సంప్రతించండి.

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్ జనరల్ ఇన్సురెన్సు కంపెనీ,

"యాంకే లైఫ్ బిల్డింగ్స్"

9, బ్రాడ్వే, మద్రాసు. 1.

Telephone. 4241, Telegrams: "UNIGEN"

బ్రాంచీలు:

విజయవాడ - బెంగుళూరు - బొంబాయి - కలకత్తా - న్యూఢిల్లీ - పాట్నా

కొలంబో - సింగపూరు - కోయంబత్తూరు - లాహోర్.

[illegible]

తెర మెరుగులు

[illegible]

Printed & Published For Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishnan, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: [illegible]

[illegible]

తెరమెరుగులు

[illegible]

[illegible]

Printed & Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras—1. Editor S. Sambhu Prasad